UNIVERSAL
LIBRARY
OU_204496
UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T 811.1/S52S Accession No. T 22239

Author శంకరాచార్య.

Title సౌందర్యలహరి - 1929.

This book should be returned on or before the date last marked below.

శ్రీరస్తు.

శ్రీశంకరాచార్యకృత

సౌందర్యలహరి.

టీకాతాత్పర్యసహితము.

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే
ప్రకటితము.

1929

All Right Reserved.

సౌందర్యలహరి

టీకాతాత్పర్యసహితము.

అవతారిక. తత్త్వవేది యగు శ్రీశంకరులు సమయయను చంద్రకళను పద్యశతముచే బ్రస్తుతించుచున్నారు.—

శ్లో. శివశ్శక్త్యా యుక్తో యది భవతి శక్తః ప్రభవితుం
న చేదేవం దేవో నఖలు కుశలః స్పన్దితుమపి,
అతస్త్వామారాధ్యాం హరిహరవిరిఞ్చాదిభిరపి
ప్రణన్తుం స్తోతుం వా కథమకృతపుణ్యః ప్రభవతి. 1

టీక. హే భగవతి=షడ్గుణైశ్వర్యసంపన్నురాలవగు ఓతల్లీ, శివః=సర్వమంగళోపేతుఁడైన సదాశివుఁడు, శక్త్యా=జగన్నిర్మాణశక్తిచేత, యుక్తః = కూడినవాఁడు, భవతియది=అగునేని, ప్రభవితుం=ప్రపంచనిర్మాణముకొఱకు, శక్తః=సమర్థుఁడగును, ఏవమ్=ఈలాగునశక్తియుక్తుఁడు, నచేత్=కాఁడేని, స్పందితుమపి=కదలుటకును, కుశలః=నేర్పరి, నఖలు=కాఁడుగదా, అతః = ఇందువలన, హరిహరవిరిఞ్చాదిభిరపి = విష్ణుశంకరబ్రహ్మాదులచేతను, ఆరాధ్యామ్=కొలువఁదగిన, త్వామ్ = నిన్ను, ప్రణంతుమ్ = మ్రొక్కుటకుగాని, స్తోతుంవా=పొగడుటకుగాని, అకృతపుణ్యః = చేయఁబడనిపుణ్యముగలవాఁడు, కథం = ఎట్లు, ప్రభవతి=సమర్థుఁడగును.

తాత్పర్యము. తల్లీ! ఈశ్వరుఁడును జగన్నిర్మాణశక్తితోఁగూడిననే జగముల నిర్మింపంజాలునుగాని యదిలేనియెడ కదలుటకు జాలఁడు. కనుక

శివకేశవచతుర్ముఖాదులచేతను పరిచర్యచేయఁదగు నిన్ను పుణ్యలేశమైనఁ జేసి యెఱుఁగని నాబోటివాఁడు మ్రొక్కుటకైననుగాని పొగడుటకైననుగాని యెట్లర్హుఁ డగును.

తనీయాంసం పాంసుం తవ చరణపఙ్కేరుహభవం
విరిఞ్చిస్సఞ్చిన్వన్ విరచయతి లోకానవికలమ్,
వహత్యేనం శౌరిః కథమపి సహస్రేణ శిరసాం
హరస్సఙ్క్షుద్యైనం భజతి భసితోద్ధూళనవిధిమ్. 2

టీ. హేభగవతి=ఓతల్లీ, విరించిః=బ్రహ్మ, తవ = నీయొక్క, చరణపంకేరుహభవమ్=పాదకమలమునఁ బుట్టిన, తనీయాంసమ్=సూక్ష్మమైన, పాంసుమ్=పరాగమును, సంచిన్వన్=గ్రహించుచున్నవాఁడై, లోకాన్=జగములను, అవికలమ్=సమగ్రముగా, విరచయతి=నిర్మించుచున్నాఁడు. శౌరిః = విష్ణువు, ఏనమ్=ఈపరాగకణమును, శిరసామ్ = తలలయొక్క, సహస్రేణ = వేయింటిచే, వహతి=మోయుచున్నాఁడు. హరః=శర్వుఁడు, ఏనమ్=దీనిని, సంక్షుద్య = చక్కఁగా మెదిపి, భసితోద్ధూళనవిధిమ్ = భస్మధారణవ్యాపారమును, భజతి=పొందుచున్నాఁడు.

తా. తల్లీ, బ్రహ్మనీపాదరేణు వొకింతసంపాదించి లోకములనిర్మించుచున్నాఁడు. ఆపరాగకణమునే విష్ణువు మిగుల నాయాసముతో వేయితలలచే మోయుచున్నాఁడు. దానినే యీశ్వరుఁ డంగరాగమునుగా నుపయోగించుకొనుచున్నాఁడు.

అవ. ఆపరాగమునే స్తుతించుచున్నారు —

అవిద్యానామన్తస్తిమిరమిహిరద్వీపనగరీ
జడానాం చైతన్యస్తబకమకరన్దస్రుతిఝరీ,
దరిద్రాణాం చిన్తామణిగుణనికా జన్మజలధౌ
నిమగ్నానాం దంష్ట్రా మురరిపువరాహస్య భవతి. 3

టీ. హేభగవతి=ఓతల్లీ, ఏషః = ఈనీపాదరేణువు, అవిద్యానాం= అజ్ఞానులకు, అన్తస్తిమిరమిహిరద్వీపనగరీ-అంతః = లోపలనున్న, తిమిర = అజ్ఞానమునకు, మిహిరద్వీపనగరీ = సూర్యుఁడుదయించెడు ద్వీపమునకు నెలవైనది, జడానాం = మూఢులకు, చైతన్యస్తబకమకరందస్రుతిఝరీ-చైతన్య= ఆగతానాగతపరిజ్ఞానప్రదమగుచైతన్యమనెడు, స్తబక = పూగుత్తియొక్క, మకరంద-పూఁదేనియయొక్క, స్రుతి=స్రవణముయొక్క, ఝరీ=జాలు, దరిద్రాణాం = దీనులకు, చింతామణిగుణనికా-చింతామణి = చింతారత్నముయొక్క, గుణనికా=గుణములప్రోవు, జన్మజలధౌ=సంసారార్ణవమున, నిమగ్నానాం=మునిఁగినవారికి, మురరిపువరాహస్య = వరాహరూపుఁడగు విష్ణువుయొక్క, దంష్ట్రా=కోరయు, భవతి=అగుచున్నది.

తా. తల్లీ, నీపాదరేణువు అజ్ఞానులయొక్క యజ్ఞానమునకు సముద్రాంతర్గతసూర్యోదయద్వీపమున కాశ్రయ మైనది. (అనఁగా నజ్ఞానతిరస్కారకము) మూర్ఖులకు ఆగతానాగతపరిజ్ఞానరూపచైతన్యమనెడు కల్పవృక్షపుష్పగుళుచ్ఛముయొక్క తేనెజాలు, దరిద్రులకు చింతామణిగుణసమూహము, సంసారసాగరమున మునుగువారలకు వరాహదంష్ట్రయు ననుట.

త్వదన్యః పాణిభ్యామభయవరదో దైవతగణ
స్త్వమేకా నైవాసి ప్రకటితవరాభీత్యభినయా,
భయాత్త్రాతుం దాతుం ఫలమపి చ వాఞ్ఛాసమధికం
శరణ్యే లోకానాం తవహి చరణావేవ నిపుణౌ. 4

టీ. లోకానాం=లోకములకు, శరణ్యే=రక్షకురాలవగు, హేభగవతి= ఓతల్లీ, త్వదన్యః = నీకంటె వేఱైన, దైవతగణః = దేవసముదాయము, పాణిభ్యాం = చేతులతో, అభయవరదః = అభయవరముద్రలను ధరించుచున్నది. ఏకా = (ఒక) ముఖ్యురాలగు, త్వమేవ=నీవుమాత్రమే, పాణిభ్యాం=హస్తములచేత, ప్రకటితవరాభీత్యభినయా-ప్రకటిత=వెల్లడింపఁబడిన, వరాభీత్యభినయా=వరాభయవ్యంజకముద్రలను ధరించుదానవు, నైవాసి=కావుగదా,

హి=ఇట్లని, తవ = నీయొక్క-చరణౌ ఏవ=పాదములే, భయాత్=భయమునుండి, త్రాతుం=కాపాడుటకొఱకున్ను, వాంఛాసమధికం=కోర్కికెక్కువైన, ఫలం=ఇష్టలాభమును, దాతుం = ఇచ్చుటకును, నిపుణౌ=నేర్చినవి.

తా. తల్లీ, ముఖ్యురాలవగు నీకంటె వేఱైన దేవతలందఱు హస్తములచే నభయవరముద్రలఁ దాల్చుటయు నీవు మాత్రము పూనకుండుటయుఁ గాంచి నీపాదములే భయమునుండి తొలగించుటకును కోరినదానికంటె యెక్కువగా నిచ్చుటకును నేర్చియున్నవి. గాన నీవు ముద్రలఁ బూనుట వ్యర్థము.

హరిస్త్వామారాధ్య ప్రణతజనసౌభాగ్యజననీం
పురా నారీ భూత్వా పురరిపుమపి క్షోభమనయత్,
స్మరోఽపి త్వాం నత్వా రతినయనలేహ్యేన వపుషా
మునీనామప్యన్తః ప్రభవతి హి మోహాయ జగతామ్. 5

టీ. హేభగవతి=ఓతల్లీ, హరిః = శ్రీవిష్ణువు, ప్రణతజనసౌభాగ్యజననీం-ప్రణత=నమ్రులైన, జన=లోకులకు, సౌభాగ్యజననీం = ఐశ్వర్యప్రదురాలవగు, త్వాం=నిన్ను, ఆరాధ్య=పూజించి, పురా = పూర్వము, నారీభూత్వా=ఆఁడుదిగానయి, పురరిపుమపి=ఈశ్వరునిఁగూడ, క్షోభం = కలఁతను, అనయత్=పొందించెను. స్మరోఽపి=మన్మథుఁడును, త్వాం = నిన్నుఁగూర్చి, నత్వా=ప్రణమిల్లి, రతినయనలేహ్యేన-రతి=రతీదేవియొక్క, నయన=కన్నులచే, లేహ్యేన=ఆస్వాదించఁదగిన, వపుషా=ఒడలితో, మునీనామపి=మననశీలురగు మహాత్ములయొక్కయు, అన్తః=మనస్సును, మోహాయ=మోహింపఁజేయుటకొఱకు, ప్రభవతిహి=సమర్థుఁడగుచున్నాఁడుగదా.

తా. తల్లీ, విష్ణువు భక్తవరదురాలును శ్రీచక్రరూపిణి యగునిన్ను గొల్చి పూర్వ మొకయాఁడుదిగా నయి యీశ్వరునిఁగూడ మోహపెట్టెను. అట్లే మదనుఁడును నిన్ను సేవించి త్రిలోకసుందరుఁడయి మునిమనములను సయితము మోహింపఁజేయునుగదా.

అవ. మన్మథునకు దేవీప్రసాదమునఁ గలిగినమహిమను జెప్పి దీనిలో నాతఁ డనంగవిద్యలో మన్మథప్రస్తారమునకు ఋషియాటచేఁ గలిగిననేర్పరితనమును జెప్పుచున్నారు.—

ధనుః పౌష్పం మౌర్వీ మధుకరమయీ పఞ్చ విశిఖా
వసన్తస్సామన్తో మలయమరుదాయోధనరథః,
తథాప్యేకస్సర్వం హిమగిరిసుతే కామపి కృపా
మపాఙ్గాత్తే లబ్ధ్వా జగదిదమనఙ్గో విజయతే. 6

టీ. హిమగిరిసుతే = పార్వతీ, ధనుః=విల్లు, పౌష్పం = పూవులచేఁ జేయఁబడినది, మౌర్వీ-అల్లెత్రాడు, మధుకరమయీ= తేంట్లచేఁజేయఁబడినది, విశిఖాః=తూఁపులు, పఞ్చ=అయిదు, సామన్తః=సచివుఁడు, వసన్తః=వసంతకాలము, మలయమరుత్=దక్షిణపుగాలి, ఆయోధనరథః = యుద్ధరథము, తథాపి=అలాగైనను, అనఙ్గః=మన్మథుఁడు, ఏకః = ఒక్కఁడే, తే= నీయొక్క, అపాఙ్గాత్=క్రేగన్నువలన, కామపి = చెప్పనలవిగాని, కృపాం=దయను, లబ్ధ్వా=పొంది, ఇదం=ఈ, జగత్=లోకమును, సర్వం=అంతను, విజయతే=జయించుచున్నాఁడు.

తా. తల్లీ, విల్లా పూవులు (మృదువుతొటవలన తాఁకినఁ గందిపోవునవి గాన వంచుటకుగాని లాగుటకుగాని వీలుగానివనుట), అల్లెత్రాడు తుమ్మెదలు (ఒకటికొకటి పొందిక లేనందున త్రాడగుటకుఁ దగవనుట), అయిదు బాణములు (అవి ఖర్చుపడిన నిఁకగతిలేదనుట అవియును పూవులు గనుక బాణములుగాఁ దగవు). వసంతర్తువు సహాయము (అచేతనమగు కాలము మంత్రియగుటకుఁ దగదు), మలయమారుతము యుద్ధమునందలిరథము (ఇది యెప్పుడు నుండదు ఉన్నప్పుడేని స్థిరముగాదు అయినను రూపములేదు), ఇట్టి పనికిమాలిన పరికరములుగలిగియు మన్మథుఁ డేకవీరుఁడై నీదయతోడికటాక్షములఁ బ్రబలి ముల్లోకములను నేలకుఁ గోలకుఁ దెచ్చుచున్నాఁడు.

అవ. మణిపూరమునఁ బొడకట్టు భగవతిరూపమును స్తుతించుచున్నారు.—

క్వణత్కాఞ్చీదామా కరికలభకుమ్భస్తననతా
పరిక్షీణా మధ్యే పరిణతశరచ్చన్ద్రవదనా,
ధనుర్బాణాన్పాశం సృణిమపి దధానా కరతలైః
పురస్తాదాస్తాం నః పురమథితురాహోపురుషికా. 7

టీ. క్వణత్కాంచీదామా-క్వణత్=మొరయుచున్న, కాంచీదామా=గజ్జెలమొలనూలుగలదియు, కరికలభకుంభస్తననతా-కరికలభ = ఏనుఁగుగున్నయొక్క, కుంభ=కుంభములవంటి, స్తన=చనులచేత, నతా=కొంచెమువంగినదియు, మధ్యే=నడుమునందు, పరిక్షీణా = కృశించినదియు, పరిణతశరచ్చంద్రవదనా-పరిణత=కళలునిండిన, శరత్=శరత్కాలమందలి, చంద్ర = చంద్రునివంటి, వదనా=మోముగలదియు, కరతలైః=చేతులచేత, ధనుః = చెఱకువింటిని, బాణాన్=పూబాణములను, పాశము=మోకును, సృణిమపి=అంకుశము, దధానా=ధరించిన, పురమథితుః=త్రిపురాంతకుఁడగు నీశ్వరునియొక్క, ఆహోపురుషికా=అహంకారరూపురాలగు దేవి, నః=మాయొక్క, పురస్తాత్=ఎదుట, ఆస్తాం=వెలయుఁగాత.

తా. మ్రోయుచున్న చిఱుగంటల మొలనూలుగలదియు, గజకుంభములవంటి స్తనములుగలదియు, కృశించిననడుముగలదియు, పూర్ణచంద్రునివంటి మోముగల త్రిపురాంతకుని సుందరి హస్తములచే ధనుర్బాణపాశాంకుశములఁ బూని మాయెదురఁ బ్రసన్నతతోఁ గనుపట్టుంగాక.

సుధాసిన్ధోర్మధ్యే సురవిటపివాటీపరివృతే
మణిద్వీపే నీపోపవనవతి చిన్తామణిగృహే,
శివాకారే మఞ్చే పరమశివపర్యఙ్కనిలయాం
భజన్తి త్వాం ధన్యాః కతిచన చిదానన్దలహరీమ్. 8

టీ. సుధాసింధోః = అమృతసముద్రముయొక్క, మధ్యే=నడుమ,సురవిటపివాటీపరివృతే - సురవిటపి = కల్పవృక్షములయొక్క, వాటీ=తోఁటలచేత, పరివృతే=కమ్ముకొనఁబడిన, మణిద్వీపే= మణిమయమగులంకయందు, నీపోపవనవతి-నీప=కడిమచెట్లచేత, ఉపవనవతి=ఉద్యానముగలిగిన, చింతామణి గృహే=చింతారత్నములయింటియందు,శివాకారే=శివశక్తిరూపమగు, మంచే = మంచమున, పరమశివపర్యంకనిలయామ్-పరమశివ =సదాశివునియొక్క, పర్యంక = ఉత్సంగ (తొడ) మే, నిలయాం=నెలవుగాఁగలిగిన, చిదానందలహరీం-చిత్ =జ్ఞానరూపమగు, ఆనంద = నిరతిశయసుఖముయొక్క, లహరీం=తరంగరూపమగు, త్వాం = నిన్ను, కతిచన=కొందఱు, ధన్యాః= కృతార్థులు, భజంతి=సేవించుదురు.

తా. తల్లీ, అమృతసముద్రమున కల్పవృక్షములతోఁపులచేఁ జుట్టఁబడిన రత్నపులంకలో కడిమిచెట్లతోఁటలుగల చింతామణులచేఁ గట్టినయింటిలో త్రికోణరూపమగు తల్పమున సదాశివుని తొడయందున్న జ్ఞానానంద తరంగ మగు నిన్ను ధన్యులు కొందఱు సేవింతురు.

శ్లో. మహీం మూలాధారే కమపి మణిపూరే హుతవహం
స్థితం స్వాధిష్ఠానే హృది మరుతమాకాశముపరి,
మనోఽపి భ్రూమధ్యే సకలమపి భిత్త్వా కులపథం
సహస్రారే పద్మే సహ రహసి పత్యా విహరసి. 9

టీ. హేభగవతి = ఓతల్లీ, త్వమ్=నీవు, మూలాధారే =మూలాధారచక్రమందు (అన్నిటికి నాధారము గనుక యీపేరుగలిగెను), స్థితమ్=ఉన్న, మహీం=పృథ్వీతత్త్వమును, మణిపూరే=మణిపూరచక్రమందున్న (ఇచటనుండి దేవి మణులచే నిచ్చోటును నిండించుఁగాన దీని కీపేరుగలిగె), ఇందుచే సమయాచారపరు లాంతరపూజ సేయువేళ మూఁడవకమలమున దేవికి నానారత్న ఖచితభూషణము సమర్పణము సేయవలయునని సూచితము. కమపి=ఉదకతత్త్వమును, స్వాధిష్ఠానే = స్వాధిష్ఠానచక్రముననున్న (ఇచ్చట

కుండలిని యధిష్ఠించి ముడివేసికొని కూర్చుండునుగాన దీని కీపేరుగలిగె), హుతవహమ్=అగ్నితత్త్వమును, హృది=అనాహతమనఁబడు హృదయాకాశమునసున్న (కొట్టఁబడని నాదస్థానముగలదిగాన ననాహత మనఁబడెను), మరుతం = వాయుతత్త్వమును, ఉపరి=అన్నిటికిమీఁదనున్న విశుద్ధచక్రమునసున్న (శుద్ధస్ఫటికమువలె నుండుటచే విశుద్ధమనఁబడు), ఆకాశం=వ్యోమతత్త్వమును, భ్రూమధ్యే=ఆజ్ఞాచక్రమునసున్న (ఆజ్ఞ యనఁ నీషద్ జ్ఞానము. దీనియందు దేవి క్షణకాలము మెఱుపువలె మెఱయఁగా సమాధిలోఁ జూచునుపాసకులకు బ్రహ్మగ్రంథిభేద మయి కొంచెముగాఁ బొడకట్టునుగాన నిది యాజ్ఞాచక్ర మనఁబడును), మనోపి=మన స్తత్త్వమును, సకలమపి=ఈసమస్తమగు, కులపథం = సుషుమ్నా మార్గమును, భిత్వా=భేదించి, సహస్రారే= సహస్రారమను, పద్మే=కమల (చక్ర) మందు, పత్యాసహ=ఈశ్వరుఁడగు సదాశివునితోఁగలసి, విహరసి=క్రీడింతువు.

తా. తల్లీ,నీవుమూలాధారస్వాధిష్ఠానమణిపూరకానాహతవిశుద్ధాజ్ఞారూప షట్చక్రములయందున్న పృథివ్యగ్నిజలపవనాకాశ మన స్తత్త్వములను దాఁటి భర్తయటు సదాశివునితోఁగలసి సహస్రారమనుకమలమునవిహరింతువు. అనఁగా దేవిచతుర్వింశతితత్త్వములను దాఁటి పంచవింశుండగు సదాశివుతోఁ గూడి షడ్వింశతితత్త్వరూపయైపరమాత్మయని వ్యవహరింజఁబడునని భావము.

శ్లో. సుధాధారాసారైశ్చరణయుగళా న్తర్విగళితైః
ప్రపఞ్చం సిఞ్చన్తీ పునరపి రసామ్నాయమహసః,
అవాప్య స్వాం భూమిం భుజగనిభమధ్యుష్టవలయం
స్వమాత్మానం కృత్వా స్వపిషి కులకుణ్డే కుహరిణి 10

టీ. హేభగవతీ=ఓతల్లీ,చరణయుగళా న్తర్విగళితైః-చరణ=పాదములయొక్క, యుగళ=జంటయొక్క, అంతః = నడుమనుండి, విగళితైః = స్రవించిన, సుధాధారాసారైః-సుధా=అమృతముయొక్క, ధారా=ధారలయొక్క, ఆసారైః=వర్షములచేత, ప్రపంచం=డెబ్బదిరెండువేలనాడులను, సించన్తీ=తడుపుచున్నదానవై, రసామ్నాయమహసః-రస = అమృతముయొక్క,

అమ్నాయ = అతిశయరూపమైన, మహసః = కాంతిగల చంద్రునివలన, స్వాం=స్వకీయమైన, భూమిం=మూలాధారచక్రమును, పునః=మఱల, అవాప్య=పొంది, భుజగనిభమ్-భుజగ=పాముతోటి, నిభమ్=సమానమగు,అధ్యుష్ఠ వలయమ్-అధ్యుష్ఠ=అధిష్ఠింపఁబడిన, వలయమ్=కుండలిగలిగిన, స్వమ్=తనదగు, ఆత్మానం=రూపమును, కృత్వా=చేసి (ధరించి), కుహరిణి=తామరబోద్దు యందలిబెజ్జమువంటి బెజ్జముగల, కులకుణ్డే-కుల=పృథ్వీతత్వము లయమునొందు సుషుమ్నామూలమందలి, కుండే=కమలకందరూపమైనయాధారచక్రమందు, స్వపిషి=నిద్రింతువు.

తా. తల్లీ, నీవు పాదములవలనఁబుట్టిన యమృతవర్షముచేనాడీసమూహమును దడిపి చంద్రునివలన మఱల స్వస్థానమునుబొంది పామువలెచుట్టుకొనియున్న నిజరూపము మాని సూక్ష్మరంధ్రముగలిగిన సుషుమ్నామూలమందలి యాధారచక్రమందు నిదురించెదవు. ఆధారకుండమునడుమనున్న రంధ్రమున తామరదారపుపాటి యాకృతిగల కుండలిసిశక్తి యుండునని భావము.

శ్లో. చతుర్భిశ్శ్రీకణ్ఠై శ్శివయువతిభిః పఞ్చభిరపి
ప్రభిన్నాభిశ్శమ్భోర్నవభిరపి మూలప్రకృతిభిః,
చతుశ్చత్వారింశద్వసుదళకళాశ్రత్రివలయ
త్రిరేఖాభిస్సార్ధం తవ శరణకోణాః పరిణతాః. 11

టీ. హేభగవతి=ఓతల్లీ, చతుర్భిః=నలువురగు, శ్రీకంఠైః=శివులచేతను, శంభోః=ఈశ్వరునికంటె, ప్రభిన్నాభిః=వేఱైన, పంచభిరపి = ఏవురగు, శివయువతిభిః=శివశక్తులచేతను, నవభిరపి= తొమ్మిదగు. మూలప్రకృతిభిః=మూలకారణముచేతను,తవ=నీయొక్క, శరణకోణాః - శరణ=నిలయమగుశ్రీచక్రముయొక్క, కోణాః= కోణములు, వసుదళకళాశ్రత్రివలయత్రిరేఖాభిస్సార్ధమ్-వసుదళ=అష్టదళములచేతను, కళాశ్ర=షోడశదళములచేతను, త్రివలయ=త్రిమేఖలలచేతనుత్రిరేఖాభిస్సార్ధమ్=త్రిభూపురములచేతనుపరిణతాస్సంతః=పరిణామమునుబొందినవై,చతుశ్చత్వారింశత్=నలువదినాలుగుగా నగుచున్నవి.

తా. తల్లీ, నలువురురుద్రులచేతను శివునికంటె వేఱైనయేవురుశివశక్తులచేతను, తొమ్మిదిమూలప్రకృతులచేతను అష్టదళషోడశదళత్రివలయరేఖలచేతను నీకు నిలయమైన శ్రీచక్రమునలువదినాలుగంచులుగలది. శ్రీచక్రము త్రికోణాష్టకోణదశకోణద్వయచతుర్దశకోణము లనియెడు నైదు శక్తిచక్రములచేతను, బిందువు అష్టదళము షోడశదళము చతురశ్రము అనునాలుగుశివచక్రములతోడను గలిగి నవచక్రాత్మకమై శివశక్త్యుభయరూపముగా వెలయుచుండునని తాత్పర్యము.

శ్లో. త్వదీయం సౌన్దర్యం తుహినగిరికన్యే తులయితుం
కవీన్ద్రాః కల్పన్తే కథమపి విరిఞ్చిప్రభృతయః,
యదాలోక్యౌత్సుక్యాదమరలలనా యాన్తి మనసా
తపోభిర్దుష్ప్రాపామపి గిరిశసాయుజ్యపదవీమ్. 12

టీ. హేతుహినగిరికన్యే=హిమవంతునికూఁతురగు ఓపార్వతీ, త్వదీయమ్=నీదగు, సౌన్దర్యమ్=సొబగును, తులయితుమ్=మఱియొకదానితో పోల్పుటకొఱకు విరించిప్రభృతయః-విరించి=బ్రహ్మయే, ప్రభృతయః=మొదలుగాఁగల, కవీంద్రాః=కవివరులు, కథమపి=ఎటులైనను కల్పన్తే=సమర్థులగుదురా? కారు. యత్=ఏకారణమువలన, అమరలలనాః=అచ్చరముచ్చకంటులు, ఆలోక్యౌత్సుక్యాత్-ఆలోక్య=చూడఁదగిననీసొబగునుచూచుటయందలి, ఔత్సుక్యాత్=వేడుకవలన, తపోభిః=తపములచే, దుష్ప్రాపామపి=పొందరానిదైనను, గిరిశసాయుజ్యపదవీమ్-గిరిశ=శివునియొక్క, సాయుజ్య=సహయోగముయొక్క, పదవీమ్=స్థానమును, మనసా=మనస్సుచేతనే, యాన్తి=పొందుచున్నారో.

తా. తల్లీ, అప్సరసలును నీసౌందర్యలేశమున కోట్యంశమునైనను సామ్యమును గనఁజాలక సదాశివమాత్రగోచరమగు నీవిలాసమునుజూడఁగోరిమనస్సుచేతనే దుష్ప్రాపమగు శివసాయుజ్యమును పొందుచుండిరి. ఇట్లెల్లలోకములలో నీకీడగువస్తువులభింపమిబ్రహ్మాదులునునీసొబగునుపోల్చివర్ణింపఁజాలరైరి.

శ్లో. నరం వర్షీయాంసం నయనవిరసం నర్మసు జడం
తవాపాఙ్గాలోకే పతితమనుధావన్తి శతశః,

గళద్వేణీబన్ధాః కుచకలశవిస్రస్తసిచయా
హఠాత్త్రుట్యత్కాఞ్చ్యో విగళితదుకూలా యువతయః.

టీ. హేభగవతి=ఓతల్లీ, వర్షీయాంసమ్=ముదిసినవాఁడైనను, నయనవిరసం-నయన=కన్నులచేత, విరసమ్=వికారరూపుఁడైనను, నర్మసు=రతిక్రీడలయందు, జడమ్=మోటువాఁడైనను, తవ=నీయొక్క, అపాఙ్గాలోకే=క్రేగంటిచూపుయందు, పతితమ్=పడిన, నరమ్=మనుష్యమాత్రుని, యువతయః=జవ్వనులు, గళద్వేణీబన్ధాః-గళత్=జాఱుచున్న, వేణీ=జడలయొక్క, బన్ధాః=ముళ్లుగలవారై, కుచకలశవిస్రస్తసిచయాః-కుచకలశ=కుండలవంటిచనులయందు, విస్రస్త=జాఱిపోయిన, సిచయాః=పైఁటకొంగులుగలవారై, హఠాత్=ఆకస్మికముగా, త్రుట్యత్కాఞ్చ్యః-త్రుట్యత్=తెగిన, కాఞ్చ్యః=మొలనూళ్లుగలవారై, విగళితదుకూలాః-విగళిత=వీడిపోయిన, దుకూలాః=పోకముడిగలవారై, అనుధావన్తి=వెంబడించి పరుగులిడుదురు.

తా. తల్లీ, నీచల్లనిచూపులకు పాల్పడినవాఁ డెట్టిమోటువాఁడైనను, యెంతముసలివాఁడైనను, ఎంతవిరూపియైనను వానినే మన్మథుఁడని తలఁచి వలచి విలాసవతులు తమకొప్పులు వీడఁగా, పైఁట జాఱఁగా, మొలనూళ్లు తెగఁగా, కోకలు వీడఁగా వెంబడించి పరుగులిడుదురు.

శ్లో. క్షితౌ షట్పఞ్చాశద్ద్విసమధికపఞ్చాశదుదకే
హుతాశే ద్వాషష్టిశ్చతురధికపఞ్చాశదనిలే,
దివి ద్విష్షట్త్రింశన్మనసి చ చతుష్షష్టిరితి యే
మయూఖాస్తేషామప్యుపరి తవ పాదాంబుజయుగమ్. 14

టీ. హేభగవతి=ఓతల్లీ, క్షితౌ=పృథ్వీతత్త్వముతోఁగలసినమూలాధారమందు, షట్పఞ్చాశత్=ఏఁబదియాఱును, ఉదకే=అప్తత్త్వముతోఁగూడిన మణిపూరమందు, ద్విసమధికపఞ్చాశత్=ఏఁబదిరెండును, హుతాశే=అగ్నితత్త్వయుక్తమైనస్వాధిష్ఠానమున, ద్వాషష్టిః=అఱువదిరెండును, అనిలే=వాయుతత్త్వయుతమగుఅనాహతచక్రమందు, చతురధికపఞ్చాశత్=ఏఁబదినాలుగును, దివి=

ఆకాశతత్వయుతమైనవిశుదచక్రమందు, ద్విఃషట్త్రింశత్=డెబ్బదిరెండును, మనసిచ=మనస్తత్వయుతమగునాజ్ఞాచక్రమందు, చతుష్షష్టిః=అఱువదినాలుగును,ఇతి=ఈలాగున,యే=ఏ,మయూఖాః=జ్వాలలు (కలవో),తేషామపి=వానికంటె,ఉపరి=మీఁద(సహస్రదళకమలమందలి చంద్రబింబమువంటిదగు బైందవమను పేరఁబరఁగునమృతసముద్రమునందు),తవ=నీయొక్క, పాదాంబుజయుగమ్-పాదాంబుజ=పాదకమలములయొక్క, యుగమ్=జంట,వర్తతే=ఉండును.

తా. తల్లీ, నీపాదములజంట భూ, జ, లాగ్ని, వా, య్వాకాశ, మనస్తత్వాత్మకము లగు మూలాధార, మణిపూరక, స్వాధిష్ఠా, నానాహత, విశుద్ధాజ్ఞాచక్రములయందున్న యోగిగమ్యములైన తేజస్సులకంటె పై సహస్రారమందు చంద్రబింబమువలె నుండు బైందవమను నమృతసముద్రమున నుండునని తా.

శ్లో॥ శరజ్జ్యోత్స్నాశుద్ధాం శశియుతజటాజూటమకుటాం
వరత్రాసత్రాణస్ఫటికఘుటికాపుస్తకకరామ్,
సకృన్నత్వా న త్వా కథమివ సతాం సన్నిదధతే
మధుక్షీరద్రాక్షామధురిమధురీణాః ఫణితయః. 15

టీ. హేభగవతి=తల్లీ,శరజ్జ్యోత్స్నాశుద్ధామ్-శరత్=శరత్కాలమందలి,జ్యోత్స్నా=వెన్నెలవలె,శుద్ధాం=నిర్మలమైనదియు,శశియుతజటాజూటమకుటాం-శశి=చంద్రునితోడ, యుత=కూడుకొనిన, జటాజూట=కేశకలాపమే, మకుటాం=శిరోభూషణముగాఁగలదియు, వరత్రాసత్రాణస్ఫటికఘుటికాపుస్తకకరాం-వర=వరదానముద్రయు, త్రాసత్రాణ=అభయముద్రయు, స్ఫటికఘుటికా=స్ఫటికములచే నిర్మింపఁబడిన జపమాలయు, పుస్తక=పుస్తకమును, కరాం=హస్తమునఁగల,త్వా=నిన్నుగూర్చి, సకృత్=ఒక్కమాఱేని, నత్వా=నమస్కరించి, సతాం = సజ్జనులకు, మధుక్షీరద్రాక్షామధురిమధురీణాః-మధు=తేనెయొక్కయు, క్షీర=పాలయొక్కయు, ద్రాక్షా=ద్రాక్షపండ్లయొక్కయు,

మధురిమ=తియ్యదనమునకు, ధురీణాః=భారవాహకములై, ఫణితయః=వాక్కులు, కథమివ=ఎట్లు, న సన్నిదధతే=ఆవిర్భవించవు, ఆవిర్భవించునని భావము.

తా. తల్లీ, శరత్కాలమందలి వెన్నెలవలె తెల్లనైనదానవును, చంద్రునితోఁగూడిన కేశకలాపమే కిరీటముగాఁగలదానవును, వరాభయాక్షమాలాపుస్తకధారిణియునగు నిన్నొక్కమాఱేని మ్రొక్కినకవులకు తేనెపాలుద్రాక్షపండ్లు మొదలగువానివలె మధురములైనవాక్కులు నిరర్గళముగాఁ గలుగును.

శ్లో. కవీన్ద్రాణాం చేతఃకమలవనబాలాతపరుచిం
భజన్తే యే సన్తః కతిచిదరుణామేవ భవతీమ్,
విరిఞ్చిప్రేయస్యాస్తరుణతరశృఙ్గారలహరీ
గభీరాభిర్వాగ్భిర్విదధతి సతాం రఞ్జనమమీ. 16

టీ. హేభగవతి=తల్లీ, కవీన్ద్రాణాం=కవులయొక్క, చేతఃకమలవనబాలాతపరుచిం-చేతః=చిత్తమను, కమలవన=తామరతోఁటకు, బాలాతప=లేయెండయొక్క, రుచిం=కాంతివంటిదగు, అరుణామేవ=అరుణయనుపేరుగల(ఎఱ్ఱనికాంతిగల), భవతీం=నిన్ను, కతిచిత్=కొందఱగు, యే=ఏ, సన్తః=సజ్జనులు, భజన్తి=సేవించెదరో, తే = ఆ, అమీ=వీరు, విరిఞ్చిప్రేయస్యాః-విరిఞ్చి=బ్రహ్మయొక్క, ప్రేయస్యాః=ప్రియురాలగు సరస్వతీదేవియొక్క, తరుణతరశృఙ్గారలహరీగభీరాభిః-తరుణతర = ఉద్రిక్తమైన, శృఙ్గార=శృంగారరసముయొక్క, లహరీ=ప్రవాహములచేత, గభీరాభిః = అగాధములైన, వాగ్భిః=వాక్కులచేత, సతాం=సజ్జనులయొక్క, రఞ్జనం = ఆహ్లాదమును, విదధతి=చేయుదురు.

తా. తల్లీ, కమలములకుఁ లేఁతయెండవలె కవిచిత్తములకు వికాసప్రదురాలవగు ఎఱ్ఱనికాంతిగల నిన్ను ఏపుణ్యాత్ములు నమస్కరింతురో వారు సరస్వతీప్రసాదలబ్ధమైన శృంగారరసపూరితములైన సుభాషితములచేత సకలసజ్జనహృదయానందమును చేయఁగలుగుదురని తా.

శ్లో. సవిత్రీభిర్వాచాం శశిమణిశిలాభఙ్గరుచిభి
ర్వశిన్యాద్యాభిస్త్వాం సహ జనని సఞ్చిన్తయతి యః,
స కర్తా కావ్యానాం భవతి మహతాం భఙ్గిరుచిభి
ర్వచోభిర్వాగ్దేవీవదనకమలామోదమధురైః. 17

టీ. హేజనని=ఓతల్లీ, వాచాం=పలుకులకు, సవిత్రీభిః=జనకములై శశిమణిశిలాభఙ్గరుచిభిః-శశిమణిశిలా=చంద్రకాంతపుఱాలయొక్క, భఙ్గ=ముక్కలయొక్క, రుచిభిః=కాంతివంటి కాంతిగల, వశిన్యాద్యాభిస్సహ=వశిని మొదలగుశక్తులతోఁగూడ, త్వాం=నిన్ను, యః=ఎవఁడు సఞ్చిన్తయతి=చక్కఁగా ధ్యానించునో, సః=వాఁడు, మహతాం = వాల్మీకిమున్నగుమహాకవులయొక్క, భఙ్గిరుచిభిః-భఙ్గి = రచనలయొక్క, రుచిభిః = చవులుగలిగినవియు, వాగ్దేవీవదనకమలామోదమధురైః - వాగ్దేవీ = సరస్వతియొక్క, వదనకమల = కమలమువంటి = ముఖమందలి, ఆమోద = పరిమళము చేత, మధురైః=తీపులైన, వచోభిః = సుభాషితముల చేత, కావ్యానాం=కబ్బములకు, కర్తా=చేయువాఁడుగా, భవతి=అగుచున్నాఁడు.

తా. తల్లీ, నిన్ను కవిత్వమునిచ్చునట్టి వశిన్యాదిశక్తులతోఁగూడ ధ్యానముచేయువాఁడు వ్యాసవాల్మీకి ప్రభృతులకవనమువలె మధురమై శ్రవణరమణీయమైన వాక్కులుగలిగి పురుషరూపముదాల్చినవాణియో యనునట్లు రసవత్కావ్యములకుఁ గర్త యగును.

శ్లో. తనుచ్ఛాయాభిస్తే తరుణతరణిశ్రీసరణిభి
ర్దివం సర్వాముర్వీమరుణిమనిమగ్నాం స్మరతి యః,
భవన్త్యస్య త్రస్యద్వనహరిణశాలీననయనా
స్సహోర్వశ్యా వశ్యాః కతికతి న గీర్వాణగణికాః. 18

టీ. హేభగవతి=ఓతల్లీ, తరుణతరణిశ్రీసరణిభిః-తరుణ=లేఁతవాఁడగు, తరణి=సూర్యునియొక్క, శ్రీసరణిభిః=సౌభాగ్యమునుబోలుసౌభాగ్యముగల, తే=నీయొక్క, తనుచ్ఛాయాభిః=శరీరకాంతులచేత, దివం=ఆకాశమును, సర్వాం

సమస్తముగు, ఉర్వీం = భూమిని, అరుణిమనిమగ్నాం-అరుణిమ = ఎఱుపులో, నిమగ్నా=మునిఁగినదానిఁగా, యః=ఎవఁడు, స్మరతి = ధ్యానించునో, అస్య=వీనికి, త్రస్యద్వనహరిణశాలీననయనాః-త్రస్యత్=బెదరుచున్న, వనహరిణ=అడవిలేళ్లకువలె, శాలీన = అందములైన, నయనాః = కన్నులుగల, గీర్వాణవనితాః = అచ్చరలు, ఉర్వశ్యా సహ = ఊర్వశితోఁగూడ, కతికతి = ఎందఱెందఱు, వశ్యాః = లోఁబడినవారలు, న భవన్తి=కారు, దంఅఱును వశంవద లగుదురనుట.

తా. తల్లీ ఎవఁ డీమిన్నును మన్నునుఁగూడ నీయొక్క మేనిరంగులచే నెఱ్ఱనైనదానినిఁగా భావించునో యట్టివానికి ఊర్వశితోఁగూడ యెందఱెందఱు చకితహరిణీనేత్ర లగునచ్చరమచ్చకంటులు వశముగారు? ఎల్లరు నగుదురు.

ముఖం బిన్దుం కృత్వా కుచయుగమధస్తస్య తదధో
హరార్ధం ధ్యాయేద్యో హరమహిషి తే మన్మథకలామ్,
న సద్యస్సఙ్క్షోభం నయతి వనితా ఇత్యతిలఘు
త్రిలోకీమప్యాశు భ్రమయతి రవీన్దుస్తనయుగామ్. 19

టీ. హరమహిషి=శివునిపట్టపురాణివగు నోతల్లీ, ముఖమ్=మొగమును, బిన్దుం=బిందురూపమును, కృత్వా=చేసి, తస్య=దానికి, అధః=క్రింద, కుచయుగం=చంటిజంటను, కృత్వా=చేసి, తదధః=దానిక్రింద, హరార్ధం=శక్తిరూపమును (త్రికోణమును), కృత్వా=ఉంచి, తత్ర=అచ్చట, తే = నీయొక్క, మన్మథకలాం=కామబీజమును, యః=ఎవఁడు, ధ్యాయేత్ = ధ్యానించునో, సః=ఆయుపాసకుఁడు, సద్యః=అప్పుడే, వనితా, = జవ్వనులను, సంక్షోభం=కలవరమును, నయతీతియత్=పొందించుననుట యేదికలదో, తత్=అది, అతిలఘు=మిగులస్వల్పము, రవీన్దుస్తనయుగాం-రవీన్దు = సూర్యచంద్రులే, స్తనయుగాం=కుచద్వయముగాఁగల, త్రిలోకమపి = ముల్లోకములను, ఆశు=శీఘ్రముగా, భ్రమయతి = మోహపెట్టుచున్నాఁడు.

తా. తల్లీ, ముఖమును బిందువునుగాఁదలఁచి, దానిక్రింద పాలిండ్లను కల్పించి, యాక్రింద త్రికోణమును ధ్యానించి యచట నీమదనబీజము

నెవఁడు ధ్యానించునో యాయుపాసకప్రవరుఁ డెల్లపల్లవాధరలను భ్రమపెట్టు నన నేల? ముల్లోకముల నొక్కపెట్టున మోహింపఁజేయఁగలఁడు. సూర్య చంద్రులు స్తనములనుట చేత స్త్రీయని ధ్వని.

కిరన్తీమఙ్గేభ్యః కిరణనికురుమ్బామృతరసం
హృది త్వామాధత్తే హిమకరశిలామూర్తిమివ యః,
స సర్పాణాం దర్పం శమయతి శకున్తాధిప ఇవ
జ్వరప్లుష్టాన్ దృష్ట్యా సుఖయతి సుధాధారసిరయా. 20

టీ హేదేవి=ఓతల్లీ, యః=ఎవఁడు, అఙ్గేభ్యః=అవయవములవలన, కిరణనికురుమ్బామృతరసమ్-కిరణ=కాంతులయొక్క, నికురుమ్బ=సమూహము వలనఁగలిగిన, అమృతరసం=అమృతద్రవమును, కిరన్తీం=కురియుచున్న, హిమకరశిలామూర్తిమివ=చంద్రకాంతమణివలె, హృది=నెమ్మనమున, త్వాం=నిన్ను, ఆధత్తే=నిలుపుచున్నాఁడో, సః=వాఁడు, శకున్తాధిపఇవ = పులుఁగులఱేఁడగు గరుడునివలె, సర్పాణాం=చిలువలయొక్క, దర్పం = పొగరును, శమయతి=మాపుచున్నాఁడు, సుధాధారసిరయా = అమృతనాడియగు, దృష్ట్యా=చూపుచేత, జ్వరప్లుష్టాన్=జ్వరముచేఁ గ్రాఁగినవారలను, సుఖయతి=సుఖింపఁజేయుచున్నాఁడు.

తా. తల్లీ, సర్వావయవములచే నమృతమును గురియుచున్న నిన్ను చంద్రకాంతమణివలె హృదయమున ధ్యానించువాఁడు సర్పములను గరుడునివలె రూపుమాపును. ఒక్కసారి చూచినంతమాత్రమున నెట్టి జ్వరపీడితుల సంతాపమును బోఁగొట్టఁగలఁడు.

తటిల్లేఖాతన్వీం తపనశశివైశ్వానరమయీం
నిషణ్ణాం షణ్ణామప్యుపరి కమలానాం తవ కలామ్,
మహాపద్మాటవ్యాం మృదితమలమాయేన మనసా
మహాన్తః పశ్యన్తో దధతి పరమానన్దలహరీమ్. 21

టీ. భగవతి=తల్లీ, తటిల్లేఖాతన్వీం-తటిల్లేఖా = మెఱుపుతీఁగవలె, తన్వీం = సూక్ష్మమై దీర్ఘమై క్షణవిలసనముగలదియు, తపనశశివైశ్వానరమయీం=సూర్యచంద్రాగ్నిరూపముగలదియు, షణ్ణాం=ఆఱగు, కమలానాం=చక్రములయొక్క, ఉపరి=మీఁద, మహాపద్మాటవ్యాం=గొప్పతామరతోఁట యందు (సహస్రారమందు), నిషణ్ణాం=కూర్చున్న, తవ=నీయొక్క,కలాం=సాదాఖ్యకళను, మృదితమలమాయేన - మృదిత=పోఁగార్చఁబడిన, మలమాయేన=కామాదిమలములు - అవిద్యాస్మితారాగ ద్వేషాదులుగల, మనసా=మనస్సుతో, పశ్యన్తః=చూచుచున్న, మహాన్తః=సజ్జనులు, పరమానన్దలహరీం=ఉత్తమమైన యానందప్రవాహమును, దధతి=పొందుచున్నారు.

తా. తల్లీ, షట్పద్మములమీఁద సహస్రారమందున్న సూర్యచంద్రాగ్నిరూపమైన మెఱపుతీఁగెవంటిదగు నీకళను కామాదిమలములు మాయ వీనిచే విడువఁబడినచిత్తముతో ధ్యానింతురేని వారు మహదానందప్రవాహమున నోలలాడుదురు.

భవాని త్వం దాసే మయి వితర దృష్టిం సకరుణా
మితి స్తోతుం వాంఛన్ కథయతి భవాని త్వమితి యః,
తదైవ త్వం తస్మై దిశసి నిజసాయుజ్యపదవీం
ముకున్దబ్రహ్మేన్ద్రస్ఫుటమకుటనీరాజితపదామ్. 22

టీ. భవాని=ఈశ్వరీ, త్వం=నీవు, దాసే=కింకరుఁడనగు, మయి=నాయందు, సకరుణాం=దయతోఁగూడిన, దృష్టిం=చూపును, వితర=ఇమ్ము, ఇతి=ఇట్లు, యః = ఎవఁడు స్తోతుం=పొగడుటకొఱకు, వాంఛన్=ఇచ్ఛగించువాఁడై,భవానిత్వమితి=భవానిత్వం అని,కథయతి=నుడువునో, తస్మై=వానికొఱకు, త్వం=నీవు, తదైవ=అప్పుడే (మాటముగియకముందే), ముకున్దబ్రహ్మేన్ద్రస్ఫుటమకుటనీరాజితపదాం-ముకున్ద=విష్ణువుయొక్కయు, బ్రహ్మ=బ్రహ్మయొక్కయు, ఇంద్ర=ఇంద్రునియొక్కయు, స్ఫుట = వెలుఁగుచున్న, మకుట=కిరీటములచేత, నీరాజిత=ఆరతెత్తబడిన, పదాం=అడుగులు

గల, నిజసాయుజ్యపదవీమ్-నిజ=స్వకీయమైన, సాయుజ్యపదవీమ్ = తాదాత్మ్యమును, దిశసి=ఇచ్చెదవు.

తా. తల్లీ, నిన్నెవఁడేని 'అమ్మా సేవకుఁడగు నాయందు దయతోడి కటాక్షమును జిమ్ము' మని వేఁడఁబోయి సగముమాట జెప్పునంతలోన హరిబ్రహ్మేంద్రప్రార్థనీయమగు నీసాయుజ్యము నీయఁగలవు.

త్వయా హృత్వా వామం వపురపరితృప్తేన మనసా
శరీరార్ధం శమ్భోరపరమపి శఙ్కే హృతమభూత్,
యదేతత్త్వద్రూపం సకలమరుణాభం త్రినయనం
కుచాభ్యామానమ్రం కుటిలశశిచూడాలమకుటమ్. 23

టీ. హేభగవతి=ఓతల్లీ, త్వయా=నీచేత, శంభోః=శివునియొక్క, వామం=ఎడమదగు, వపుః=మేనిసగమును, హృత్వా=హరించి, అపరితృప్తేన=తనివారని, మనసా=చిత్తముచేత, అపరమపి=కుడిదగు, శరీరార్ధమ్=మేనిసగమును, హృతం=హరింపఁబడినదని, శఙ్కే=తలఁచెదను, యత్=ఏకారణమువలన, ఏతత్=ఈ, త్వద్రూపమ్=నీయాకారము, సకలం = అంతయు, అరుణాభమ్=ఎఱ్ఱనికాంతిగలదియు, త్రినయనమ్=మూఁడుకన్నులు గలదియు, కుచాభ్యామ్=స్తనములచేత, ఆనమ్రమ్=వంగినదియు, కుటిలశశిచూడాలమకుటమ్-కుటిల=వక్రమైన, శశి=చంద్రఖండముచేత, చూడాల = శిరోభూషణముగలదైన, మకుటమ్=కిరీటముగలదో.

తా. తల్లీ, నీయొడలంతయు నెఱ్ఱనికాంతిగలదై మూఁడుకన్నులుగలదై స్తనభారనమ్రమయి చంద్రశకలమును ధరించియుండుటఁజూడ తొలుత నీవు ఈశ్వరుని శరీరవామార్ధమును హరించి యంతటితోఁ దనివినొందక మిగిలినసగమునుగూడ హరించితివిగాఁబోలునని శంకవొడముచున్నది.

జగత్సూతే ధాతా హరిరవతి రుద్రః క్షపయతే
తిరస్కుర్వన్నేతత్స్వమపి వపురీశస్తిరయతి,
సదాపూర్వస్సర్వం తదిదమనుగృహ్ణాతి చ శివ
స్తవాజ్ఞా మాలమ్బ్య క్షణచలితయోర్భ్రూలతికయోః

టీ. హేభగవతి=ఓతల్లీ, ధాతా=బ్రహ్మ, జగత్=లోకమును,సూతే=పుట్టించుచున్నాఁడు,హరిః=విష్ణువు, జగత్=లోకమును, అవతి = రక్షించుచున్నాఁడు, రుద్రః=శివుఁడు,జగత్=లోకమును, క్షపయతే = నశింపఁజేయుచున్నాఁడు, ఈశః=ఈశ్వరుఁడు, ఏతత్=ఈహరిహరబ్రహ్మాత్మకమైనమూఁటిని, తిరస్కుర్వన్=తిరస్కరించువాఁడై, స్వమపి=తనదగు, వపుః = శరీరమును, తిరయతి=అంతర్ధానమును బొందించుచున్నాఁడు, సదాపూర్వః=సదాశబ్దము ముందుగల, శివః=సదాశివుఁడు, తదిదమ్ = ఆయీధాతృహరిహర ఈశరూపమైన తత్త్వచతుష్టయమును.క్షణచలితయోః=క్షణవికాసముగల, తవ=నీయొక్క, భ్రూలతికయోః=కనుబొమలయొక్క,ఆజ్ఞామ్=ముదలను, అవలమ్బ్య=పొంది, అనుగృహ్ణాతి=అనుగ్రహించుచున్నాఁడు. అనఁగా మఱల సృజించునని భావము.

తా. తల్లీ, బ్రహ్మ లోకములను సృజించును, విష్ణువు రక్షించును,శివుఁడు లయింపఁజేయును. ఈశ్వరుఁడుఈముగ్గురను తనశరీరముతోడ లయము నొందించును. సదాశివుఁడు నీకటాక్షమాత్రమును సహాయముగాఁ బడసి యీతత్త్వచతుష్టయమును మఱల నుద్ధరించుచున్నాఁడు. అనఁగా ననేకకోటి బ్రహ్మాండములను సృజియించుటయందును లయించుటయందును నీభ్రూవిక్షేపమే సదాశివునకు సహాయమొనర్చునని తా.

త్రయాణాం దేవానాం త్రిగుణజనితానాం తవ శివే
భవేత్పూజా పూజా తవ చరణయోర్యా విరచితా,
తథాహి త్వత్పాదోద్వహనమణిపీఠస్య నికటే
స్థితా హ్యేతే శశ్వన్ముకుళితకరోత్తంసమకుటాః. 25

టీ. హే శివే=ఓదేవీ, త్రిగుణజనితానామ్=సత్వరజస్తమోగుణముల వలనఁబుట్టిన,త్రయాణాం=ముగ్గురగు, దేవానాం=హరిహరబ్రహ్మలకు, తవ=నీయొక్క, చరణయోః=పాదములయందు, యాపూజా=ఏపూజ, విరచితా=చేయఁబడినదో, సైవ = అదియే, పూజా = పూజయనఁబడును. తథాహి = అలాగేకదా, హి = ఏకారణమువలన, ఏతే=వీరలు, త్వత్పాదోద్వహనమణి

పీఠస్య=నీపాదములను మోయుచున్న పలకయొక్క, నికటే=చెంతను, శశ్వత్=మాటిమాటికి, ముకుళితకరోత్తంసమకుటాః - ముకుళిత = అంజలిబద్ధములైన, కర=చేతులే, ఉత్తంస=శిరోభూషణములుగాఁగల, మకుటాః = కొదలలుగల వారై, స్థితాః=ఉందురో.

తా. తల్లీ, సత్త్వరజస్తమోగుణజనితులైన హరిహరబ్రహ్మలకు నీకుఁ జేయఁబడుపూజయే పూజయనఁబడును, ఏకారణమువలన వీరలెప్పుడును, నీపాదసమ్ముఖమున నిలచియుందురో.

విరిఞ్చిః పంచత్వం వ్రజతి హరిరాప్నోతి విరతిం
వినాశం కీనాశో భజతి ధనదో యాతి నిధనమ్,
వితంద్రీ మాహేన్ద్రీ వితతిరపి సమ్మీలితదృశా
మహాసంసారేఽస్మిన్విరహతి సతి త్వత్పతిరసౌ. 26

టీ. విరఞ్చిః=బ్రహ్మ, పఞ్చత్వం=మరణమును, వ్రజతి = పొందుచున్నాఁడు, హరిః=విష్ణువు, విరతిం=ఉపరతిని, ఆప్నోతి = పొందుచున్నాఁడు, కీనాశః=జముఁడు, వినాశం=నాశమును, భజతి=పొందుచున్నాఁడు, ధనదః=కుబేరుఁడు, నిధనం=మరణమును, యాతి=పొందుచున్నాఁడు, మహేన్ద్రీ=ఇంద్రులసంబంధమైన, వితతిరపి=సమూహమున్ను, సమ్మీలితదృశా=మూయఁబడినకనులతో, వితన్ద్రీ=విహ్వలమగుచున్నది, అస్మిన్=ఈ, మహాసంసారే=గొప్పసంసారమందు, సతి=దేవీ, అసౌ=ఈ, త్వత్పతిః=నీప్రియుఁడగు సదాశివుఁడు, విహరతి=క్రీడించుచున్నాఁడు.

తా. తల్లీ, బ్రహ్మాదులకును మరణమును గలిగించు నీమహాసంసారమున నీప్రియుఁడగు సదాశివుఁడొకఁడుమాత్రము చలనములేక కనులుమూసికొని వేడుకతోఁ గ్రీడించుచుండును.

జపో జల్పశ్శిల్పం సకలమపి ముద్రావిరచనా
గతిః ప్రాదక్షిణ్యక్రమణమశనాద్యాహుతివిధిః,
ప్రణామస్సంవేశః సుఖమఖిలమాత్మార్పణదృశా
సపర్యాపర్యాయస్తవ భవతు యన్మే విలసితమ్. 27

టీ. హేభగవతి=ఓతల్లీ, ఆత్మార్పణదృశా=బ్రహ్మార్పణబుద్ధిచేత,జల్పః=నోటికిరాఁదివాఁగుట, జపః=మంత్రజపము, సకలమపి=అంతయును, శిల్పం=చిత్రలేఖనము మున్నగుచేతిపనియు, ముద్రావిరచనా-ముద్రా=సంక్షోభణవిద్రావణాదిముద్రలయొక్క, విరచనా = చేయుటయు, గతిః = స్వేచ్ఛగాఁదిరుగుటయు, ప్రాదక్షిణ్యక్రమణం=ప్రదక్షిణము దిరుగుట,అశనాది=ఏదేనితినుట మొదలైనదియు,ఆహుతివిధిః=ఇష్టదైవమునుగూర్చి హవిస్సు నర్పించుటయు, ప్రణామః = మ్రొక్కుటయు, సంవేశః = క్రిందఁబడి దొర్లుటయు, సుఖం = శబ్దస్పర్శాదికమగు సుఖమున్ను, అఖిలం=ఈచెప్పిన వానికంటె వేఱైన (ఒడలువిఱుచుట, కనులుమూయుట మొదలగు) సమస్తకార్యమును, ఆత్మార్పణదృశా=బ్రహ్మార్పణబుద్ధిచేత, తవ=నీకు, సపర్యాపర్యాయః=పూజకు మాఱుగా, భవతు=అగుఁగాక.

తా. తల్లీ, మనోవాక్కాయములచేత బ్రహ్మార్పణబుద్ధితో నేఁజేయునెల్లపనులును నీకు పూజలేయగుఁగాక.

సుధామప్యాస్వాద్య ప్రతిభయజరామృత్యుహారిణీం
విపద్యన్తే విశ్వే విధిశతమఖాద్యా దివిషదః,
కరాళం యత్క్ష్వేళం కబళితవతః కాలకలనా
న శమ్భోస్తన్మూలం తవ జనని తాటఙ్కమహిమా. 28

టీ. హేజనని=ఓతల్లీ, విశ్వే=ఎల్లరగు, విధిశతమఖాద్యాః=బ్రహ్మేంద్రాదులైన, దివిషదః=స్వర్గవాసులైనదేవతలు, ప్రతిభయజరామృత్యుహారిణీమ్-ప్రతిభయ = భయంకరములైన, జరా=ముదిమిని, మృత్యు = చావును, హారిణీం=పోఁగొట్టునట్టి, సుధాం=అమృతమును, ఆస్వాద్యాపి = త్రాగియు, విపద్యన్తే=మరణించుచున్నారు, కరాళం=భయంకరమగు, క్ష్వేళం=విషమును, కబళితవతః=మ్రింగిన, శంభోః=ఈశ్వరునకు, కాలకలనా=నాశము, నాస్తి-ఇయత్=లేదనుట యేదికలదో, తన్మూలం=దానికికారణము, తవ=నీయొక్క, తాటఙ్కమహిమా-తాటఙ్క=కమ్మలయొక్క, మహిమా=సామర్థ్యము.

తా. తల్లీ, జరామరణములను బోఁగొట్టు నమృతమును ద్రాగియు బ్రహ్మేంద్రాదిసురులు విపత్తిని జెందుదురు. వీరలఁబోలి తాను కాలవశగుఁడు గావలసినవాఁడయ్యు శివుఁ డట్లుకాఁడు. దీనికి నీకర్ణపూరములే కారణము. కాలముయొక్క జననస్థితిలయములు తాటంకములచేతనే గలుగును గాన కాలప్రభావ మాతాటంకసన్నిధిలోఁ నాఁగదు. అవి లేనియెడ నీశ్వరుఁడును విపన్నుఁ డగునని తా.

కిరీటం వైరిఞ్చం పరిహర పురః కైటభభిదః
కఠోరే కోటీరే స్ఖలసి జహి జమ్భారిమకుటమ్,
ప్రణమ్రేష్వేతేషు ప్రసభముపయాతస్య భవనం
భవస్యాభ్యుత్థానే తవ పరిజనోక్తిర్విజయతే. 29

టీ. హేభగవతి=ఓతల్లీ, పురః=ఎదుట, వైరిఞ్చం=బ్రహ్మదేవునిదగు, కిరీటం=మకుటమును, పరిహర=తొలఁగఁజేయుము, కైటభభిదః=విష్ణువుయొక్క, కఠోరే=కఠినమగు, కోటీరే = కిరీటమందు, స్ఖలసి=జారెదవు, జమ్భారిమకుటం=ఇంద్రకిరీటమును, జహి = దాఁటిరమ్ము, ఇతి=ఈలాగున, ఏతేషు = ఈబ్రహ్మాదులు, ప్రణమ్రేషుసత్సు=మ్రొక్కువారగుచుండఁగా, భవనం=గృహమునుగూర్చి, ఉపయాతస్య=వచ్చిన, భవస్య=శర్వునియొక్క, ప్రసభం = తొందరగా, తవ=నీయొక్క, అభ్యుత్థానే=ఎదురొక్కనుటయందు, పరిజనోక్తిః=చెలులమాట, విజయతే=వెలయుచున్నది.

తా. తల్లీ,నీకు బ్రహ్మేంద్రాదులు మ్రొక్కుచుండఁగా నీభర్తయింటికి వచ్చుసమయమున నీవెదురేఁగుటలోఁ నీచెలులు నీకు దారిచూపుచు అమ్మాయిది బ్రహ్మకిరీటము చూచిరమ్ము. ఇది విష్ణువుయొక్క గఱుకుకిరీటము తాఁకునేమో చూడుము. ఇది యింద్రునికిరీటము చూడుమని తెలుపుచుందురు.

స్వదేహోద్భూతాభిర్ఘృణిభిరణిమాద్యాభిరభితో
నిషేవే నిత్యే త్వామహమితి సదా భావయతి యః,
కిమాశ్చర్యం తస్య త్రినయనసమృద్ధిం తృణయతో
మహాసంవర్తాగ్నిర్విరచయతి నీరాజనవిధిమ్. 30

టీ. హేనిత్యే=నిత్యురాలగు ఓభగవతీ, స్వదేహోద్భూతాభిః-స్వ=నీ యొక్క, దేహ=దేహైకదేశమగు చరణమువలన,ఉద్భూతాభిః=పుట్టిన, ఘృణిభిః=కాంతులచేతను, అణిమాద్యాభిః=అణిమాదిశక్తులచేతను, అభితః=అంతటను, (పరివృతాం=చుట్టుకొఁబడిన,) త్వాం=నిన్ను, అహం=నేను, నిషేవే=సేవించెదను. ఇతి=ఇట్లు,యః=ఏయుపాసకుఁడు, సదా=ఎల్లపుడు, భావయతి=ధ్యానించునో, త్రిణయనసమృద్ధిం-త్రిణయన=సాంబమూర్తియొక్క, సమృద్ధి=సంపదను, తృణయతః=గడ్డిపోఁచఁగాఁ దలంచుచున్న, తస్య=వానికి, మహాసంవర్తాగ్నిః=ప్రళయాగ్ని, నీరాజనవిధిం=ఆరతెత్తుటను, విరచయతి=చేయుచున్నది, (అత్ర=ఇట్లనుటయందు,) కిమాశ్చర్యం=ఏమియబ్బురము?

తా. తల్లీ,నిత్యురాలగు నిన్ను వెలుఁగుచున్న నీచరణకాంతులతోడను అణిమాదిశక్తులతోడను గూడినదానినిగా నిరంతరధ్యానముచేయువానికిశివుని యైశ్వర్యమే తృణప్రాయముదోఁచఁగా నిఁక వానికి ప్రళయాగ్ని యారతి వలె నగుచున్న దనుటలో నేమివింత గలదు? ఏమియు లేదనుట.

చతుష్షష్ట్యా తన్త్రైః సకలమతిసన్ధాయ భువనం
స్థిత స్తత్తత్సిద్ధిప్రసవపరతన్త్రైః పశుపతిః,
పున స్త్వన్నిర్బన్ధా దఖిలపురుషార్థైకఘటనా
స్వతన్త్రం తే తన్త్రం క్షితితలమవాతీతరదిదమ్. 31

టీ. హేభగవతి=ఓతల్లీ, పశుపతిః=శివుఁడు, సకలకభువనం=ఎల్లలోకమును, తత్తత్సిద్ధిప్రసవపరతన్త్రైః-తత్తత్సిద్ధి=ఆయాసిద్ధులయొక్క, ప్రసవ=ఉత్పత్తియందు, పరతన్త్రైః=పూనికగల, చతుష్షష్ట్యా=అఱువదినాలుగు, తన్త్రైః=మహామాయాశంబరాదిసిద్ధాంతములచేత, అతిసంధాయ=కప్పి (మోసపుచ్చి), స్థితః=ఊరకుండెను, పునః=మఱల, త్వన్నిర్బంధాత్-త్వత్=నీయొక్క, నిర్బంధాత్=బలాత్కారమువలన, అఖిలపురుషార్థైకఘటనాస్వతన్త్రం-అఖిల=అన్నియగు, పురుషార్థ=పురుషార్థములయొక్క, ఘటనా=కూర్చుట

యందు, స్వతన్త్రం=శక్తమగు, తే=నీయొక్క, ఇదం=ఈ, తన్త్రం=సిద్ధాంతము, క్షితితలం=భూతలమునుగూర్చి, అవాతీతరత్=దిగెను.

తా. తల్లీ, ఈశ్వరుఁడుఆయాసిద్ధుల కనుగుణములగు అఱువదినాలుగు మాయాశంబరాదితంత్రములచే లోకమును వంచించి వశపఱచికొని క్రీడించుచుండెను. అంత మఱల నీబలాత్కారమువలన చతుష్షష్టితంత్రములలోఁ జెప్పఁబడిన యెల్లసిద్ధాంతముల యాకారముగల సర్వపురుషార్థసాధనహేతువగు నీయీతంత్రము ఈశ్వరునిచేఁజేయఁబడినీచే నుపదేశమునుబొంది భూతలమునకుఁ దే బడియెను.

అవ. ఆసకలపురుషార్థసాధక నూతనతంత్రమును వివరించుచున్నారు.—

శివశ్శక్తిః కామః క్షితిరథ రవిశ్శీతకిరణః
స్మరో హంసశ్శక్రః తదను చ పరామారహరయః,
అమీ హృల్లేఖాభిస్తిసృభిరవసానేషు ఘటితా
భజన్తే వర్ణాస్తే తవ జనని నామావయవతామ్. 32

టీ. హేజనని=ఓతల్లీ, శివః=కకారము, శక్తిః=ఏకారము, కామః=ఈకారము, క్షితిః లకారము, అథ=తరువాత, రవిః=హకారము, శీతకిరణః=సకారము, స్మరః=కకారము, హంసః=హకారము, శక్రః=లకారము, తదనుచ=అటుపిమ్మట, పరామారహరయః-పరా=సకారము, మార=కకారము, హరయః=లకారము, అమీ=ఈ. వర్ణాః=వర్ణములు, త్రిసృభిః=మూఁడగు, హృల్లేఖాభిః=హ్రీంకారములచేత, అవసానేషు=మూఁడుచివరలయందు, ఘటితాః=కూర్చఁబడినవై, తవ=నీయొక్క, నామావయవతాం-నామ=నామధేయమునకు, అవయవతాం=అంగములగుటను, భజన్తే=పొందుచున్నవి.

(క ఏ ఈ లహ్రీం, హసకహలహ్రీం, సకలహ్రీం, ఇదియె దేవీనామాత్మక నూతనతంత్రము.)

స్మరం యోనిం లక్ష్మీం త్రితయమిదమాదౌ తవ మనో
ర్నిధాయైకే నిత్యే నిరవధిమహాభోగరసికాః,
భజన్తి త్వాం చిన్తామణిగుణనిబద్ధాక్షవలయాః
శివాగ్నౌ జుహ్వన్తః సురభిఘృతధారాహుతిశతైః 33

టీ. హేనిత్యే=మొదలుతుదలులేని యోతల్లీ,తవ=నీయొక్క, మనోః=మంత్రమునకు, ఆదౌ=మొదట, స్మరం=కామరాజబీజమును, యోనిమ్=భువనేశ్వరీబీజమును, లక్ష్మీం=శ్రీబీజమును, నిధాయ = చేర్చి, నిరవధిమహాభోగరసికాః-నిరవధి=ఎడలేని, మహాభోగ = నిత్యానుభవమునకు, రసికాః=రుచిదెలిసిన, ఏకే=కొందఱు సమయాచారపరులు, చింతామణిగుణనిబద్ధాక్షవలయాః-చింతామణి=చింతారత్నములయొక్క, గుణ=సరములచేత, నిబద్ధ=కట్టఁబడిన, అక్షవలయాః=జపమాలికలు గలవారై, శివాగ్నౌ=త్రికోణనిలయమగు సంస్కృతాగ్నియందు (జాతకర్మాదిషోడశసంస్కారములు చేయఁబడినది శివాగ్ని యనఁబడును), త్వాం=నిన్ను, సురభిఘృతధారాహుతిశతైః-సురభి=కామధేనువుయొక్క, ఘృత=నేతియొక్క, ధారా=ధారలచేతనైన, ఆహుతి=ఆహుతులయొక్క, శతైః=అనేకములచేత, జుహ్వన్తః=వేల్చువారై, భజన్తి=సేవించెదరు.

తా. తల్లీ, అనుభవజ్ఞులైన కొందఱు సమయాచారపరులు నీమంత్రమునకు ముందు ఐం హ్రీం శ్రీం బీజములను జేర్చి చింతామణుల జపమాలికలఁ బూని కామధేనువుయొక్క ఆజ్యధారలచేత త్రికోణమగు బిందుస్థానమున నిన్నునిచి నీకు హోమముచేయుచు నిన్ను సేవింతురు.

అవ. 'తవాజ్ఞాచక్రం' అనునది మొదలాఱుశ్లోకములచే సమయాచారమతమును దెలుపఁదలఁచి, ముందు దానికిఁ గావలసినదగుటచే పూర్వమని ఉత్తరమని ద్వివిధమగు కౌలమతమును రెండుశ్లోకములచేఁ జెప్పుచున్నారు.—

శరీరం త్వం శమ్భోశ్శశిమిహిరవక్షోరుహయుగం
తవాత్మానం మన్యే భగవతి నవాత్మానమనఘమ్,

అతశ్శేషశ్శేషీత్యయముభయసాధారణతయా
స్థితస్సమ్బన్ధో వాం సమరసపరానన్దపరయోః. 34

టీ. హేభగవతి=ఓతల్లీ, (పుట్టుట, చచ్చుట, వచ్చుట, పోవుట, విద్య, అవిద్య వీని నెఱింగియుండుట భగము, ఇది గలదిగనుక భగవతి) శమ్భోః= (ఆనందభైరవుఁడగు) ఈశ్వరునకు, త్వం=నీవు (మహాభైరవి), శశిమిహిరవక్షోరుహద్వయుగమ్=సూర్యచంద్రులే స్తనములుగాఁగల, శరీరం=మేనుగా, (భవసి=అగుదువు,) తవ=నీయొక్క, ఆత్మానం=స్వరూపమును, అనఘం=పాపములేని, నవాత్మానం=నవవ్యూహాత్మకమైన యానందభైరవాకృతినిగా, మన్యే = తలఁచెదను, అతః=ఇందువలన, శేషః=అప్రధానము, శేషీ=ప్రధానము, ఇతి=ఇట్టి, అయమ్=ఈ, సమ్బన్ధః=శేషశేషిభావరూపసంబంధము, సమరసపరానన్దపరయోః - సమరస=సామరస్యముతోఁగూడిన, పరానన్ద=ఆనందభైరవుఁడు (ఆనందభైరవి) యనుసమానాకారములు, పరయోః=ప్రధానములుగాఁగల, వాం = మీయిరువురకు. ఉభయసాధారణతయా=ఇద్దఱకుఁ జెల్లునదిగా, స్థితః=ఉన్నది.

తా. తల్లీ, సూర్యచంద్రులు స్తనములు గాఁగల నీవు (ఆనందభైరవీరూపచిచ్ఛక్తికళ) ఆనందభైరవునకు నొడలుగాఁ గనుపట్టుదువు, ఆయానందభైరవునిరూపము నీరూపము గాఁ దోఁచును, ఇందువలన విచారింపఁగా శేషశేషిభావరూపసంబంధము మీయిద్దఱకు సమానమని తోఁచెడివి.

మనస్త్వం వ్యోమ త్వం మరుదసి మరుత్సారథిరసి
త్వమాపస్త్వం భూమిస్త్వయి పరిణతాయాం న హి పరం,
త్వమేవ స్వాత్మానం పరిణమయితుం విశ్వవపుషా
చిదానన్దాకారం శివయువతి భావేన బిభృషే. 35

టీ. హేభగవతి = దేవీ, త్వం=నీవు, మనః = ఆజ్ఞాచక్రమందలి మనస్తత్త్వము, అసి=అయితివి, వ్యోమ=విశుద్ధచక్రమందలియాకాశతత్త్వము, అసి=అయితివి, మరుత్=అనాహతమందలి వాయుతత్త్వము, అసి=అయితివి,

మరుత్సారథిః=స్వాధిష్ఠానమందలి యగ్నితత్త్వము, అసి=అయితివి, త్వం = నీవు, ఆపః=మణిపూరమందలి జలతత్త్వము, ఆసి=అయితివి, త్వం=నీవు, భూమిః = మూలాధారమందలి పృథివీతత్త్వము, అసి=అయితివి, త్వయి = నీవు, పరిణతాయాం=తాదాత్మ్యమును బొందినదానవగుచుండఁగా, పరం = ఇంతకన్న వేఱయినది, నహి=లేదు, త్వమేవ=నీవే, స్వాత్మానం=నీస్వరూపమును, విశ్వవపుషా=జగదాకారముతోడ, పరిణమయితుం=తాదాత్మ్యమును పొందించుటకు, హేశివయువతి = ఓయీశ్వరి, భావేన = చిత్తములో, చిదానందాకారం = చిచ్ఛక్తియొక్కయు ఆనందభైరవునియొక్కయు రూపమును, బిభృషే=భరించెదవు.

తా. తల్లీ, షట్చక్రములయందున్న పృథివ్యాదితత్త్వములు నీవే, నీవు ప్రపంచమున వ్యాపించియుండఁగా వేఱొకటిలేదు. నీవే నీరూపమును ప్రపంచముతోఁ జేర్చి యొక్కటిగాఁ జేయుటకొఱకు చిచ్ఛక్తియొక్కయు, ఆనందభైరవునియొక్కయు, రూపమును చిత్తమున ధ్యానించెదవు.

తవాజ్ఞాచక్రస్థం తపనశశికోటిద్యుతిధరం
పరం శమ్భుం వన్దే పరిమిళితపార్శ్వం పరచితా,
యమారాధ్యన్భక్త్యా రవిశశిశుచీనామవిషయే
నిరాలోకేఽలోకే నివసతి హి భాలోకభువనే. 36

టీ. హేభగవతి=ఓతల్లీ, తవ=నీయొక్క (తవ యనుటచే సాధకుని భ్రూమధ్యగతమగు చక్రచతుష్టయము పేర్కొనఁబడును), ఆజ్ఞాచక్రస్థమ్=ఆజ్ఞాచక్రమందున్న, తపనశశికోటిద్యుతిధరం - తపనశశి = సూర్యచంద్రులయొక్క, కోటి=అనేకకోటులయొక్క, ద్యుతి=కాంతివంటికాంతిని, ధరం=ధరించిన, పరచితా=పరాకారజ్ఞానము చేత, పరిమిళితపార్శ్వం- పరిమిళిత = ఆవరింపఁబడిన, పార్శ్వం = ఇరుప్రక్కలుగల, పరం = పరుఁడగు, శమ్భుం=శివునిగూర్చి, వన్దే=నమస్కరించెదను, యం=ఏదేవుని, భక్త్యా = పూజ్యానురాగముతోడ,ఆరాధ్యన్ = పూజించువాఁడు, రవిశశిశుచీనాం = సూర్యచంద్రాగ్నులకును, అవిషయే = గోచరము కానిది గనుకనే, నిరాలోకే=

దృగ్గోచరముకాని, ఆలోకే=విజనమగు, భాలోకభువనే=వెన్నెలగల లోక మందు (సహస్రారమున), నివసతిహి=ఉండునో.

తా. తల్లీ, సూర్యచంద్రులకోటుల గ్రిణిసేయఁజాలు పరాకారజ్ఞాన సంపన్నుఁడైన నీకు నిలయమగు నాజ్ఞాచక్రమందున్న పరశివునకు మ్రొక్కె దను. ఏదేవుని భక్తితోఁ బూజించువాఁడు, సూర్యచంద్రాగ్నులకు నగోచర మగుదృగ్గోచరముగాని యేకాంతమగు జ్యోత్స్నాప్రచురమగు లోకమందు వసించియుండునో.

విశుద్ధౌ తే శుద్ధస్ఫటికవిశదం వ్యోమజనకం
శివం సేవే దేవీమపి శివసమానవ్యవసితామ్,
యయోః కాన్త్యా యాన్త్యాశ్శశికిరణసారూప్యసరణే
ర్విధూతాన్తర్ధ్వాన్తా విలసతి చకోరీవ జగతీ. 37

టీ. హేభగవతి=ఓతల్లీ, తే=నీయొక్క, విశుద్ధౌ = విశుద్ధచక్రమం దు, శుద్ధస్ఫటికవిశదం-శుద్ధ=మలినములేని, స్ఫటిక = స్ఫటికమణివలె, విశ దం = శుభ్రమైన, వ్యోమజనకం-వ్యోమ = ఆకాశతత్త్వమునకు, జనకం = ఉత్పాదకమగు, (అనఁగా ఆజ్ఞాచక్రమందు ఆత్మతత్త్వమున్నట్లు చెప్పఁబడి నది. దానివలన నాకాశతత్త్వ ముపయించునునుట.) శివం=శివతత్త్వమును, శివస మానవ్యవసితాం-శివ=శివునితో, సమాన=తుల్యమగు, వ్యవసితాం=ప్రయత్న ముగల, దేవీమపి=దేవీతత్త్వమును, సేవే=పరిచరించెదను, యయోః=ఏశివాశి వులయొక్క, యాన్త్యాః=వెలుఁగుచున్న, శశికిరణసారూప్యసరణేః - శశికి రణ=చంద్రకాంతులయొక్క, సారూప్య=పోలికయొక్క, సరణేః =పరిపాటి గల, కాన్త్యాః=కాంతివలన, జగతీ=లోకము, విధూతాన్తర్ధ్వాన్తా-విధూత= పోకార్చఁబడిన, అన్తర్ధ్వాన్తా=అజ్ఞానముగలదై, చకోరీవ = వెన్నెలపులుఁగు వలె, విలసతి= ప్రకాశించుచున్నదో.

తా. తల్లీ,నీవిశుద్ధచక్రమందు స్ఫటికమణివలె నిర్మలమైన ఆకాశజన కమగు శివతత్త్వమును అట్టిదయగు దేవీతత్త్వమును సేవించెదను. వెలుఁగుచున్న

యేశివాశివులయొక్క వెన్నెలనుబోలుకాంతిచేత లోకమునశించిన యజ్ఞానముగలదై చకోరపక్షివలె నానందించుచున్నదో.

సముస్మీలత్సంవిత్కమలమకరన్దైకరసికం
భజే హంసద్వన్ద్వం కిమపి మహతాం మానసచరమ్,
యదాలాపాదష్టాదశగుణితవిద్యాపరిణతి
ర్యదాదత్తే దోషాద్గుణమఖిలమద్భ్యః పయ ఇవ. 38

టీ. హేభగవతి=ఓతల్లీ, సముస్మీలత్సంవిత్కమలమకరన్దైకరసికం - సముస్మీలత్=వికసించిన, సంవిత్=(అనాహత) జ్ఞానమను, కమల= తామర పూవునందలి, మకరన్ద = పూఁదేనెయందు, ఏకరసికం = ఒక్కటియై తవిలియున్న, మహతాం=యోగీశ్వరులయొక్క, మానసచరం=మనస్సనే మానస సరస్సుయందు మెలఁగెడు, కిమపి=ఇట్టిదని యూహింప నలవిగాని, హంసద్వన్ద్వం= హంసమిథునమును, (అనాహచక్రమందు అగ్నిజ్వాలారూపుఁడై శిఖినియనుశక్తితోఁగూడి దీపాంకురమువలె వెలుఁగువానిని), భజే=సేవింతును, యదాలాపాత్-యత్ = ఏ యంచకవయొక్క,ఆలాపాత్=కూయి వలన, అష్టాదశగుణితవిద్యాపరిణతిః - అష్టాదశగుణిత = పదునెనిమిదింట లెక్కగొనఁబడిన, విద్యా-చదువులయొక్క, పరిణతిః=పరిణామము (కలుగునో), యత్=ఏయంచజోడు, దోషాత్=దోషసమూహమువలన, అఖిలం= సమస్తమగు, గుణం=గుణమును, అద్భ్యః=నీటిలనుండి, పయఇవ = పాలను వలెనే, ఆదత్తే=గ్రహించుచున్నదో.

తా. తల్లీ, ఏ మిథునము పలికిన పలుకులన్నియు నష్టాదశవిద్యలుగా మారుచున్నవో ఏజంటదోషములనుండి గుణమును నీటినుండి పాలనువలె గ్రహించునో వికసించినజ్ఞానమనెడికమలమందలి మకరందములు గ్రోలి మైమఱచియున్న యోగులహృదయమను మానససరస్సున నున్న యనిర్వాచ్యమహిమగల శివశివాత్మకమనెడు హంసమిథునమును నే సేవింతును.

తవ స్వాధిష్ఠానే హుతవహమధిష్ఠాయ నిరతం
తమీడే సంవర్తం జనని మహతీం తాం చ సమయామ్,
యదాలోకే లోకాన్ దహతి మహసి క్రోధకలితే
దయార్ద్రా యా దృష్టిశ్శిశిరముపచారం రచయతి. 39

టీ. హేజనని=ఓతల్లీ, తవ=నీయొక్క, స్వాధిష్ఠానే=స్వాధిష్ఠానచక్రమందు, తంసవర్తంహుతవహం = ఆప్రళయాగ్నిని, అధిష్ఠాయ = ఆశ్రయించి, నిరతం=ఎల్లవేళలను, ఈడే=స్తుతించెదను, మహతీం=మహతియనఁబడు, తాం=ఆసంవర్తాగ్నిరూపమైన, సమయాం= సమయయనుకళను, ఈడే=స్తుతించెదను, మహసి=తేజోరూపమగు, క్రోధకలితే = రోషరూషితమయిన, యదాలోకే-యత్=ఏకళయొక్క, ఆలోకే=దృష్టి, లోకాన్ = జగములను, దహతిసతి=కాల్చుచుండఁగా, దయార్ద్రా = కృపచేఁ జెమ్మగిలిన, యా=ఏ, దృష్టిః=చూపు, శిశిరం=చల్లని, ఉపచారం=సేవను, రచయతి = కల్పించుచున్నదో.

తా. ఏశక్తియొక్క క్రోధయుతమగుచూపు లోకములను దహింపఁగా కరుణాకల్పితమై యాచూపే మఱల చల్లఁబఱచుచుండునో అనాహతచక్రగతమైన యగ్నినాశ్రయించిన ప్రళయానలజ్వాలారూపమైనయాశివశక్తిని సేవించెదను.

తటిత్వన్తం శక్త్యా తిమిరపరిపన్థిస్ఫురణయా
స్ఫురన్నానారత్నాభరణపరిణద్ధేన్ద్రధనుషమ్,
తవ శ్యామం మేఘం కమపి మణిపూరైకశరణం
నిషేవే వర్షన్తం హరమిహిరతప్తం త్రిభువనమ్. 40

టీ. హేభగవతి=ఓతల్లీ, తవ=నీయొక్క, మణిపూరైకశరణం- మణిపూర=మణిపూరచక్రమే, ఏక=ముఖ్యమైన, శరణం=నెలవుగాఁగల, (మణియనఁగా విల్లు దానిచేఁ బూరింపఁబడునదిమణిపూరము) తిమిరపరిపంథిస్ఫురణయా-తిమిర=మణిపూరమందలి చీఁకటికి, పరిపంథి=విరోధియగు, స్ఫురణ

యా=విలసనముగల, శక్త్యా=తటిద్రూపశక్తిచేత, తటిత్త్వన్తం=మెఱపులుగల, స్ఫురన్నానారత్నాభరణపరిణద్ధేన్ద్రధనుషమ్-స్ఫురత్=మెఱయుచున్న, నానారత్న=పలురత్నములచే నిర్మించఁబడిన,ఆభరణ=సొమ్ములచేత, పరిణద్ధ=కూర్చఁబడిన,ఇన్ద్రధనుషమ్=ఇంద్రచాపముగల, శ్యామమ్=నల్లనిమేఘమువలెనున్న, హరమిహిరతప్తమ్-హర=ఈశ్వరుఁడనే, మిహిర=సూర్యుని (ప్రళయానలము)చేత, తప్తమ్=క్రాఁచఁబడిన, త్రిభువనమ్=ముల్లోకములను, వర్షన్తమ్=తడుపుచున్న, కమ్=ఇట్టిదట్టిదనరాని. మేఘమ్ = మొయిలును, నిషేవే=సేవించెదను.

తా. తల్లీ, నీమణిపూరచక్రముననుండి యంధలిచీఁకటిని బాపఁగల విద్యుద్రూపశక్తితోఁగూడి, పలుదెఱఁగుల రత్నపుసొమ్ములచేఁ గల్పింపఁబడిన యింద్రధనుస్సు గలిగియున్న శివుఁడనే ప్రళయానలముచేఁ గాల్చఁబడినజగత్తును తడిపి చల్లఁబఱచుచున్న యనిర్వాచ్యమహిమగలవార్షుకమేఘమును (సదాశివుని) సేవించెదను.

తవాధారే మూలే సహ సమయయా లాస్యపరయా
నవాత్మానం మన్యే నవరసమహాతాణ్డవనటమ్,
ఉభాభ్యామేతాభ్యాముదయవిధిముద్దిశ్య దయయా
సనాథాభ్యాం జజ్ఞే జనకజననీమజ్జగదిదమ్. 41

టీ. హేభగవతి=ఓదేవీ, తవ=నీయొక్క, మూలేఆధారే=మూలాధారచక్రమందు, లాస్యపరయా=ఆడఁగోరికగల (స్త్రీనృత్యము లాస్యమనఁబడు), సమయయాసహ=సమయయనుకళతోఁ గూడ, నవరసమహాతాణ్డవనటమ్-నవ=తొమ్మిదగు, రస = శృంగారాదిరసములచేతనైన, తాణ్డవ=ఆటయందు, (పురుషనృత్తము తాండవమనఁబడు.) నటమ్=ఆటకాఁడగువానిని, నవాత్మానమ్=ఆనందభైరవునిఁగా, మన్యే=తలఁచెదను, ఉదయవిధిమ్=అభ్యుదయవ్యాపారమును, ఉద్దిశ్య=నిశ్చయించి, దయయా=కాలినలోకము నుజ్జీవింపఁజేయుకరుణచేత,సనాథాభ్యాం=ఒకటిగాఁగలసిన,ఏతాభ్యామ్=ఈయానందభైరవిభైరవులచేత, ఇదమ్=ఈ, జగత్=లోకము, జనకజననిమత్ = తల్లిదండ్రులుగలదిగా, జజ్ఞే=అయ్యెను.

తా. తల్లీ, నీమూలాధారచక్రమందు నృత్యవశగురాలగు సమయకళతోఁగూడి నవరసనృత్యమందు దవిలియున్నవానిని యానందభైరవునిగాఁ దలంచెదను. దయచేత కాలినలోకమును ప్రోదిసేయ నొకటిగాఁ గలసిన యీయానందభైరవీభైరవులచేత నీయెల్లలోకములు తల్లియుఁ దండ్రియుఁ గలవిగా నైనవి.

గతైర్మాణిక్యత్వం గగనమణిభిస్సాన్ద్రఘటితం
కిరీటం తే హైమం హిమగిరిసుతే కీర్తయతి యః,
స నీడేయచ్ఛాయాచ్ఛురణశబలం చన్ద్రశకలం
ధనుశ్శౌనాసీరం కిమితి ననిబధ్నాతి ధిషణామ్. 42

టీ. హే హిమగిరిసుతే=ఓపార్వతీ, మాణిక్యత్వం=తొమ్మిది మానికములగుటను, గతైః=పొందిన, గగనమణిభిః=సూర్యులచేత, సాన్ద్రఘటితం=చిక్కనగాఁగూర్చఁబడిన, హైమం=బంగారపుదైన, తే=నీయొక్క, కిరీటం=మకుటమును, యః=ఎవఁడు, కీర్తయతి=వర్ణించునో, సః=ఆకవిపుంగవుఁడు, నీడేయచ్ఛాయాచ్ఛురణశబలం-నీడేయ=కుదుళ్లయందు బిగింపఁబడిన నానారత్నములయొక్క, ఛాయా=కాంతులయొక్క, ఛురణ=ప్రసారముచేత, శబలమ్ = చిత్రవర్ణముగల, చన్ద్రశకలం=చంద్రఖండమును, శౌనాసీరం=ఇంద్రునిదగు, ధనురితి=విల్లని, ధిషణాం=ఊహను, కింననిబధ్నాతి=ఎందుకు చేయఁడు? చేయుననుట.

తా. తల్లీ, ద్వాదశాదిత్యులనెడుమణులచేత చిక్కనగాఁ జెక్కఁబడిన నీబంగారుఁగిరీటము నెవఁడు భావనచేసి వర్ణింపఁజూచునో వాఁడు గాఁడులు దీసికట్టఁబడిన రత్నకాంతులచే పలువన్నెలుగల నీయాదలనున్న చంద్రశకలమును జూచి యింద్రధనుస్సని భ్రమజెందఁడా? చెందుననుట.

ధునోతు ధ్వాన్తం నస్తులితదలితేన్దీవరవనం
ఘనస్నిగ్ధశ్లక్ష్ణం చికురనికురుంబం తవ శివే,
యదీయం సౌరభ్యం సహజముపలబ్ధుం సుమనసో
వసన్త్యస్మిన్మన్యే వలమథనవాటీవిటపినామ్. 43

టీ. హేశివే=ఓపార్వతీ, తులితదళితేన్దీవరవనమ్- తులిత=పోల్పఁబడిన, దళిత=వికసించిన, ఇన్దీవరవనమ్ = నల్లకలువలతోఁటగల, ఘనస్నిగ్ధశ్లక్ష్ణమ్- ఘన=చిక్కనైన, స్నిగ్ధ=మెఱుఁగైన, శ్లక్ష్ణమ్=మృదుల (సుకుమార) మైన, తవ=నీయొక్క, చికురనికురుమ్బమ్ = కేశకలాపము, నః = మాయొక్క, ధ్వాన్తమ్=మూలాజ్ఞానమును, ధునోతు=పోఁగొట్టుఁగాక. యదీయమ్=ఏకురులదగు, సహజమ్=స్వాభావికమగు, సౌరభ్యమ్=సువాసనను, ఉపలబ్ధుమ్=పొందుటకొఱకు, అస్మిన్=ఈకేశకలాపమందు, వలమథనవాటీవిటపినామ్- వలమథన=ఇంద్రునియొక్క, వాటీ = నందనోద్యానమందలి, విటపినామ్=కల్పవృక్షములయొక్క, సుమనసః=పూవులు, వసన్తి=ఉన్నవో, ఇతి=ఈలాగున, మన్యే=తలంచెదను. ఉత్ప్రేక్ష.

తా. తల్లీ, నల్లకలువలఁబోలి చిక్కనై మెఱుఁగై నునుపుగల నీకురుల కొప్పు మాయజ్ఞానమును భోఁగొట్టుఁగాక. నందనవనమందలి కల్పవృక్షకుసుమములు సైజమైన నీకురుల పరిమళమును బొందుటకై యెల్లపుడును ఏనీకేశములనాశ్రయించుచున్నవో (కల్పవృక్షపుష్పములచే నలకరింపఁబడినవనుట).

తనోతు క్షేమం న స్తవ వదనసౌన్దర్యలహరీ
పరీవాహస్రోతస్సరణిరివ సీమన్తసరణిః,
వహన్తీ సిన్దూరం ప్రబలకబరీభారతిమిర
ద్విషాం బృన్దైర్బన్దీకృతమివ నవీనార్కకిరణమ్. 44

టీ. హేభగవతి=ఓయమ్మా, తవ=నీయొక్క, వదనసౌన్దర్యలహరీపరీవాహస్రోతస్సరణిరివ-వదన=ముఖముయొక్క, సౌన్దర్య=అందముయొక్క, లహరీ=ప్రవాహముయొక్క, పరీవాహ=కలుఁజుయొక్క, స్రోతః = జాలుయొక్క, సరణిరివ=త్రోవవలెనున్న, సీమన్తసరణిః=పాపటత్రోవ, ప్రబలకబరీభారతిమిరద్విషామ్- ప్రబల=బలవంతులైన, కబరీభార=కేశపాశము (పాయలు) ల సమూహములనే, తిమిర=చీఁకటులనే, ద్విషామ్=వైరులయొక్క, బృన్దైః=పదువులచేత, బన్దీకృతమ్=చెఱఁబెట్టఁబడిన, నవీనార్కకిరణమివ-నవీన=లేఁతవాఁడగు, అర్క=సూర్యునియొక్క, కిరణమివ=అంశువువలెనున్న,

సిన్దూరమ్=చెందిరపుఁజూక్కను, వహన్తీ=ధరించుచున్నదై, నః=మాకు, క్షేమమ్=శుభమును, తనోతు=ప్రబలఁజేయుఁగాత.

తా. తల్లీ, కేశపాశములనే చీఁకటులచేఁ జెఱఁబెట్టఁబడిన బాలసూర్యకిరణమోయన కుంకుమబొట్టుఁదాల్చిన మొగమందలి యందముయొక్క జాలువలెనున్న నీపాపట మాకెల్ల శుభముల నొసఁగుఁగాక.

అరాళైస్స్వాభావ్యాదళికలభసశ్రీభిరలకైః
పరీతం తే వక్త్రం పరిహసతి పఙ్కేరుహరుచిమ్,
దరస్మేరే యస్మిన్ దశనరుచికిఞ్జల్కరుచిరే
సుగన్ధౌ మాద్యన్తి స్మరమథనచక్షుర్మధులిహః. 45

టీ. హేభగవతి=ఓతల్లీ, స్వాభావ్యాత్=సైజమువలననే, అరాళైః=వంకరలైన, అళికలభసశ్రీభిః-అళికలభ=లేఁటికొదమలకు, సశ్రీభిః=సమానకాంతులుగల, అలకైః=ముంగురులచేత, పరీతమ్=కప్పఁబడిన, తే=నీయొక్క, వక్త్రమ్=మొగము, పఙ్కేరుహరుచిమ్=కమలపుసొబగును, పరిహసతి=గేలిసేయుచున్నది. దరస్మేరే=చిఱునగవుగల, దశనరుచికిఞ్జల్కరుచిరే-దశనరుచి=పంటితుళుకులనే, కిఞ్జల్క=అకరువుల చేత, రుచిరే=అందమైన, సుగన్ధౌ=కమ్మనివాసనగల, యస్మిన్=ఏమొగమందు, స్మరమథనచక్షుర్మధులిహః-స్మరమథన=మన్మథునిజయించిన శివునియొక్క, చక్షుః=చూడ్కులనే, మధులిహః=తుమ్మెదలు, మాద్యన్తి=మోహపడుచున్నవో.

తా. తల్లీ, చిఱునగవుఁదొలఁకుచున్న దంతపుతళుకులనే కేసరములుగలపరిమళముగల దేనియందు మన్మథునిజయించినవాఁడైనను యీశ్వరుని చూడ్కులనుతుమ్మెదలు దవులుచున్నవో సైజముననే వంకరలైన కొదమతుమ్మెదలఁబోలుముంగురులచే నావరింపఁబడిన నీమొగము కమలముయొక్క యందమును పరిహసించెడిని. ఇది వింతగాదు.

లలాటం లావణ్యద్యుతివిమలమాభాతి తవ య
ద్ద్వితీయం తన్మన్యే మకుటఘటితం చన్ద్రశకలమ్,

విపర్యాసన్యాసాదుభయమపి సమ్భూయ చ మిథః
స్సుధాలేపస్యూతిః పరిణమతి రాకాహిమకరః. 46

టీ. హేభగవతి=ఓతల్లీ, తవ=నీయొక్క, లావణ్యద్యుతివిమలం-లావణ్య=నిగనిగలాడు కాంతియనే, ద్యుతి = వెన్నెలచేత, విమలమ్=నిర్మలమైన, యత్ లలాటమ్=ఏనొసలుగలదో, తత్=దానిని, మకుటఘటితమ్= కొదలఁదాల్పఁబడిన, ద్వితీయమ్=రెండవదగు, చన్ద్రశకలమ్ = జాబిల్లితునుకఁగా, మన్యే=ఊహించెదను. యత్=ఏకారణమువలన, ఉభయమపి = రెండును, విపర్యాసన్యాసాత్=తలక్రిందులుగా (నాలుగుకొమ్ములు గలియునట్లు) నుంచుటవలన, మిథః= ఒకటినొకటి, సమ్భూయచ=కలసికొని, సుధాలేపస్యూతిః = అమృతపుఁబూతఁగలిగిన, రాకాహిమకరః = పూర్ణిమాచంద్రుఁడుగా, పరిణమతి = మాఱుచున్నదో.

తా. తల్లీ, నిగారపుఁదళుకులచే నుండు మైననొసలు తలయందుఁ దాల్పఁబడినదానికంటె వేఱైనచంద్రుని రెండవతునకయనియే నానమ్మకము. కాదేని యీరెంటిని నాలుగుమూలలు కలియునట్లు సరిగా నదికినయెడల పండువెన్నెలతోనిండిన నిండుజాబిల్లికానేలని నొసలర్ధచంద్రునివంటిదనిభావము.

భ్రువౌ భుగ్నే కించిద్భువనభయభఙ్గవ్యసనిని
త్వదీయే నేత్రాభ్యాం మధుకరరుచిభ్యాం ధృతగుణమ్,
ధనుర్మన్యే సవ్యేతరకరగృహీతం రతిపతేః
ప్రకోష్ఠే ముష్టౌ చ స్థగయతి నిగూఢాన్తరముమే. 47

టీ. హేభువనభయభఙ్గవ్యసనిని = లోకముల కీడుబాప నాసగొనిన యోతల్లీ, త్వదీయే=నీవగు, కించిద్భుగ్నే = కొంచెముగావంగిన, భ్రువౌ = కనుబొమలను, మధుకరరుచిభ్యామ్ = తుమ్మెదలవంటి కాంతిగల, నేత్రాభ్యామ్=కనులచేత, ధృతగుణమ్-ధృత=కట్టఁబడిన, గుణమ్ = అల్లెత్రాడుగల, రతిపతేః=మన్మథునియొక్క, సవ్యేతరకరగృహీతమ్ = కుడిచేతఁ బట్టుకొఁబడిన (కుడిచేయి యనుటచే నెప్పుడు నొకచేతనే పూనఁబడినది యిది బాణప్ర

యోగముకొఱకు గాదని సూచన), ప్రకోష్ఠే = ముంజేయియు, ముష్టౌచ = పిడికిలియు, స్థగయతిసతి = కప్పుచుండఁగా, నిగూఢాన్తరమ్-నిగూఢ=కప్పఁబడిన, అన్తరమ్ = నడుముగల, ధనుః=వింటినిగా, మన్యే = తలఁచెదను.

తా. జగములకీడు బాపఁజూచు నోయమ్మా, కొంచెముగ-వంగిన నీకనుబొమలను, తుమ్మెదలబారులై చూడనొప్పు నీకనులే యల్లెత్రాడుగాఁగలదియు కుడిచేతఁ బట్టుకోఁబడినదియు పిడికిటను ముంజేతిచాటునను మాటువడిన మధ్యదేశముగల మన్మథుని దాఁపుడుధనుస్సుగా నెన్నెదను. (నాసికయు నొసలును ముంజేతితోను పిడికిలితోను బోల్పఁబడెను. బొమలు వింటితోఁ బోల్పఁబడియెను.)

అహస్సూతే సవ్యం తవ నయనమర్కాత్మకతయా
త్రియామాం వామం తే సృజతి రజనీనాయకతయా,
తృతీయా తే దృష్టిర్దరదళితహేమామ్బుజరుచి
స్సమాధత్తే సన్ధ్యాం దివసనిశయోరన్తరచరీమ్ 48

టీ. హేభగవతి=ఓపార్వతీ, తే=నీయొక్క, సవ్యం = ఎడమదగు, నయనం=కన్ను, అర్కాత్మకతయా = సూర్యరూపమగుటచేత, అహః = పగటిని, సూతే = కలిగించుచున్నది, వామం = ఎడమదగు, నయనం = కన్ను, రజనీనాయకతయా=చంద్రుఁడగుటచేత, త్రియామాం=రాత్రిని, సృజతి = కలిగించుచున్నది, దరదళితహేమామ్బుజరుచిః = కొంచెముగాఁ బూచినబంగారుకమలమువంటిదగు, తే = నీయొక్క, తృతీయా = మూఁడవదగు, దృష్టిః=కన్ను, దివసనిశయోః = దివారాత్రులయొక్క, అన్తరచరీం = నడిమిదగు; సంధ్యాం = ప్రాతస్సాయంరూపమగుసంధ్యను, సమాధత్తే = చక్కఁగాఁ జేయుచున్నది.

తా. తల్లీ, నీకుడికన్ను సూర్యుఁడుగనుక పగ లొనర్చుచున్నది నీయెడమకన్ను చంద్రుఁ డగుటచేత రాత్రిని జేయుచున్నది. అరవిడిన బంగారు తామరవలె నుండు నీఫాలముననుండు మూఁడవకన్ను (అగ్నినేత్రము) ప్రాతస్సాయసంధ్యలను జేయుచున్నది. ఇచ్చట రాత్రి పవలు సంధ్య యనువాని

చే పక్షమాసర్తుయుగకల్పాదిరూపకాలోత్పత్తిఃజెప్పుటచే దేవినేత్రములచేత సర్వకాలోత్పత్తి యగుటవలన, శక్తికి కాలబాధ్యత్వము లేదనుట.

విశాలా కల్యాణీ స్ఫుటరుచిరయోధ్యా కువలయైః
కృపాధారాధారా కిమపి మధురా భోగవతికా,
అవన్తీ దృష్టిస్తేబహునగరవిస్తారవిజయా
ధ్రువం తత్తన్నామవ్యవహరణయోగ్యా విజయతే. 49

టీ. హేభగవతి=ఓతల్లీ, తే=నీయొక్క, దృష్టిః=చూపు, విశాలా = విపులమై, కల్యాణీ=మంగళకరమై, స్ఫుటరుచిః = చక్కనికాంతిగలదై, అయోధ్యా = పోరనలవికానిదై, కువలయైః = కలువలచేత, కృపాధారాధారా = కరుణాప్రవాహనిలయమై, కిమపి మధురా =అవ్యక్త (చెప్పనలవి కాని) మధురమై, భోగవతికా=భోపలవిశాలముగలదై,అవంతీ=కాపాడునది యై, బహునగరవిస్తారవిజయా, బహు=అనేకములైన, నగర = పట్టణముల యొక్క, విస్తార=సమూహముయొక్క, విజయా=విజయముగలదై, ధ్రువం= నిజముగా, తత్తన్నామవ్యవహరణయోగ్యా - తత్తన్నామ = (విశాల, కల్యాణి, అయోధ్య, ధార, మధుర, భోగవతి, అవంతి, విజయ అను) నానగర నామములచే, వ్యవహరణ = వాడుటకు, యోగ్యా = తగినదై, విజయతే= వెలయుచున్నది. (విశాలమొదలు విజయవఱకు నెనిమిదినగరములు గలవు. అట్లే యెనిమిదివిధములదృష్టులుగలవు. వీనిలో విశాలాదృష్టి లోపల వికాసముగలది, కల్యాణీదృష్టి విస్మయముగలది, అయోధ్యాదృష్టి తెలుపుబడిన నల్లగ్రుడ్లుగలది, ధారాదృష్టి అలసమైనది, మధురాదృష్టి చంచలమైనది, భోగవతీదృష్టి మసృణమైనది, అవంతీదృష్టి ముగ్ధమైనది, విజాయాదృష్టిచెంతలంజేరిన నల్లగ్రుడ్లుగలది, ఆకేకరలను నివి యందఱు వనితలకుం దుల్యములే. దేవియందివి క్రమముగా సంక్షోభ, ణాకర్షణ, ద్రావ, జోన్మాదన, వశ్యోచ్చాటన, విద్వేషణ, మారణక్రియలను జేయును. దేవి యెచ్చటనుండి విజయను నాకేకరదృష్టిచే శత్రువుల సమయించెనో యది విజయాపట్టము.

ఎచ్చటనిలిచి యంతర్వికాసముగలవిశాలాదృష్టిచే జనసంక్షోభమును గావించెనో యది విశాలానగరి. ఇట్లే మిగిలినది యూహింపఁదగును.

తా. తల్లీ, నీచూపు విపులమై కల్యాణియై, దుర్జయమై, దయారసపూరితమై, అవ్యక్తమధురమై, లోపలవెడదయై, రక్షకమై, విజయకరమై వెలయుట చేత నాయాపుణ్యనగరముల పేళ్లచేఁ బిలువఁదగినదియై యొప్పుచుండును.

కవీనాం సన్దర్భ స్తబకమకరన్దైకరసికం
కటాక్షవ్యాక్షేపభ్రమరకలభౌ కర్ణయుగళమ్,
అముఞ్చన్తౌ దృష్ట్వా తవ నవరసాస్వాదతరళౌ
అసూయాసంసర్గాదళికనయనం కిఞ్చిదరుణమ్. ౫౦

టీ. హేభగవతి=ఓతల్లీ, కవీనామ్=కవులయొక్క, సందర్భస్తబకమకరందైకరసికం-సందర్భ=కావ్యరచనలనే, స్తబక = పూగుత్తులయందలి మకరంద=పూఁదేనెయందు, ఏకరసికమ్=ఒకతీరుగాఁ దవిలియున్న కర్ణయుగళమ్=శ్రోత్రద్వయమును, అముఞ్చన్తౌ = విడువకనంటియున్నవియు నవరసాస్వాదతరళౌ-నవ = తొమ్మిదగు, రస=శృంగారాదిరసములయొక్క: ఆస్వాద=గ్రోలుటయందు, తరళౌ = ఆసక్తములైన, కటాక్షవ్యాక్షేపభ్రమరకలభౌ-కటాక్ష = క్రేగంటిచూపులనే, వ్యాక్షేప=వ్యాజముతోనున్న భ్రమరకలభౌ = తుమ్మెదకొదములను, దృష్ట్వా=చూచి, అసూయాసంసర్గాత్-అసూయా=ఈర్ష్యయొక్క సంసర్గాత్=సంబంధమువలన, అళికనయనమ్ = ఫాలనేత్రము, కించిత్=కొంచెము, అరుణమ్ = ఎఱ్ఱవారినది.

తా. తల్లీ, కవుల కావ్యరసములఁగ్రోలు కర్ణయుగళితోఁ జెలిమిచేసి వానియందలి నవరసములను గ్రోలుటయందు తనివిదీరకయున్న నీకటాక్షవ్యాజముతోనున్న తుమ్మెదజంటను జూచి నీఫాలనేత్రము అసూయచే కొంచె మెఱ్ఱబారియున్నది. కను లాకర్ణాంతము వ్యాపించి నల్లనై తుమ్మెదలవలె పొదలుచున్నవని తా.

శివే శృఙ్గారార్ద్రా తదితరజనే కుత్సనపరా
సరోషా గఙ్గాయాం గిరిశనయనే విస్మయవతీ,

హారాహిభ్యో భీతా సరసిరుహసౌభాగ్యజయినీ
సఖీషు స్మేరా తే మయి జనని దృష్టిస్సకరుణా. 51

టీ. హే జనని=ఓతల్లీ, తే=నీయొక్క. దృష్టిః=చూపు, శివే=భర్తయగుసదాశివునియందు, శృఙ్గారార్ద్రా-శృఙ్గార=శృంగారరసముచేత. ఆర్ద్రా=తడిసినది, తదితరజనే=ఆశివునికంటె వేఱైన ప్రాకృతజనమందు, కుత్సనపరా=ఏవగింపుగలది, (సపత్న్యాం=సవతియగు,) గఙ్గాయాం=గంగయందు, సరోషా=రోషముతోఁగూడినది, గిరిశనయనే-గిరిశ=శివునియొక్క, నయనే=ఫాలనేత్రమందు, విస్మయవతీ=ఆశ్చర్యముగలది, హారాహిభ్యః-హార = శివునియొక్క, అహిభ్యః=సొమ్ములగు పాములవలన, భీతా=భయమొందినది, సరసిరుహసౌభాగ్యజయినీ - సరసిరుహ=కమలముయొక్క, సౌభాగ్య=సౌందర్యమును, జయినీ=జయించునది, సఖీషు=చెలులయందు, స్మేరా=వికాసముగలది, మయి=నాయందు, సకరుణా=దయతోఁగూడినది.

తా. తల్లీ, నీచూపు శివునియందు శృంగారముగలదై, ఇతరజనముయెడ బీభత్సముగలదై, గంగయందు రోషము (రౌద్రరసము) గలదై, శివునిఫాలనేత్రమందు అద్భుతరసముగలదై, శివుని యొడలి సర్పములయందు భయానకరసముగలదై, ఎఱ్ఱనికాంతిగలిగి కమలశోభను జయించునదియై (వీరరసముగలదై), చెలికత్తియలయందు హాస్యరసముగలదై, నాయందు కరుణారసముగలదై, యిట్లు సర్వరసాత్మకమై వెలయుచుండును.

గతే కర్ణాభ్యర్ణం గరుత ఇవ పక్ష్మాణి దధతీ
పురాం భేత్తుశ్చిత్తప్రశమరసవిద్రావణఫలే,
ఇమే నేత్రే గోత్రాధరపతికులోత్తంసకలికే
తవాకర్ణాకృష్టస్మరశరవిలాసం కలయతః. 52

టీ. హే గోత్రాధరపతికులోత్తంసకలికే = కొండలకురాజగు హిమవంతునివంశమునకు శిరోభూషణమగు మొగ్గయగు నోదేవీ, తవ=నీయొక్క, ఇమే=ఈ నాహృదయమందుఁ బొడకట్టుచున్న, నేత్రే=కనులు, కర్ణాభ్యర్ణం=

చెవులచెంతను, గతే = పొందినవై, గరుతఇవ=ఈఁకలవలె, పక్ష్మాణి=ఱెప్పవెండ్రుకలను, దధతీ=ధరించుచున్నవై, పురాంభేత్తుః=త్రిపురనాశకుఁడైన యీశ్వరునియొక్క, చిత్తప్రశమరసవిద్రావణఫలే-చిత్త=మనస్సునందలి, ప్రశమరస=శాంతరసముయొక్క, విద్రావణ=దీల్చి నాశమొందించుటయే, ఫలే=ప్రయోజనముగాఁగలవై, (ఇనుపములుకులుగలవనిధ్వని) ఆకర్ణాకృష్టస్మరశరవిలాసమ్-ఆకర్ణ=చెవికొనలవఱకు, ఆకృష్ట=లాగఁబడిన, స్మరశర=మదనబాణములయొక్క, విలాసమ్=సొబగును, కలయతః=అనుకరించుచున్నవి.

తా. వలిమలకూఁతురగు నోదేవీ, నాహృదయమునఁదోఁచు నీయీక్షణలు చెవికొనలనుబొంది ఈకెలవలె ఱెప్పవెండ్రుకలనుదాల్చి, శివునిశాంతమును బాడొనర్చి శృంగారమును మొలిపించినవై చెవికొనలదనుక లాగఁబడిన బాణములసొరు ననుకరించుచున్నవి.

విభక్తత్రైవర్ణ్యం వ్యతికలితలీలాఞ్జనతయా
విభాతి త్వన్నేత్రత్రితయమిదమీశానదయితే,
పునస్స్రష్టుం దేవాన్ ద్రుహిణహరిరుద్రానుపరతాన్
రజస్సత్త్వం బిభ్రత్తమ ఇతి గుణానాం త్రయమివ. 53

టీ. హే ఈశానదయితే = శివుని ప్రియురాలగు ఓదేవీ, ఇదం=ఈ, త్వన్నేత్రత్రితయం=త్వత్ = నీయొక్క, నేత్ర=కనులయొక్క, త్రితయం = తిగ, వ్యతికలితలీలాఞ్జనతయా-వ్యతికలిత = పెట్టఁబడిన, లీలా=సొగసుకొఱకైన, అఞ్జనతయా=కాటుకగలదగుటచేత, విభక్తత్రైవర్ణ్యం-విభక్త=వేఱుచేయఁబడిన, త్రైవర్ణ్యం=(తెలుపు,నలుపు,ఎఱుపు) మూఁడురంగులుగలిగినదై, ఉపరతాన్ = అస్తమయందు లీనులైన, దేవాన్=క్రీడించు స్వభావముగల, ద్రుహిణహరిరుద్రాన్=బ్రహ్మవిష్ణుమహేశ్వరులను, పునః=మఱల, స్రష్టుం=సృజించుటకొఱకు, రజఃసత్త్వంతమఇతి = రజస్సు,సత్త్వము, తమస్సు అనెడు, గుణానాం=గుణములయొక్క, త్రయం=మూఁటిని, బిభ్రదివ=భరించుచున్నదివలె, విభాతి=మెఱయుచున్నది.

తా. శివుని పట్టపురాణివగునోతల్లీ, ఈనీమూఁడుకనులు కాటుకబెట్టఁబడినవి గనుక వేఱుగా నగపడు తెలుపు నలుపు ఎఱుపు రంగుగలిగి మహాప్రళయమందు పరమాత్మయందు లీనులైన బ్రహ్మవిష్ణురుద్రులను తిరిగి పుట్టించుటకొఱకు ధరింపఁబడిన సత్వరజస్తమోగుణములా యనునట్లు ప్రకాశించుచున్నవి.

అవ. దీనినే మఱల నుత్ప్రేక్షించుచున్నాఁడు —

పవిత్రీకర్తుం నః పశుపతిపరాధీనహృదయే
దయామిత్రైర్నేత్రైరరుణధవళశ్యామరుచిభిః,
నదశ్శోణో గఙ్గా తపనతనయేతి ధ్రువమయం
త్రయాణాం తీర్థానాముపనయసి సమ్భేదమనఘమ్ 54

టీ. హేపశుపతిపరాధీనహృదయే = సదాశివలగ్నహృదయముగలయోతల్లీ, దయామిత్రైః = దయతోఁగూడిన, అరుణధవళశ్యామరుచిభిః = ఎఱ్ఱని తెల్లని నల్లనికాంతులుగల, నేత్రైః=కనులచే, శోణఃనదః=ఎఱ్ఱనిశోణనదియు, గఙ్గా=తెల్లనిభాగీరథియు, తపనతనయా=నల్లనియమునయు, ఇతి=ఈలాగున, త్రయాణామ్=మూఁడగు, తీర్థానామ్=తీర్థములయొక్క, అనఘమ్=పాపహరమైన, సమ్భేదమ్ = సంగమమును, నః = మమ్ము, పవిత్రీకర్తుమ్=పునీతులఁజేయుటకొఱకు, ఉపనయసి=తెచ్చుచున్నావు, ధ్రువమ్=నిజము.

తా. శివాసక్తచిత్తయగు నోతల్లీ, దయామయములై ఎఱుపు తెలుపు నలుపురంగులు గల కనులతో పాపాత్ములగు మమ్ము పావనముజేయుటకొఱకు శోణ గంగ యమున యను మూఁడునదులయొక్క పుణ్యమగు సంగమమును తెచ్చెదవు. ఇది నిజము.

నిమేషోన్మేషాభ్యాం ప్రళయముదయం యాతి జగతీ
తవేత్యాహుస్సన్తో ధరణిధరరాజన్యతనయే,
త్వదున్మేషాజ్జాతం జగదిదమశేషం ప్రళయతః
పరిత్రాతుం శఙ్కే పరిహృతనిమేషాస్తవ దృశః. 55

టీ. హే ధరణిధరరాజన్యతనయే=ఓ పార్వతీ, తవ=నీయొక్క, నిమేషోన్మేషాభ్యామ్=కనులు మూయుటచేతను తెఱచుటచేతను, జగతీ = లోకము, ప్రళయమ్=నాశమును, ఉదయమ్=మఱల పుట్టుకను, యాతి=పొందుచున్నది. ఇతి=ఈలాగున, సంతః=యోగులు (దృష్టిసృష్టివాదులగు శ్రీశంకరులు), ఆహుః=చెప్పుదురు. త్వదున్మేషాత్=నీకనులు తెఱచుటవలననే, జాతమ్=పుట్టిన, ఇదమ్=ఈ, అశేషమ్=సర్వమగు, జగత్=లోకమును, ప్రళయతః = ప్రళయమువలన, పరిత్రాతుమ్=రక్షించుటకొఱకు, తవ=నీయొక్క, దృశః=చూపులు, పరిహృతనిమేషాః-పరిహృత=చాలింపఁబడిన, నిమేషాః=ఱెప్పవాల్పులుగలవి, ఇతి=అని, శఙ్కే=తలఁచెదను.

తా. గట్టుఱేనికూఁతురగు తల్లీ, నీవు కనులుమూయుట తెఱచుటవలన లోకములకు సంహారోత్పత్తులు గలుగునని పెద్దలనియెదరు. నీవు కనులు తెఱచుటవలన పుట్టిన యీయెల్లప్రపంచమును ప్రళయమున నశింపకుండఁగాపాడుటకై నీ వెప్పుడు కనులు తెఱచియుందువు. దేవతాసామాన్యమైన యనిమేషత నిట్లుత్ప్రేక్షించిరి.

తవాపర్ణే కర్ణేజపనయనపైశున్యచకితా
నిలీయన్తే తోయే నియతమనిమేషాశ్శఫరికాః,
ఇయం చ శ్రీర్బద్ధచ్ఛదపుటకవాటం కువలయం
జహాతి ప్రత్యూషే నిశి చ విఘటయ్య ప్రవిశతి. 56

టీ. హే అపర్ణే=ఓ దేవీ (పర్ణభక్షణముకులేక తపమొనర్చినది), తవ=నీయొక్క, కర్ణేజపనయనపైశున్యచకితాః-కర్ణేజప=చెవులచెంతనున్న (కొండెమునుజెప్పు స్వభావముగల), నయన=కనులచేతనైన, పైశున్య=గుట్టుబయలు పఱచుటవలన, చకితాః=భయమొందినవై, అనిమేషాః=ఱెప్పపాటులులేని, శఫరికాః=చేఁపలు, తోయే=నీటియందు, నిలీయన్తే=దాఁగుచున్నవి, నియతమ్=నిజము. కించ=మఱియు, ఇయం చ శ్రీః = ఈయగపడు నీనేత్రలక్ష్మి, బద్ధచ్ఛదపుటకవాటమ్-బద్ధ=మూయఁబడిన, ఛద=దళములయొక్క, పుట=పొరటలనే, కవాటం=తలుపుగలిగిన, కువలయం = కలువను, ప్రత్యూషే=

ప్రాతః కాలమున, జహాతి = విడుచుచున్నది. నిశిచ=రాత్రియందు, విఘట య్య=తెఱచి, ప్రవిశతి = లోపలఁజేరుచున్నది. (పగలు దేవికనులయందు రాత్రి కలువయందు లక్ష్మి వసించును, రేఁపలున్నగనవి లక్ష్మికి చదురులు గావుగనుక నేత్రసామ్యమునకుఁ దగవు.)

తా. తల్లీ, చెవులవఱకు నల్లుకొని యనిమేషతగల నీకనులు తనగుట్టు బయలుచేయునని జడిసి రేఁపలు నీళ్లలోదాఁగినవి (దేవీ నేత్రములయందలి యనిమేషత తమకడనుండుటచే దొంగతనముఁబెట్టునేమో యని భయము) నీనేత్రలక్ష్మి రాత్రియంతయు కలువయందుండి యుదయముననే దానిని దళములతో మూసివచ్చి పగలంతయు నీకన్నులలోనుండి మఱల రాత్రి దళముల తలుపుదెఱచికొని కలువలోఁ జేరుచున్నది. ఇఁక నీనేత్రములకీడగు వస్తువే లేదని తా.

దృశా ద్రాఘీయస్యా దరదళితనీలోత్పలరుచా
దవీయాంసం దీనం స్నపయ కృపయా మామపి శివే,
అనేనాయం ధన్యో భవతి న చ తే హానిరియతా
వనేవా హర్మ్యేవా సమకరనిపాతో హిమకరః. 57

టీ. హేశివే=ఓతల్లీ, ద్రాఘీయస్యా=మిగులనిడుపగు, దరదళితనీలో త్పలరుచా-దర=కొంచెము, దళిత=పూఁచిన, నీలోత్పల=నల్లకలువయొక్క, రుచా=కాంతివంటికాంతిగల, దృశా=చూపుచేత, దవీయాంసమ్ = దూరమున నున్న, దీనమ్=నిరుపేదయగు, మామపి = నన్నును, కృపయా=దయతోడ, స్నపయ=తడుపుము, అనేన = ఈమాత్రముచేత, అయమ్=వీఁడు (నేను), ధన్యః=కృతార్థుఁడు, భవతి=అగును. ఇయతా=ఇంతమాత్రముచేతనే, తే= నీకు, హానిః=ముప్పు, నచ=లేదు. హిమకరః = చంద్రుఁడు, వనేవా=అడవి యందైనను, హర్మ్యేవా=మేడయందైనను, సమకరనిపాతః-సమ = తుల్య మగు, కర=వెలుఁగులయొక్క, నిపాతః=ప్రసారముగలవాఁడుగదా.

తా. తల్లీ, దీర్ఘమయి అరవిడినకలువవలె నందమైన నీచల్లనిచూపుచే దూరమునఁబడియున్న నన్నొకసారి దయచేసిచూడుము. ఈమాత్రముకృపఁ జూపిన నేధన్యుఁడనగుదును. ఇంతతో నీకేమియుబాధలేదు. చంద్రుఁ డడవి

నైనను ఊరనైనను ఒక్కతీరుననే వెన్నెలలఁ గాయుచుండునుగదా. దీని వలన నాతనికేమైన ముప్పుగలదా లేదు.

అరాళం తే పాలీయుగళమగరాజన్యతనయే
న కేషామాధత్తే కుసుమశరకోదణ్డకుతుకమ్,
తిరశ్చీనో యత్ర శ్రవణపథముల్లఙ్ఘ్య విలస
న్నపాఙ్గవ్యాసఙ్గో దిశతి శరసన్ధానధిషణామ్. 58

టీ. హే అగరాజన్యతనయే = ఓ పార్వతీ, అరాళమ్=వంకరయైన, తే=నీయొక్క, పాళీయుగళమ్ - పాళీ = చెవితమ్మెలయొక్క, యుగళమ్= జంట, కుసుమశరకోదణ్డకుతుకం - కుసుమశర=మన్మథునియొక్క, కోదం డ = ధనుస్సుయందలి, కుతుకం = సౌభాగ్యమును, కేషాం = ఎవరికి, నాధత్తే=తోఁపఁజేయదు. యత్ర = ఏ పాళీయుగమందు, తిరశ్చీనః=అడ్డము గాఁ దిరిగిన, తవ=నీయొక్క, అపాఙ్గవ్యాసఙ్గః-అపాఙ్గ=కనుగొనలయొక్క, వ్యాసఙ్గః=ప్రచారము, శ్రవణపథం = చెవిత్రోవను, ఉల్లఙ్ఘ్య = దాఁటి, విలసన్ =మెఱయుచున్నదై, శరసన్ధానధిషణాం-శర = బాణములయొక్క, సన్ధాన = బారుచేయుటయందలి, ధిషణాం = ఊహను, కరోతి = కలి గించుచున్నది.

తా. తల్లీ, వంకరలైన చెవితమ్మెలనుజూచి యందు నీనేత్రములు అడ్డ మయి చెవులనుగూడ దాఁటిపోవుచుండుటచే వాని నందఱును బాణములని తలఁచి, నీచెవితమ్మెలను పూవిలుకానివిండ్లని భ్రమయుదురు.

స్ఫురద్గణ్డాభోగప్రతిఫలితతాటఙ్కయుగళం
చతుశ్చక్రం మన్యే తవ ముఖమిదం మన్మథరథమ్,
యమారుహ్య ద్రుహ్యత్యవనిరథమర్కేన్దుచరణం
మహావీరో మారః ప్రమథపతయే సజ్జితవతే. 59

టీ. హేభగవతి=ఓదేవీ, స్ఫురద్గణ్డాభోగప్రతిఫలితతాటఙ్కయుగ ళం - స్ఫురత్ = నిగనిగమెఱయుచున్న, గణ్డ=చెక్కిళ్లయొక్క, ఆభోగ=

విశాలదేశములయందు, ప్రతిఫలిత = ప్రతిబింబించిన, తాటఙ్క=కర్ణపూరములయొక్క, యుగళం=జంటగల, ఇదం=ఈ, తవ=నీయొక్క, ముఖం=మొగమును, చతుశ్చక్రం=నాలుగుగాండ్లుగల, మన్మథరథం=మదనుని తేరునుగా, మన్యే = తలచెదను. మారిః=మన్మథుఁడు, యం=ఏరథమును, ఆరుహ్య=ఎక్కి, మహావీరస్సన్=గొప్పవిలుకాఁడై, అర్కేన్దుచరణం-అర్కేన్దు=సూర్యచంద్రులే, చరణం = గాండ్లుగాఁగల, అవనిరథం = భూమియనురథమును, సజ్జితవతే=పూన్చికొనియున్న, ప్రమథపతయే=ప్రమథగణములకు ప్రభువగు (గొప్పసైన్యముగల) ఈశ్వరునికొఱకు, ద్రుహ్యతి = చెట్టఁజేయుచున్నాఁడు.

తా. తల్లీ, నీ మెఱుఁగుచెక్కిళులయందు ప్రతిఫలించి నాలుగుగాఁ దోఁచుచున్న రెండుకమ్మలుగల యీనీముఖమునుజూచి యిదినాలుగుగాండ్లుగల మన్మథుని తేరుగాఁ దలంచెదను. దేని నెక్కి మన్మథుఁడు సూర్యచంద్రులుగాండ్లుగాఁగల భూమియను రథమునెక్కి గొప్పప్రమథసైన్యమును వెంటఁదీసికొనివచ్చిన యీశ్వరునితో నళుకులేక ప్రతిఘటించుచున్నాఁడో.

సరస్వత్యాస్సూక్తీరమృతలహరీకౌశలహరీః
పిబన్త్యాశ్శర్వాణి శ్రవణచుళుకాభ్యామవిరళమ్,
చమత్కారశ్లాఘాచలితశిరసః కుణ్డలగణో
ఝణత్కారైస్తారైః ప్రతివచనమాచష్ట ఇవ తే. 60

టీ. హేశర్వాణి=ఓదేవీ, అమృతలహరీకౌశలహరీః-అమృత=అమృతముయొక్క, లహరీ=ప్రవాహపుపొర్లికలయొక్క, కౌశల=సొంపును,హరీః=హరించుచున్న, తే=నీయొక్క, సూక్తీః = తేనెపలుకులను, శ్రవణచుళుకాభ్యాం-శ్రవణ=చెవులనే, చుళుకాభ్యాం = పుడిసిళ్ళచేత, అవిరళం=తెఱపిలేకుండఁగా, పిబన్త్యాః=జుఱ్ఱుచున్న, చమత్కారశ్లాఘాచలితశిరసః-చమత్కార=పాటయందలి యందమును. శ్లాఘా=మెచ్చుకొనుటయందు,చలిత=ఊఁగించఁబడిన, శిరసః=తలగలిగిన, సరస్వత్యాః = సరస్వతీదేవియొక్క, కుణ్డలగణః-కుణ్డల=కర్ణపూరములయొక్క, గణః = సమూహము, తారైః=

గొప్పవగు. ఝుణత్కృతైః=ఝుణంఝుణధ్వనులచేత, ప్రతివచనం = మాఱు మాటలను, ఆచష్ట ఇవ=చెప్పుచున్నట్లు లున్నది.

తా. తల్లీ, తేనెలొలుకు నీజిలిబిలిపాటలను వినుచున్న సరస్వతియొక్క తలయూఁపులయందలి కమ్మల ఝుణంఝుణ యనుమ్రోఁత ఆమె నీపలుకులను ప్రశంసించురీతిని దోఁపఁజేయుచున్నది.

అసౌ నాసావంశ స్తుహినగిరివంశధ్వజపటే
త్వదీయో నేదీయః ఫలతు ఫలమస్మాకముచితమ్,
వహత్యన్తర్ముక్తాశ్శిశిరకరనిశ్వాసగళితా
స్సమృద్ధ్యా యస్తాసాం బహిరపి స ముక్తామణిధరః. 61

టీ. హేతుహినగిరివంశధ్వజపటే = హిమవంతునివంశమునకుఁ గీర్తిని దెచ్చు జండావలెనైనయోదేవీ, త్వదీయః=నీదగు, అసౌ=ఈ, నాసావంశః= నాసికయనువెదురు. అస్మాకం = మాకు. నేదీయః = సమీపించినదై, ఫలం= ఇష్టలాభమును, ఉచితం=తగినట్లుగా, ఫలతు=ఫలించుగాక, సః = ఆనాసా వేణువు,అంతః = లోపల, శిశిరకరనిశ్వాసగళితాః - శిశిరకరనిశ్వాస = ఎడమదగుచంద్రనాడియందలి యూర్పువలన, గళితాః=జాఱిన, ముక్తాః= ముత్తియములను, వహతి=భరించుచున్నది. యః=ఏనాసాదండము, తాసాం =ఆముత్యములయొక్క, సమృద్ధ్యా=పరిపూర్తిచే, బహిరపి=వెలుపలనుగూడ, ముక్తామణిధరః=ముత్యమునుదాల్చినదో.

తా. హిమవంతునికులమును బ్రకాశింపఁజేయనుదయించినయోయమ్మా, నీనాసావేణువు సన్నిహితమై మాకిష్టఫలమునిచ్చుగాక. అదిలోపలముత్తెముల ను దాల్చునుగదా.అట్లు లోపల ముత్యములనుదాల్చును గనుకనే వెలుపలను గూడ వామనాసాగ్రమందు చంద్రనాడీరూపమైన వామనాసికయందలి యూర్పుచే జాఱివచ్చిన ముత్యమును ధరించుచున్నది యని తా.

ప్రకృత్యారక్తాయా స్తవ సుదతి దన్తచ్ఛదరుచేః
ప్రవక్ష్యే సాదృశ్యం జనయతు ఫలం విద్రుమలతా,

న బిమ్బం తద్బింబప్రతిఫలనరాగాదరుణితం
తులామధ్యారోఢుం కథమివ న లజ్జేత కలయా. 62

టీ. హేసుదతి=చక్కనిపలువరుసగలయో దేవీ, ప్రకృత్యారక్తాయాః-ప్రకృతి=స్వభావముచేతనే, ఆరక్తాయాః = అంతటఎఱ్ఱనైన, తవ=నీయొక్క, దన్తచ్ఛదరుచేః-దన్తచ్ఛద=పెదవులయొక్క, రుచేః=కాన్తికి, సాదృశ్యం=పోలికను, వక్ష్యే=చెప్పెదను. విద్రుమలతా=పవడపుఁదీఁగె, ఫలం=పండును, జనయతు=కాచుఁగాక, బిమ్బంపునః=దొండపండైతే, తద్బిమ్బప్రతిఫలనరాగాత్-తత్=ఆపెదవులయొక్క, బిమ్బ=ఆకారముయొక్క, ప్రతిఫలన=ప్రతిబింబించుటచేతనైన, రాగాత్=ఎఱుపువలన, అరుణితం=ఎఱ్ఱగాఁజేయఁబడినదై, కలయాః=పదునాఱవపాలుచేనైనను, తులాం = సామ్యమును, అధ్యారోఢుం=పొందుటకొఱకు, కథం=ఎట్లు, నలజ్జేత = సిగ్గుపడకుండేని.

తా. తల్లీ, నీస్వభావరక్తమైన పెదవికి పోలికను జెప్పెదను. దానికి సామ్యముగావలెననిన పవడపుఁదీఁగె పండుబండెనేని యది తగునుగాని మఱియేదియుఁజాలదు. వట్టిపగడముఁజాలదు. దానిపండు కావలె, అదియైనచో మిగుల యెఱ్ఱగానుండును. అంతయెఱ్ఱగానుండవుగాన నీఁకయేతీఁగల పండులును తగవు. ఇకఁ దొండపండన్ననో పెదవులరూపము ప్రతిఫలించినందున నెఱ్ఱగాఁ గానుపించును. కాదేని దానిని బింబ (ప్రతిఫలించినరూప) మన నేల అందువలన నది పదునాఱవపాలును బోలఁజాలదు.

స్మితజ్యోత్స్నాజాలం తవ వదనచన్ద్రస్య పిబతాం
చకోరాణామాసీదతిరసతయా చఞ్చుజడిమా,
అతస్తే శీతాంశోరమృతలహరీమామ్లరుచయః
పిబన్తి స్వచ్ఛన్దం నిశి నిశి భృశం కాఞ్జికధియా. 63

టీ. హేభగవతి=ఓపార్వతీ, తవ=నీయొక్క, వదనచన్ద్రస్య=మోమను జాబిల్లియొక్క, స్మితజ్యోత్స్నాజాలం-స్మిత=చిఱునగవనెడు, జ్యోత్స్నా=

వెన్నెలలయొక్క, జాలం = బృందమును, పిబతాం=త్రాగుచున్న, చకోరా ణాం=వెన్నెలపులుఁగులకు, అతిరసతయా=ఎక్కువ మధురమగుటచే, చఞ్చు జడిమా-చఞ్చు=ముక్కులయందు, జడిమా=అరుచి, ఆసీత్=కలిగెను. అతః= ఇందువలన, తే=ఆపిట్టలు, అమ్లరుచయః=పుల్లనిరుచిగల,శీతాంశోః=చంద్రు నియొక్క, అమృతలహరీం=అమృతప్రవాహమును, కాంజికధియా=పులికడు గనుతలంపుతో, స్వచ్ఛన్దం=ఇచ్ఛకొలఁది, నిశినిశి = ప్రతిరాత్రియందును, జ్యోత్స్నాసు = వెన్నెలలయందు, భృశం = తనివారఁగా, పిబన్తి=త్రాగు చున్నవి.

తా. తల్లీ, చకోరపక్షులు నీముఖచంద్రుని యందలి చిఱునగవులనెడి వెన్నెలలనుద్రావి యవి యతిమధురమగుటచే నోరు చవిచెడ నింతకంటె పుల్ల నైన చంద్రునివెన్నెలను పుల్లని కడుగునీళ్లనుభ్రమచే ప్రతిరాత్రియందును కడుపారఁ ద్రావి వెగటును బాపుకొనుచున్నవి.

అవిశ్రాన్తం పత్యుర్గుణగణకథామ్రేడనజపా
జపాపుష్పచ్ఛాయా తవ జనని జిహ్వా జయతి సా,
యదగ్రాసీనాయాః స్ఫటికదృషదచ్ఛచ్ఛవిమయీ
సరస్వత్యా మూర్తిః పరిణమతి మాణిక్యవపుషా. 64

టీ. హేజనని=ఓయమ్మా, జపాపుష్పచ్ఛాయా-జపాపుష్ప = దాసన పూవుయొక్క, ఛాయా=రంగువంటి రంగుగల, తవ=నీయొక్క, సా=ఆ, జిహ్వా=నాలుక, అవిశ్రాన్తం=తెఱిపిలేనట్లు, పత్యుః=భర్తయగు నీశ్వరుని యొక్క, గుణగణకథామ్రేడనజపా-గుణ=త్రిపురములఁ గాల్చుట మున్నగు గుణములయొక్క, గణ = సమూహములయొక్క, కథా = గాథలయొక్క, ఆమ్రేడన=పలుమాఱువర్ణించుటయే, జపా=జపముగాఁగలదై, జయతి=అన్ని టికి మిన్నయైయున్నది, యదగ్రాసీనాయాః=ఏనాలుక యెదురఁగూర్చున్న, సరస్వత్యాః=పలుకుఁజెలియొక్క, స్ఫటికదృషదచ్ఛచ్ఛవిమయీ = స్ఫటికము వలె తెల్లనికాంతిగల, మూర్తిః=ఆకారము, మాణిక్యవపుషా-మాణిక్య=పద్మ రాగముయొక్క, వపుషా=రూపములో, పరిణమతి=మాఱుచున్నదో.

తా. తల్లీ, నీ యానాలుక జపాపుష్పమువలె నెఱ్ఱనిదై యెల్లపుడు భర్తగుణములను బొగడుచు వెలయుచున్నది. నీనాలుకముందరఁ గూర్చున్న సరస్వతి తెల్లనిమే నెఱ్ఱనై పోవుచున్నదో, తా నెఱ్ఱగానుండుటగాక దగ్గఱనున్నవానినిఁగూడ నెఱ్ఱబఱచునంతటి యెఱుపుగలదని తా.

రణే జిత్వా దైత్యానపహృతశిరస్త్రైః కవచిభి
ర్నివృత్తైశ్చండాంశత్రిపురహరనిర్మాల్యవిముఖైః,
విశాఖేన్ద్రోపేన్ద్రైశ్శశివిశదకర్పూరశకలా
విలీయన్తే మాతస్తవ వదనతాంబూలకబళాః. 65

టీ. హేమాతః=ఓతల్లీ, రణే=యుద్ధమందు, దైత్యాన్ = రక్కసులను, జిత్వా=జయించి, అపహృతశిరస్త్రైః-అపహృత=మొక్కటకై తీయఁబడిన, శిరస్త్రైః=పాగాలుగలిగిన, కవచిభిః=జీరాలుగలిగిన, నివృత్తైః=యుద్ధమునుండిమరలిన, చండాంశత్రిపురహరనిర్మాల్యవిముఖైః-చండాంశ=చండేశ్వరునిభాగమగు, త్రిపురహర=శివునియొక్క, నిర్మాల్య=పూజించి పరిహరించిన వస్తువులయందు, విముఖైః=పరాఙ్ముఖులైన, విశాఖేన్ద్రోపేన్ద్రైః=కుమారస్వామి ఇంద్రుఁడు విష్ణువు వీరలచేత, శశివిశదకర్పూరశకలాః-శశి = చంద్రునివలె, విశద=తెల్లనైన, కర్పూర=కప్పురముయొక్క, శకలాః=ముక్కలుగలిగిన, తవ=నీయొక్క, వదనతాంబూలకబళాః-వదన = ముఖమందలి, తాంబూల=విడెయముయొక్క, కబళాః=పిడచలు, విలీయన్తే=నమసిపోవుచున్నవి.

తా. తల్లీ, కలన నసురులఁ గెల్చివచ్చి పాగాలు వీడఁదీసి నీకుమ్రొక్కుచున్న కవచధరులైన చండేశ్వరునిచే ననుభవింపఁదగినశివనిర్మాల్యమునొల్లనికుమార విష్ణుదేవేంద్రులచేత, తెల్లనికర్పూరపు తునుకలచేఁ గూడిన నీ సగము నమలిన విడెయములు ఖర్చుచేయఁబడుచున్నవో, అనఁగా దేవియనుగ్రహముచే విజయమును గాంచి వచ్చినవీరల కవి తా నిచ్చునని తా.

విపఞ్చ్యా గాయన్తీ వివిధమపదానం పశుపతే
స్త్వయారబ్ధే వక్తుం చలితశిరసా సాధువచనే,
త్వదీయైర్మాధుర్యై రపలపితతన్త్రీకలరవాం
నిజాం వీణాం వాణీ నిచుళయతి చోళేన నిభృతమ్. 66

టీ. హేభగవతి = ఓపార్వతీ, వాణీ = సరస్వతీదేవి. పశుపతేః = ఈశ్వరునియొక్క, వివిధం=పలువిధములుగల, అపదానం=త్రిపురవిజయము మొదలగు పూర్వచరితములను, విపఞ్చ్యా=వీణచేత, గాయన్తీ=పాడుచున్నదై, చలితశిరసా-చలిత = ఆనందముచే నూఁచఁబడిన, శిరసా=ఔదలగల, త్వయా=నీచేత, సాధువచనే=ప్రశంసావాక్యము, వక్తుం=పలుకుటకొఱకు, ఆరబ్ధేసతి=మొదలిడఁబడుచుండఁగా, త్వదీయైః = నీవాక్కులయందుగల, మాధుర్యైః=మధురగుణములచేత, అపలపితతన్త్రీకలరవా-అపలపిత=పరిహసింపఁబడిన, తన్త్రీ=వీణతీఁగెలయొక్క, కలరవా=అవ్యక్త మధురశబ్దములు గల, నిజాం=తనదగు, వీణాం=వీణను, చోళేన = గవిసెనచేత, నిభృతం = గూఢముగా, నిచుళయతి=కప్పుచున్నది.

తా. తల్లీ, సరస్వతీదేవి వీణ శ్రుతిజేసి నీయెదుట యీశ్వరునిచరితము లఁబాడుచుండి నీవు వాని కలరి శిరఃకంపముఁజేయుచు ప్రశంసావచనముల ననఁబోవుచుండఁగానే నీవాఙ్మాధుర్యముచేఁ దిరస్కరింపఁబడిన వీణాధ్వని గలదై తనవీణకు గవిసెనను దొడుగుచున్నది.

కరాగ్రేణ స్పృష్టం తుహినగిరిణా వత్సలతయా
గిరీశేనోదస్తం ముహురధరపానాకులతయా,
కరగ్రాహ్యం శమ్భోర్ముఖముకురవృన్తం గిరిసుతే
కథంకారం బ్రూమస్తవ చుబుకమౌపమ్యరహితమ్. 67

టీ. హేగిరిసుతే=ఓపార్వతీ, వత్సలతయా=పుత్రీప్రేమగలవాఁడగుట చేత, తుహినగిరిణా=మంచుకొండచేత, కరాగ్రేణ-కర=చేతియొక్క, అగ్రేణ=కొనచేత, స్పృష్టం=పుణుకఁబడినదియు, అధరపానాకులతయా - అధర

షాన=అధరోష్ఠము నొక్కుటయందు, ఆకులతయా = తడఁబడినవాఁడగుట చే, గిరీశేన=శివుని చేత, ముహుః=మాటిమాటికి, ఉదస్తం = పైకెత్తఁబడినది యు, శమ్భోః=శివునకు, కరగ్రాహ్యం = చేతఁబట్టుకోఁదగిన, ముఖముకుర వృన్తం-ముఖ=ముఖమను, ముకుర=అద్దముయొక్క, వృన్తం=పిడియగు, ఔపమ్యరహితం=తులలేని, తవ=నీయొక్క, చుబుకం=గడ్డము, కథంకారం= ఎట్లు, బ్రూమః = వర్ణింపఁగలము.

తా. తల్లీ, వాత్సల్యముచే నీతండ్రిచేఁ బుణుకఁబడినదియు నధరపానమునఁ దడబాటుగల నీప్రియునిచేత మాటికి నెత్తఁబడినదియు, నీముఖదర్పణమును జూచుకొనుటయం దీశ్వరునికి నద్దపుఁబిడిగానైన యీడులేని నీగడ్డమును దేనితోఁబోల్చి వర్ణింతుము. దానికీడైనవస్తువే లోకమున లేదు.

భుజాశ్లేషాన్నిత్యం పురదమయితుః కణ్టకవతీ
తవ గ్రీవా ధత్తే ముఖకమలనాళశ్రియమియమ్,
స్వతశ్శ్వేతా కాలాగరుబహుళజమ్బాలమలినా
మృణాళీలాలిత్యం వహతి యదధో హారలతికా. 68

టీ. హేభగవతి=ఓదేవీ, పురదమయితుః = ఈశ్వరునియొక్క, భుజాశ్లేషాత్-భుజ = బాహువులచేతనైన, ఆశ్లేషాత్ = కౌఁగిలింతవలన, నిత్యం=ఎల్లపుడును, కణ్టకవతీ = గగుర్పాటుగల, తవ=నీయొక్క, ఇయం= ఈ, గ్రీవా=మెడ, ముఖకమలనాళశ్రియమ్-ముఖ=ముఖమనెడు, కమల = కమలముయొక్క, నాళ=కాఁడయొక్క, శ్రియమ్ = సొబగును, ధత్తే=తాల్చుచున్నది, యత్=ఏకారణమువలన, అధః=దానిక్రింద, స్వతః=స్వభావముననే, శ్వేతా = తెల్లనైనదియు, కాలాగరుబహుళజమ్బాలమలినా-కాలాగరు=కృష్ణాగరువనే, బహుళ=విస్తారమైన, జమ్బాల=బురదచేత, మలినా = మాసిన, హారలతికా=తీఁగవంటిహారము, మృణాళీలాలిత్యమ్-మృణాళీ=తామరతీఁగయొక్క, లాలిత్యమ్=అందమును, వహతి = భరించుచున్నదో.

తా. తల్లీ! శివుని కౌఁగిలింతలచే గగుర్పాటునొందిన నీ మెడ ముఖమను తామరపూవుయొక్క కాఁడవలెనున్నది. యెందువలన దానిక్రింద

తెల్లనై కృష్ణాగరువను బురదచే మాసినకంఠహారము తామరతూఁడుయొక్క సొంపును పొందియున్నదో.

గళే రేఖాస్తిస్రో గతిగమకగీతైకనిపుణే
వివాహవ్యానద్ధప్రగుణగుణసఙ్ఖ్యాప్రతిభువః,
విరాజన్తే నానావిధమధురరాగాకరభువాం
త్రయాణాం గ్రామాణాం స్థితినియమసీమాన ఇవ తే. 69

టీ. గతిగమకగీతైకనిపుణే-గతి=సంగీతగతియొక్క, గమక = మార్గదేశిగమకములయొక్క, గీత=పాటయందు, ఏకనిపుణే=ముఖ్యరసికురాలగునోతల్లీ, వివాహవ్యానద్ధప్రగుణగుణసఙ్ఖ్యాప్రతిభువః-వివాహ = పెండ్లియందు, వ్యానద్ధ=(మంగళసూత్రమునుగట్టినవెనుక దానివెంబడి) చక్కఁగాఁ గట్టఁబడిన, ప్రగుణ=చాలపేటలచేఁ బేనఁబడిన, గుణ = మూఁడుదారముల యొక్క, సఙ్ఖ్యా=లెక్కకు, ప్రతిభువః=జ్ఞాపకములైన, తే=నీయొక్క, గళే=మెడయందలి, రేఖాః=(మూఁడు) మడతలు, నానావిధమధురరాగాకరభువామ్-నానావిధ=పలుదెఱఁగులగు, మధుర = మనోహరములైన, రాగ= రాగములయొక్క, ఆకర=గనుల(మేళకర్తల)కు, భువామ్ = నిలయములగు, త్రయాణాం=మూఁడగు, గ్రామాణాం = షడ్జమధ్యమ గాంధారగ్రామముల యొక్క,స్థితినియమసీమానఇవ-స్థితి=ఉనికియొక్క,నియమ=కదలకుండుటకై చేయఁబడిన, సీమానఇవ=హద్దులవలె, విరాజన్తే = ప్రకాశించుచున్నవి.

తా. సంగీతరసజ్ఞురాలగు తల్లీ, పెండ్లిలో మంగళసూత్రమువెంబడి, కట్టఁబడిన మూఁడుదారములయొక్క గుఱుతులా యనునట్లున్ననీ మెడయందలిమూఁడుమడతలు, నీమెడనుండివెడలుచున్న సర్వరాగములకు హేతువులైన షడ్జమధ్యమగాంధారగ్రామములు ఒకటితోనొకటి కలియకుండఁజేయఁబడిన హద్దులా యనునట్లున్నవి. (వివాహకాలమందు మంగళసూత్రముఁ గట్టినపిదప వధువుయొక్క యెడమచేతియం దొకపేటగలసూత్రమును, మెడయందు మూఁడుపేటలుగల సూత్రమునుగట్టుట గృహ్యకారసమ్మతమై కొన్నిదేశములయందు జరుగుచున్నది.)

మృణాలీమృద్వీనాం తవ భుజలతానాం చతసృణాం
చతుర్భిస్సౌన్దర్యం సరసిజభవస్తౌతి వదనైః,
నఖేభ్యస్సన్త్రస్యన్ ప్రథమమథనాదంధకరిపో
శ్చతుర్ణాం శీర్షాణాం సమమభయహస్తార్పణధియా. 70

టీ. హేభగవతి=ఓదేవీ, సరసిజభవః=బ్రహ్మ, ప్రథమమథనాత్=పూర్వము తలనుగోయుటవలన, అంధకరిపోః=శివునియొక్క, నఖేభ్యః = గోళ్లవలన, సంత్రస్యన్=భయమొందినవాఁడై, చతుర్ణాం = నాలుగగు, శీర్షాణాం=తలలకు, సమం=ఒక్కమాఱే, అభయహస్తార్పణధియా=అభయహస్తములనిచ్చునను తలఁపుచేత, చతుర్భిః=నాలుగు, వదనైః=నోరులచేత, మృణాలీమృద్వీనామ్-మృణాళీ=తామరకాఁడలవలె, మృద్వీనాం=సుకుమారములైన, చతసృణాం=నాలుగగు, తవ = నీయొక్క, భుజలతానాం = తీఁగెలవంటి బాహువులయొక్క, సౌన్దర్యం=సొబగును, స్తౌతి=పొగడుచున్నాఁడు.

తా. తల్లీ, బ్రహ్మదేవుఁడు పూర్వము తలద్రెంచిన శివునిగోళ్లకు భయపడి తననాలుగుతలలకు నొక్కమాఱే యభయమును గోరఁదలఁచి నాలుగు మోములచేతను, నీబాహువులయందమును వర్ణించుచున్నాఁడు.

నఖానాముద్యోతైర్నవనలినరాగం విహసతాం
కరాణాం తే కాన్తిం కథయ కథయామః కథముమే,
కయాచిద్వా సామ్యం భజతు కలయా హన్త కమలం
యది క్రీడల్లక్ష్మీచరణతలలాక్షారసచణమ్. 71

టీ. హేఉమే=ఓపార్వతీ, నఖానాం=గోళ్లయొక్క, ఉద్యోతైః = వెలుఁగులచేత, నవనళినరాగమ్-నవ=అప్పుడువుపూఁచిన, నళిన = కమలముల యొక్క, రాగం=రంగును, విహసతాం=గేలిసేయుచున్న, తే=నీయొక్క, కరాణాం=చేతులయొక్క, కాన్తిం=శోభను, కథం=ఎట్లు, కథయామః=వర్ణింతుము, కథయ=చెప్పుము. కమలం=తామరపూవు, కయాచిద్వా కలయా=ఏలే

శము చేతనైనను, సామ్యం=పోలికను, భజతు=పొందునా, హన్త=అయ్యో, క్రీడల్లక్ష్మీచరణతలలాక్షారసచణమ్-క్రీడత్=విహరించుచున్న, లక్ష్మీ=లక్ష్మీదేవియొక్క, చరణతల=పాదములయందలి, లాక్షారస=లత్తుకతోడ, చణం = కూడిన దేని, సామ్యం=పోలికను, భజతి = పొందునేమోగదా.

తా. తల్లీ, గోళ్లరంగులచేత అప్పుడువిచ్చిన కమలమును సైతము తిరస్కరించుచున్న నీచేతులను అయ్యో! కమల మేపాలుచేతనైనఁ బోలునా, పోలదు. అక్కడ మెలఁగెడులక్ష్మియొక్క కాళ్లయందలిలత్తుక కొంత దగిలేనేని యప్పుడు కొంతసాటియగునేమో చెప్పఁజాలము.

సమం దేవి స్కన్దద్విపవదనపీతం స్తనయుగం
తవేదం నః ఖేదం హరతు సతతం ప్రస్నుతముఖమ్,
యదాలోక్యాశఙ్కాకులితహృదయో హాసజనకః
స్వకుమ్భౌ హేరమ్బః పరిమృశతి హస్తేన ఝడితి 72

టీ. హే దేవి=ఆటలయందు ప్రీతిగల యోయమ్మా, సమం=ఒక్కమాఱుగా, స్కన్దద్విపవదనపీతం-స్కన్ద = కుమారస్వామిచేతను, ద్విపవదన = విఘ్నేశ్వరునిచేతను, పీతం=కుడువఁబడిన, తవ=నీయొక్క, ఇదం = ఈ, స్తనయుగం=కుచద్వంద్వము, సతతం=ఎల్లప్పుడును, నః = మాయొక్క, ఖేదం==దుఃఖమును, హరతు=సమయించుఁగాక, ప్రస్నుతముఖం-ప్రస్నుత = పాలుకారుచున్న, ముఖం=ముక్కు (చూచుకము) లుగల, యత్=ఏపాలిండ్లజతను, ఆలోక్య=చూచి, హేరమ్బః=విఘ్నేశ్వరుఁడు, ఆశఙ్కాకులితహృదయః-ఆశఙ్కా=(తమయన్న తనకుంభములను తీసికొన్నదేమోయను) బెదురుచేత, ఆకులిత=కలఁతపడిన, హృదయః = చిత్తముగలవాఁడై, హాసజనకః = నవ్వునుగలిగించువాఁడై, హస్తేన=చేతితో, ఝటితి=వేగముగా, స్వకుమ్భౌ=తనకుంభస్థలములను, పరిమృశతి=తడవుకొనుచున్నాఁడో.

తా. తల్లీ! కుమారస్వామిచేతను, విఘ్నేశ్వరునిచేతను ఒక్కమాటే త్రాగఁబడుచున్న నీకుచద్వయము మాకష్టముల నణఁచి మేలునిచ్చుగాక,

ముక్కుల పాలుగారుచున్న యేచంటిజంటనుజూచి విఘ్నేశ్వరుఁడు చిన్న తనమువలననైన యవివేకముచే నవి తనకుంభములనుకొని తమయమ్మ వాని నపహరించెనేమోయని తలంచి తనకుంభము లున్నవో లేవో యని చేతులచేఁ దడవికొని ముద్దుఁజూపుచుఁ దల్లిదండ్రులగు మిమ్ము నవ్వించునో.

అమూ తే వక్షోజావమృతరసమాణిక్యకుతుపౌ
న సన్దేహస్పన్దో నగపతిపతాకే మనసి నః,
పిబన్తౌ తౌ యస్మాదవిదితవధూసఙ్గరసికౌ
కుమారావద్యాపి ద్విరదవదనక్రౌఞ్చదళనౌ. 73

టీ. హేనగపతిపతాకే=హిమవంతునివిజయధ్వజమగు తల్లీ, అమూ = ఈయగపడుచున్న, తే=నీయొక్క, వక్షోజౌ=చనులు, అమృతరసమాణిక్య కుతుపౌ-అమృతరస=అమృతముచేనిండిన, మాణిక్యకుతుపౌ = కెంపులచేఁ జేయఁబడినసిద్దెలు, నః=మాయొక్క, మనసి=చిత్తమున, సన్దేహస్పన్దః=సంశ యలేశమున్ను, న=లేదు, యస్మాత్=ఏకారణమువలన, తౌ=ఆ స్తనములను, పిబన్తౌ=త్రాగిన, ద్విరదవదనక్రౌఞ్చదళనౌ = విఘ్నేశ్వరకుమారస్వాములు, అవిదితవధూసఙ్గరసికౌ-అవిదిత = తెలియని, వధూసఙ్గ = తరుణులకూటమి యందలి, రసికౌ=రుచిగలవారై, అద్యాపి = ఇప్పటికిని, కుమారౌ=బాలు రుగా నుందురో.

తా. తల్లీ! నీయీ స్తనములు కెంపులతోఁ జేయఁబడిన యమృతపు గుండిగలే, ఇందు మాకేసందియముకులేదు. కావున్న వీనియందలి స్తన్యమును గ్రోలిన విఘ్నేశ్వరుఁడును కుమారస్వామియు ఇప్పటికిని బాలురై వధూసంగ మును గోరకుందురా!

వహత్యమ్బ స్తమ్బేరమదనుజకుమ్భప్రకృతిభిః
సమారబ్ధాం ముక్తామణిభిరమలాం హారలతికామ్,
కుచాభోగో బిమ్బాధరరుచిభిరన్తశ్శబలితాం
ప్రతాపవ్యామిశ్రాం పురదమయితుః కీర్తిమివ తే. 74

టీ. హేఅమ్బ=ఓయమ్మా, తే=నీయొక్క, కుచాభోగః-కుచ = స్తనములయొక్క, ఆభోగః = విస్తారము, స్తమ్బేరమదనుజకుమ్భప్రకృతిభిః - స్తమ్బేరమదనుజ = గజాసురునియొక్క, కుమ్భ=కుంభములే, ప్రకృతిభిః = పుట్టుకగాఁగల, ముక్తామణిభిః=ముత్యములచేత, సమారబ్ధాం = కూర్పఁబడినదియు, అమలాం=త్రాసాదిమణిదోషములు లేక విమలమైనదియు, బిమ్బాధరరుచిభిః-బిమ్బాధర=దొండపండువంటియధరముయొక్క,రుచిభిః = రంగులచేత, అన్తః = లోపల, శబలితాం = చిత్రవర్ణముగలదిగాఁజేయఁబడిన, హారలతికాం=తీఁగెవంటి హారమును, పురదమయితుః = ఈశ్వరునియొక్క, ప్రతాపవ్యామిశ్రాం = పరాక్రమముతోఁగూడిన, కీర్తిమివ = కీర్తినివలె, వహతి = తాల్చుచున్నది.

తా. అమ్మా, గజాసురుని కుమ్భములయందలి ముత్యములచేఁ గూర్చఁబడిన నీమెడయందలి తెల్లనిహారము నీయధరకాంతులచే లోపలనెఱ్ఱవాఱినదై ఎఱ్ఱని ప్రతాపముతోఁగలసినయీశ్వరుని తెల్లనికీర్తివలె నున్నది.

తవ స్తన్యం మన్యే ధరణిధరకన్యే హృదయతః
పయఃపారావారం పరివహతి సారస్వతమివ,
దయావత్యా దత్తం ద్రవిడశిశు రాస్వాద్య తవ య
త్కవీనాం ప్రౌఢానామజని కమనీయః కవయితా. 75

టీ. హేధరణిధరకన్యే = హిమవంతునిపట్టియగు నోదేవీ, అహం = నేను, తవ=నీయొక్క, స్తన్యమ్=చనుఁబాలను, హృదయతః = హృదయమువలనఁబుట్టిన, పయఃపారావారమ్ = పాలకడలి, సారస్వతమివ=వాఙ్మయవిలాసమువలె, పరివహతి=మాఱిపారుచున్నది, ఇతి=అని, మన్యే=తలఁచెదను. యత్=ఏకారణమువలన, దయావత్యా=ప్రేమగలనీచేత, దత్తం = ఈయఁబడిన, తవ=నీయొక్క, స్తన్యం= స్తన్యమును, ఆస్వాద్య = త్రావి, ద్రవిడశిశుః = ఆఱవకుఱ్ఱఁడు (శ్రీశంకరులు), ప్రౌఢానాం = గడుసరులగు, కవీనామ్=కవులనడుమ, కమనీయః=సర్వజగన్మోహనుఁడైన, కవయితా=కవిగా, అజని = ఆయెనో.

తా. తల్లీ, నీచనుఁబాలను చూచి నేను నీహృదయమందలి పాల కడలిపైకి కావ్యనాటకాదిరూపమై ప్రవహించుచున్న వాఙ్మయమునుగా నెన్నెదను. కాదేని నీవిచ్చిన చనుఁబాలను ద్రావి యీయఱపబాలుఁడు గడుసుకవులందఱిలో నొకరంజకుఁడగు మహాకవి గానేల?

హరక్రోధజ్వాలావళిభిరవలీఢేన వపుషా
గభీరే తే నాభీసరసి కృతసఙ్గో మనసిజః,
సముత్తస్థౌ తస్మాదచలతనయే ధూమలతికా
జనస్తాం జానీతే జనని తవ రోమావళిరితి. 76

టీ. హే అచలతనయే=ఓ పార్వతీ, మనసిజః=మన్మథుఁడు, హరక్రోధజ్వాలావళిభిః - హర = రుద్రునియొక్క, క్రోధ = కోపాగ్నియొక్క, జ్వాలా=మంటలయొక్క, ఆవళిభిః=పంక్తులచేత, అవలీఢేన = చుట్టఁబడిన, వపుషా = మేనితోడ, గభీరే=లోఁతగు, తే=నీయొక్క, నాభీసరసి = బొడ్డు మడువున, కృతసఙ్గః-కృత = చేయఁబడిన, సఙ్గః = వసతిగలవాఁడాయెను. తస్మాత్ = ఆ కాలుచున్న మన్మథునిశరీరమునుండి, ధూమలతికా=పొగతీఁగె, సముత్తస్థౌ=లేచెను. హే జనని=ఓయమ్మా, జనః=లోకము, తామ్ = ఆపొగ జాలును, తవ = నీయొక్క, రోమావళిరితి=నూఁగారని, జానీతే = తెలియుచున్నది.

తా. తల్లీ, హరునికోపాగ్నిచే యొడలుమండి మదనుఁడు ప్రాణముల గాచుకోఁదలఁచి లోఁతైన నీబొడ్డుమడువులో మునికి యొడలుదాఁచికొనెను. వానియొడలినుండి వెడలినయీపొగనే పామరజనము నీనూఁగారని చెప్పుచున్నది.

యదేతత్కాళిన్దీతనుతరతరఙ్గాకృతి శివే
కృశే మధ్యే కిఞ్చిత్తవ జనని యద్భాతి సుధియాం,
విమర్దాదన్యోన్యం కుచకలశయో రన్తరగతం
తనూభూతం వ్యోమ ప్రవిశదివ నాభిం కుహరిణీమ్. 77

టీ. హేజననిశివే=ఓయమ్మపార్వతీ, తవ=నీయొక్క, కృశే = సన్నగిలిన, మధ్యే=నడుమునందు, యదేతత్=ఏయీ, కాళిన్దీతనుతరతరఙ్గాకృతి-కాళిన్దీ=యమునానదియొక్క, తనుతర=మిగులచిన్నదగు,తరఙ్గ=అలయొక్క, ఆకృతి=రూపమువంటిరూపముగల, యత్=ఏ, కించిత్=రోమాళియనునొక చిన్నవస్తువు, సుధియాం=విమర్శించిచూచువారలకు, భాతి = కనుపట్టుచున్నదో, కుచకలశయోః=బిందెలవంటి స్తనములయొక్క, అన్తరగతం = మధ్యనున్న,వ్యోమ=ఆకాశము, అన్యోన్యం=ఒకటితోనొకటి, విమర్దాత్=ఒఱియుటవలన, తనూభూతం=సన్ననైనదై, కుహరిణీం=గుహగల, నాభిం=బొడ్డును, ప్రవిశ దివ=దూరినదానివలె, ఆభాతి=తోచుచున్నది.

తా. అమ్మా, యమునాతరంగమువలె నల్లనై సన్ననైన నీనడుమునందగపడుఆరచు నీసూక్ష్మవస్తు వేద్దియని యోజింపఁగా నీస్తనమధ్యమున్నయాకాశము (ఎడము)ఆరెండును కాలక్రమముచే నొకటినొకటియొఱయుచుండఁగాఁ దన కచటచోటుచాలక లక్కవలె క్రిందికిజాఱి గుహవలెనున్న బొడ్డులోదూరిన యాకసమా యనునట్లున్నది. ఆకసమునకు నొకరూపము గలిగి నల్లనైయుండుట లోకవిదితము.

స్థిరో గఙ్గావర్తః స్తనముకుళరోమావళిలతా
కళావాలం కుణ్డం కుసుమశరతేజోహుతభుజః,
రతేర్లీలాగారం కిమపి తవ నాభిర్గిరిసుతే
బిలద్వారం సిద్ధేర్గిరిశనయనానాం విజయతే. 78

టీ. హేగిరిసుతే = ఓపార్వతీ, తవ = నీయొక్క, నాభిః = బొడ్డు, స్థిరః=చలనమునొందని, గఙ్గావర్తః-గఙ్గా=గంగానదియొక్క, ఆవర్తః = నీటిసుడి, స్తనముకుళరోమావళిలతాకళావాలం-స్తన=పాలిండ్లనే, ముకుళ = పూమొగ్గలకాధారమైన, రోమావళిలతా = రోమరాజియను తీఁగెయొక్క, కళా=రేఖకు, ఆవాలం = పాదు, కుసుమశరతేజోహుతభుజః-కుసుమశర = మన్మథునియొక్క, తేజః=ప్రకాశమనెడు, హుతభుజః = అగ్నికి, కుణ్డం =

హోమగుండము, రతేః=రతీదేవికి, లీలాగారం=విహారగృహము, గిరిశనయనానాం-గిరిశ=ఈశ్వరునియొక్క, నయనానాం=కనులయొక్క, సిద్ధేః=సిద్ధికి, గుహాద్వారమ్=గుహాముఖము, కిమపి=ఏమనివర్ణించుటకు వీలుగానిదై, విజయతే=మెన్ను మీఱుచున్నది,

తా. తల్లీ, నీబొడ్డు కదలనిగంగసుడి, స్తనముల నే పూమొగ్గలకునాధారమైన రోమరాజి యనుతీఁగెకుపాదు, మదనాగ్నికి గుండము, రతికి విలాసగృహము, ఈశ్వరుని నేత్రములసిద్ధికి గుహ, ఏమనివర్ణించుటకు నలవిగాదు.

నిసర్గక్షీణస్య స్తనతటభరేణ క్లమజుషో
నమన్మూర్తేర్నారీతిలక శనకై స్త్రుట్యత ఇవ
చిరం తే మధ్యస్య త్రుటితతటినీతీరతరుణా
సమావస్థాస్థేమ్నో భవతు కుశలం శైలతనయే. 79

టీ. నారీతిలక=స్త్రీరత్నమ, హేశైలతనయే = ఓపార్వతీ, నిసర్గక్షీణస్య-నిసర్గ=స్వభావము చేత నే, క్షీణస్య=కృశించినదియు, స్తనతటభరేణ-స్తనతట=కుచదేశముయొక్క, భరేణ=వ్రేఁగుచేత, క్లమజుషః=బడలినదియు,నమన్మూర్తేః-నమత్=వంగిన, మూర్తేః = ఆకారముగలదియు, శనకైః=మెల్లగా, త్రుట్యతఇవ=తెగుచున్నదో యనునట్లున్నదియు, త్రుటితతటినీతీరతరుణా-త్రుటిత=ఒడ్డువిఱిగిన, తటినీ=ఏఱుయొక్క, తీర=దరియందలి, తరుణా=చెట్టుతోడ, సమానస్థాస్థేమ్నః-సమా=తుల్యమైన, అవస్థా=ఉనికియందు,స్థేమ్నః=నిలకడగల, తే=నీయొక్క, మధ్యస్య=నడుమునకు, చిరమ్=కలకాలము, కుశలమ్=క్షేమము, భవతు=అగుగాక.

తా. తల్లీ,స్వభావమున నేకృశించినదియు, స్తనభారముచేసడలినదియు వంగినదియు, మెల్లగాఁదెగిపోవుచున్నట్లున్నదియు, తెగినయేటిగట్టుననున్న చెట్టువలె నూఁగుచున్న నీనడుమునకు కలకాలము శుభమగుగాక.

కుచౌ సద్యస్స్విద్యత్తటఘటితకూర్పాసభిదురౌ
కషన్తౌ దోర్మూలే కనకకలశాభౌ కలయతః,

తవ త్రాతుం భఙ్గాదలమితి వలగ్నం తనుభువా
త్రిధా నద్ధం దేవి త్రివళీ లవలీవల్లిభిరివ. 80

టీ. హే దేవి=ఓపార్వతీ, సద్యః=ఎప్పటికప్పుడే, స్విద్యత్తటఘటిత కూర్పాసభిదురౌ-స్విద్యత్=(అనుక్షణము ఈశ్వరుని ధ్యానించుటచేతఁ)జెమర్చిన, తట=ప్రక్కలయందు, ఘటిత = తొడగఁబడిన, కూర్పాస=రవికెను, భిదురౌ=పిగుల్చుచున్నవియు, దోర్మూలే=చంకలను, కషన్తౌ=ఒఱయుచున్న, కనకకలశాభౌ=బంగారుకుండలవంటి, కుచౌ=స్తనములను, కలయతః=నిర్మించుచున్న, తనుభువా=మన్మథునిచేత,(ఇట్టి మనోహరస్తనములను సృజించుటకుఁ ముసలివాఁడును అరసికుఁడుగనుక బ్రహ్మకు శక్తిచాలదు) భఙ్గాత్=అపాయమువలన, త్రాతుం=కాపాడుటకొఱకు, అలమితి=చాలునని, తవ=నీయొక్క, వలగ్నం=నడుము, త్రివళిలవలీవల్లిభిః-త్రివళీ=మూఁడు ముడుతలనే, లవలీవల్లిభిః=ఒకదినుసు తెల్లనితీఁగలచేత, త్రిధా=మూఁడు పేటలుగా, నద్ధమివ=కట్టఁబడినదో యనునట్లున్నది.

తా. తల్లీ, తేపకుఁ జెంతలయందుఁజెమర్చిరవికను బిగుల్చుచున్నవియు బాహుమూలములనొఱయుచున్నవియునగుబంగారుకుండలవంటి నీ స్తనములను నిర్మించుమన్మథునిచేత ఈ స్తనములబరువునకునడుము పాయమొందకుండుటకై, తెల్లనితీఁగలతో మూఁడుకట్లు గట్టెనోయని యూహ వొడముచున్నది.

గురుత్వం విస్తారం క్షితిధరపతిః పార్వతి నిజా
న్నితమ్బాదాచ్ఛిద్య త్వయి హరణరూపేణ నిదధే,
అతస్తే విస్తీర్ణో గురు రయ మశేషాం వసుమతీం
నితమ్బప్రాగ్భారః స్థగయతి లఘుత్వం నయతి చ. 81

టీ. హేపార్వతి=ఓహిమవంతునికూఁతురా, క్షితిధరపతిః= నీతండ్రియగుహిమవంతుఁడు, గురుత్వం=భారమును,విస్తారం=వైశాల్యమును,నిజాత్=తనదగు, నితమ్బాత్ = చఱియనుండి, ఆచ్ఛిద్య=తీసి, త్వయి=నీయందు, హరణరూపేణ = అరణమను నాకృతిచే, నిదధే=ఉంచెను, అతః = ఇందు

వలన, అయం=ఈ, గురుః = గొప్పదైన, విస్తీర్ణః = వెడఁదయైన, నితమ్బప్రాగ్భారః-నితమ్బ= మొలవెనుకపట్టుయొక్క (పిఱుదులు), ప్రాగ్భారః= అతిశయము, అశేషాం=సర్వమగు, వసుమతీం=భూమిని, స్థగయతి=కప్పుచున్న, లఘుత్వమ్=చులకనను, నయతిచ=పొందించుచున్నది.

తా. పార్వతీ, నీతండ్రి హిమవంతుఁడు తనయందలిబరువును వెడఁదతనమును నీ కరణముగానిచ్చెను. కనుకనే బరువై గొప్పతగు నీనితంబము ఈ సమస్తభూమిని కప్పి తేలికగాఁ జేయుచున్నది.

అవ. తొడలను మోఁకాళ్లను ఒక్కమాతే వర్ణించుచున్నారు.—

కరీన్ద్రాణాం శుణ్డాన్ కనకకదలీకాణ్డపటలీ
ముభాభ్యామూరుభ్యాముభయమపి నిర్జిత్య భవతీ,
సువృత్తాభ్యాం పత్యుః ప్రణతికఠినాభ్యాం గిరిసుతే
విధిజ్ఞే జానుభ్యాం విబుధకరికుమ్భద్వయమసి. 82

టీ. విధిజ్ఞే = శాస్త్రార్థమునెఱింగిన, హేగిరిసుతే=ఓపార్వతీ, భవతీ= నీవు, కరీంద్రాణామ్=ఏనుఁగులయొక్క, శుండాన్=తుండములను, కనకకదలీకాణ్డపటలీం-కనకకదళీ = బంగారరఁటిచెట్లయొక్క, కాణ్డ= స్తంభములయొక్క, పటలీ= సమూహమును, ఉభాభ్యాం = రెండగు, ఊరుభ్యాం= తొడలచేత, ఉభయమపి=రెంటిని, నిర్జిత్య=ఓడించి, సువృత్తాభ్యాం=చక్కనై వట్రువలైన, పత్యుః=భర్తయొక్క, ప్రణతికఠినాభ్యామ్-ప్రణతి=మ్రొక్కుటచేత, కఠినాభ్యాం=గట్టిపడిన, జానుభ్యాం=మోఁకాళ్ళచేత, విబుధకరికుంభద్వయమపి-విబుధకరి=దిగ్గజములయొక్క,కుమ్భ=కుంభములయొక్క, ద్వయమపి=రెంటిని, నిర్జిత్య=జయించి, అసి=ఉంటివి.

తా. తల్లీ, నీవు నీవట్రువలైనచక్కనితొడలచే నొక్కమాఱే=ఏనుఁగుతుండములను అరఁటికంబములను జయించి విధిననుసరించి భర్తకు మ్రొక్కుటచే భూస్పర్శమున బిరుసువారినమోఁకాళ్లచేత ఏనుఁగుకుంభములనుగూడ

నోడించుచున్నావు. తొడలు గుండ్రములై యాదోఁక గలిగియున్నవి. మోఁ
కాళ్లు గొప్పవై కఠినములైనవి.

పరాజేతుం రుద్రం ద్విగుణశరగర్భౌ గిరిసుతే
నిషఙ్గౌ జఙ్ఘే తే విషమవిశిఖో బాఢమకృత,
యదగ్రే దృశ్యన్తే దశశరఫలాః పాదయుగలీ
నఖాగ్రచ్ఛద్మానస్సురమకుటశాణైకనికషాః 83

టీ. హేగిరిసుతే= ఓపార్వతీ, విషమవిశిఖః=బేసి (ఐదు) బాణములు గలమన్మథుఁడు. రుద్రం=ఈశ్వరుని, పరాజేతుం=గెలుచుటకొఱకు, తే= నీయొక్క, జఙ్ఘే=పిక్కలను, ద్విగుణశరగర్భౌ-ద్విగుణ=ఇబ్బడి (పది)యగు, శర=బాణములే, గర్భౌ=నడుమఁగల, నిషంగౌ=అమ్ములపొదులనుగా, అకృత=చేసెను. బాఢం=నిజము, యదగ్రే=ఏపిక్కలతుదను, పాదయుగళీనఖాగ్రచ్ఛద్మానః-పాదయుగళీ=చరణద్వంద్వమందలి, నఖ=గోళ్లయొక్క, అగ్ర= కొనలచే, ఛద్మానః=వ్యాజముగల, సురమకుటశాణైకనికషాః-సుర = దేవతల యొక్క, మకుట=రత్నకిరీటములనే, శాణ=ఆకురాళ్ళచేత, ఏకనికషాః=ముఖ్యముగాఁ బదునుపెట్టఁబడిన, దశ=పదియగు, శరఫలాః=భాణపుటలుగులు, దృశ్యన్తే=కనఁబడుచున్నవో?

తా. తల్లీ, మన్మథుఁడు శివునిజయించుటకొఱకు పదిబాణములు లోపలఁబెట్టి పిక్కలను పేరుతో అమ్ములపొదులనుజేసి యుంచికొనెను. కనుక నీ యీపిక్కలచివరలయందు కాలిగోళ్ళనేవ్యాజముతో ఎప్పుడు దేవకిరీటములచే వాడిచేయఁబడిన బాణపుటలుగులుపది యగపడుచున్నవి. జంఘలు వట్రువలై యమ్ములపొదులవలె నున్నవి. ఎప్పుడును ఇంద్రాదులు పాదములకడఁ బడి యుందురని తా.

శ్రుతీనాం మూర్ధానో దధతి తవ యౌ శేఖరతయా
మమాప్యేతౌ మాతశ్శిరసి దయయా ధేహి చరణౌ,
యయోః పాద్యం పాథః పశుపతిజటాజూటతటినీ.
యయోర్లాక్షాలక్ష్మీరరుణహరిచూడామణిరుచిః 84

టీ. హేజనని=ఓతల్లీ, తవ=నీయొక్క, యౌ=ఏ, చరణౌ=పాదములను, శ్రుతీనామ్=వేదములయొక్క, మూర్ధానః=శిరస్సులు(ఉపనిషత్తులు), శేఖరతయా=శిరోభూషణములుగా, దధతి=ధరించుచున్నవో, హేమాతః=ఓతల్లీ, ఏతౌ=ఈపాదములను, మమాపి=నాయొక్కయు, శిరసి=శిరమునందు, దయయా=కృపతోడ, ధేహి=ఉంచుము, యయోః=ఏపాదములయొక్క, పాద్యమ్=కాళ్లుగడుగుటకుఁదగిన, పాథః = ఉదకము, పశుపతిజటాజూటతటినీ-పశుపతి=శివునియొక్క, జటాజూట=కపర్దమందలి. తటినీ=నదియో, యయోః=ఏపాదములయొక్క, లాక్షాలక్ష్మీః-లాక్షా=లత్తుకయొక్క, లక్ష్మీః=శోభ, అరుణహరిచూడామణిరుచిః-అరుణ=ఎఱ్ఱనైన, హరి=విష్ణువుయొక్క, చూడామణి=తలమానికమగు కౌస్తుభముయొక్క, రుచిః=ఎఱుపో.

తా. తల్లీ, ఏపాదములకొఱకైన నీళ్లే శివునిశిరస్సుననుండునదియో, ఏపాదముల యెఱుపే విష్ణువుతలయందలి కౌస్తుభరత్నముయొక్కరంగో, ఉపనిషత్తులచే వర్ణింపఁబడినయా నీపాదములను నాతలయందుని చినన్నుబవిత్రుని చేయుము.

నమోవాకం బ్రూమో నయనరమణీయాయ పదయో
స్తవాస్మై ద్వన్ద్వాయ స్ఫుటరుచిరసాలక్తకవతే,
అసూయత్యత్యన్తం యదభిహననాయ స్పృహయతే
పశూనామీశానః ప్రమదవనకఙ్కేళితరవే. 85

టీ. హేభగవతి=ఓపార్వతీ, తవ=నీయొక్క, నయనరమణీయాయ=కనులకింపైన, స్ఫుటరుచిరసాలక్తకవతే-స్ఫుట=మెఱయుచున్న, రుచి=కాంతిగలదియు, రసాలక్తకవతే=తడిలత్తుకగల, అస్మై=ఈ, పదయోః=పాదములయొక్క, ద్వన్ద్వాయ=జంటకొఱకు, నమోవాకమ్=ప్రణామవాక్యమును, బ్రూమః=పలికెదము. పశూనామ్-ఈశానః=పశుపతియగుశివుఁడు, యదభిహననాయ=దేనితాఁకునకు, స్పృహయతే=కోరుచున్న, ప్రమదవనకఙ్కేళితరవే-ప్రమదవన=ఆటతోఁటయందలి, కఙ్కేళితరవే=అశోకవృక్షముకొఱకు,(ప్రణ

యశకలహమందు బ్రతిమాలఁబోయి తానుమాత్రమే అనుభవించి యితరదుర్లభమైన తాఁపు అచేతనమగు వృక్షమునకుఁ కలిగినందున) అత్యన్తం=మిగుల, అసూయతి=కోపపడుచున్నాఁడో.

తా. తల్లీ, తడిలత్తుకతోఁగూడి చక్కఁగాఁ బ్రకాశించుచు చూడసొబగైనయీనీ చరణద్వయమునకు మ్రొక్కెదము. దోహదముకొఱకు ఏ పాదములతాఁపును గోరుచున్న క్రీడోద్యానమందలి యశోకమును జూచి శివుఁడు కోపమొందుచున్నాఁడో.

మృషా కృత్వా గోత్రస్ఖలనమథ వైలక్ష్యనమితం
లలాటే భర్తారం చరణకమలే తాడయతి తే,
చిరాదన్తశ్శల్యం దహనకృతమున్మూలితవతా
తులాకోటిక్వాణైః కిలికిలితమీశానరిపుణా. 86

టీ. హేభగవతి=ఓదేవీ, మృషా=ఆకస్మికముగా, గోత్రస్ఖలనమ్=(పొరపడి) మాఱుపేరునఁబిలుచుటను, కృత్వా=చేసి, అథ=పిదప, వైలక్ష్యనమితం-వైలక్ష్య=వెల్లఁబాఱుటచే, నమితమ్=లొంగిన, భర్తారం=మగని(సదాశివుని), తే=నీయొక్క, చరణకమలే=అడుగుఁదామర, లలాటే=నుదుట, తాడయతి తన్నినదగుచుండఁగా (తనయెదుర తనశత్రువుకు నవమానముగలుగఁగా), చిరాత్=చాలకాలమునుండి, దహనకృతం-దహన=ఫాలాగ్నిచే, కృతం=చేయఁబడిన, అన్తశ్శల్యమ్=హృదయతాపమును, ఉన్మూలితవతా=మాపుకొనిన, ఈశానరిపుణా=ఈశ్వరునిశత్రువగుమన్మథుని చేత, తులాకోటిక్వాణైః-తులాకోటి=అందెలయొక్క, క్వాణైః=ధ్వనులచేత, కిలికిలితం=కిలకిల నవ్వఁబడెను.

తా. తల్లీ, ఏకాంతమందు నిన్ను సవతిపేరునఁబిలిచిన నీభర్తయగు శివుని నీవు కాలితో ఫాలమునఁ దన్నగాఁ జూచి, మన్మథుఁడు చాలకాలము నుండి ఫాలాగ్ని చేసినయవమానమును బాసి, కాలియందెలధ్వనుల చేత నవ్వుచున్నాఁడు.

హిమానీహన్తవ్యం హిమగిరినివాసైకచతురౌ
నిశాయాం నిద్రాణం నిశి చరమభాగే చ విశదౌ,
వరం లక్ష్మీపాత్రం శ్రియమతిసృజన్తౌ సమయినాం
సరోజం త్వత్పాదౌ జనని జయతశ్చిత్రమిహ కిమ్. 87

టీ. హే జనని=ఓయమ్మా, హిమగిరినివాసైకచతురౌ-హిమగిరి=మంచుకొండయందు, నివాస=ఉండుటయందు. ఏకచతురౌ=మిగుల నేర్పరులైన, నిశి=రాత్రియందును, చరమభాగే చ=రాత్రి చివరభాగమందును, విశదౌ=నిర్మలములైనవియు, సమయినాం=సమయాచారపరులకు, శ్రియం=సంపదను, అతిసృజన్తౌ=ఇచ్చుచున్న, త్వత్పాదౌ=నీచరణములు, హిమానీ హన్తవ్యమ్-హిమానీ=మంచుగడ్డచేత, హన్తవ్యం=నశింపఁజేయఁదగినదియు, నిశాయాం=రాత్రియందు, నిద్రాణం=ముకుళించుచున్న, వరం=కొంచెముగా, లక్ష్మీపాత్రం=లక్ష్మీకినివాసమైన, సరోజం=కమలమును, విజయతః=జయించుచున్నవి. ఇహ=దీనియందు, కిం చిత్రం=ఏమి వింత?

తా. పల్లీ,నీపాదములు మంచుకొండయం దుండ నేర్చినవై, రాత్రియందును ప్రకాశముగలవై, సమయాచారపరులకు తాము సంపదనిచ్చునవియై, మంచుదగిలిన మాడిపోవునదియు, రాత్రియందు ముకుళించునదియు, కొంచెముకాలము లక్ష్మికి నివాసమైనకమలమును జయించుచున్నవి. దీనిలో నేమిచిత్రము గలదు? ఏమియు లేదు.

పదం తే కీర్తీనాం ప్రపదమపదం దేవి విపదాం
కథం నీతం సద్భిః కఠినకమఠీకర్పరతులామ్,
కథం వా పాణిభ్యాముపయమనకాలే పురభిదా
యదాదాయ న్యస్తం దృషది దయమానేన మనసా. 88

టీ. హే దేవి=క్రీడించునిచ్ఛగలయో పార్వతీ, కీర్తీనాం=యశములకు, పదం=నెలవైనదియు, విపదాం=ముప్పులకు, అపదం=తావుగానిదియు [illegible], ప్రపదం=కాలిచివర, సద్భిః=యోగ్యులైనకవులచేత, [illegible]

తులాం-కఠిన=బిరుసైన, కమఠీ=తాఁబేలుయొక్క, కర్పర=వీఁపుబొచ్చెతోడ, తులాం=పోలికను, కథం=ఏలాగున, నీతం=పొందించఁబడినది, ఉపయమన కాలే=వివాహకాలమున, పురభిదా=ఈశ్వరుని చేత, యత్=ఏపాదము, దయమానేన=దయగల, మనసా=చిత్తముతో, ఉభాభ్యామ్=రెండగు, పాణిభ్యాం=చేతులతో, ఆదాయ=ఎత్తి, దృషది=సన్నెకంటియందు, కథంవా = ఎటులు, న్యస్తం=ఉంచఁబడినది.

తా. తల్లి, కీర్తికి నెలవై సంకటములకు బారఁదోలు కుసుమసుకుమారమగు నీపాదమును మహాకవులు క్రూరముగా తాఁబేటిబొచ్చెతో నెట్లుపోల్చిరో తెలియదు. వివాహకాలమందు శంకరుఁడు తాను దయగలవాఁడయ్యు రెండుచేతులతోఁబట్టి యెట్లుసన్నెకంటి (నూఱుడుఱాయి) ని నొక్కించెనో తెలియదు. ఈరెండును కఠినపుఁబనులే యని భావము.

నఖైర్నాకస్త్రీణాం కరకమలసఙ్కోచశశిభి
స్తరూణాం దివ్యానాం హసత ఇవ తే చణ్డి చరణౌ
ఫలాని స్వఃస్థేభ్యః కిసలయకరాగ్రేణ దధతాం
దరిద్రేభ్యో భద్రాం శ్రియమనిశమహ్నాయ దదతౌ. 89

టీ. హేచణ్డి=ఓపార్వతీ, దరిద్రేభ్యః=బీదలకొఱకు, భద్రాం=పుష్కలమైన, శ్రియం=లక్ష్మిని, అనిశం=ఎల్లపుడు, అహ్నాయ=శీఘ్రముగా, దదతౌ=ఇచ్చుచున్న, తే=నీయొక్క, చరణౌ=పాదములు, నాకస్త్రీణాం=దేవవనితలయొక్క, కరకమలసఙ్కోచశశిభిః-కర=హస్తములనే, కమల=తామరపూవులయొక్క, సఙ్కోచ=ముకుళింపఁజేయుటయందు, శశిభిః=చంద్రులైన (దేవిపాదదర్శనమైనతోడనే దేవాంగనలు అంజలి ఘటియింతురు), నఖైః=గోళ్లచేత, స్వఃస్థేభ్యః=స్వర్గమందున్న (సర్వసంపత్సమృద్ధిగల) దేవతలకొఱకు, ఫలాని=కోరినవస్తువులను, కిసలయకరాగ్రేణ-కిసలయ=చిగురుటాకులనే, కర=హస్తములయొక్క, అగ్రేణ=కొనలచేత, దదతాం=ఇచ్చుచున్న, దివ్యా

నామ్=స్వర్గమందున్న, తరూణాం=కల్పవృక్షములకు, హసత ఇవ=నవ్వుచున్నవో యనను న్నవి.

తా. తల్లీ, బీదలకు గొప్పసంపదలను కోరినవెంటనే మాటిమాటికి నిచ్చుచున్న నీపాదములుసంపన్నులగుదేవతలకుసంపదలనిచ్చు కల్పవృక్షములను దేవతాస్త్రీలహస్తము లనుకమలములను ముకుళింపఁజేయుచంద్రులైన నఖములచేత నవ్వుచున్నవో యనునట్లున్నవి.

దదానే దీనేభ్యః శ్రియమనిశమాశానుసదృశీ
మమన్దం సౌన్దర్యప్రకరమకరన్దం వికిరతి,
తవాస్మిన్ మన్దారస్తబకసుభగే యాతు చరణే
నిమజ్జన్మజ్జీవః కరణచరణైష్షట్చరణతామ్. 90

టీ. హే భగవతి=ఓదేవీ, దీనేభ్యః=దరిద్రులకొఱకు, ఆశానుసదృశీం=కోర్కెకనుగుణమైన, శ్రియం=సంపదను, అనిశం=ఎల్లప్పుడు, దదానే=ఇచ్చుచున్నదియు, అమన్దం=పూర్ణమైన, సౌన్దర్యప్రకరమకరన్దం-సౌన్దర్య=సొబగుయొక్క, ప్రకర=సమూహమనే, మకరన్దం=పూఁదేనెను, వికిరతి = చిలుకుచున్న, మన్దారస్తబకసుభగే=కల్పవృక్షపుఁబూగుత్తివలె నందమైన, తవ=నీయొక్క, అస్మిన్=ఈ, చరణే=పాదమందు, నిమజ్జన్ = మునిఁగిన, మజ్జీవః = నేననేజీవుఁడు, కరణచరణైః = (మనస్సుతోఁగూడిన త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణములను) నాఱింద్రియములచేత, షట్చరణతాం=(ఆఱుకాళ్లుగల) తుమ్మెదయగుటను, యాతు=పొందుఁగాక.

తా. తల్లీ, బీదల కెల్లపుడు మహదైశ్వర్యము నిచ్చుచున్నదియు, సౌందర్యమనుపూఁదేనె జిలుకునట్టిదియు, కల్పవృక్షముయొక్క పూఁగుత్తివలెనున్న నీపాదమందు ఆఱింద్రియములతోఁగూడిన నేను తుమ్మెద (షట్పదము) నగుదునుగాక.

పదన్యాసక్రీడాపరిచయ మివారబ్ధుమనసః
స్ఖలన్తస్తే ఖేలం భవనకలహంసా న జహతి,

అత స్తేషాం శిక్షాం సుభగమణిమఞ్జీరరణిత
చ్ఛలాదాచక్షాణం చరణకమలం చారుచరితే. 91

టీ. హే చారుచరితే=ఇంపైనకథగల యోయమ్మా, తే=నీయొక్క, భవనకలహంసాః- భవన=ఇంటియందలి, కలహంసాః = పెంపుడుహంసలు, పదన్యాసక్రీడాపరిచయం-పదన్యాస=చక్కగా అడుగు లిడుటయనే, క్రీడా=ఆటయందలి, పరిచయం=అభ్యాసమును, ఆరబ్ధుమనసఇవ = నేర్చుకొన మొదలిడఁగోరినవివలె, స్ఖలన్తః = (తప్పి) జాఱుచున్న నడకలుగలవై, ఖేలం=విలాసగమనమును, న జహతి=విడువవు. అతః=ఇందువలన, చరణకమలం=నీయడుగుఁదామర, సుభగమణిమఞ్జీరరణితచ్ఛలాత్-సుభగ = అందమైన, మణిమఞ్జీర=రతనపుటందెయొక్క, రణిత=మ్రోఁతలను, ఛలాత్ = వ్యాజమువలన, తేషాం = ఆహంసలకు, శిక్షాం = పాఠమును, ఆచక్షాణం= చెప్పుచున్నదో యనునున్నది.

తా. తల్లీ, నీ పెంపుడుహంసలు నీనడకతీరును నేర్చుకొనఁగోరి నడక తప్పిపోవుచున్నను విడువక నీకాలివెంటఁ దిరుగుచున్నవి. నీపాదమును అందెచప్పుడుచే వానికి శిక్షఁజెప్పుచున్నదో యననున్నది. దేవి పెంపుడు హంసలు వెంటఁదిరుగఁగా విలాసముతోఁ గ్రీడించుచుండును.

అవ. ఇట్లు కిరీటము మొదలు పాదములవఱకు వర్ణించి మరల స్వరూపమును బొగడుచున్నారు:—

గతాస్తే మఞ్చత్వం ద్రుహిణహరిరుద్రేశ్వరభృతః
శివస్స్వచ్ఛచ్ఛాయాకపటఘటితప్రచ్ఛదపటః,
త్వదీయానాం భాసాం ప్రతిఫలనరాగారుణతయా
శరీరీ శృఙ్గారో రస ఇవ దృశాం దోగ్ధి కుతుకమ్. 92

టీ. హే భగవతి=ఓపార్వతీ, ద్రుహిణహరిరుద్రేశ్వరభృతః-ద్రుహిణ =బ్రహ్మయొక్కయు, హరి=విష్ణువుయొక్కయు, రుద్ర=శివునియొక్కయు,

ఈశ్వరునియొక్కయు, భృతః=అధికారములనుపొందిన బ్రహ్మవిష్ణురుద్రేశ్వరులు, తే=నీకు. మంచత్వం=మంచమగుటను, గతాః=పొందిరి. (సన్నికృష్టసేవకులగు వారునలువురు నాలుగుకోళ్లై మంచమును మోయుచున్నారు.) శివః = శివతత్త్వాత్మకుడగు అధికారి, స్వచ్ఛచ్ఛాయాకపటఘటితప్రచ్ఛదపటః-స్వచ్ఛ=తెల్లనైన, ఛాయా = కాంతియనే, కపట = వ్యాజముచేత, ఘటిత=చేయఁబడిన, ప్రచ్ఛదపటః = కప్పుడుదుప్పటియై, త్వదీయానాం = నీసంబంధములైన, భాసాం=ఎఱ్ఱనికాంతులయొక్క, ప్రతిఫలనరాగారుణతయా- ప్రతిఫలన=ప్రతిబింబించుటచేతనైన, రాగ=రంగుచేత, అరుణతయా=ఎఱ్ఱనివాఁడగుటచేత, శరీరీ=తనువునుదాల్చిన, శృఙ్గారరసఇవ=శృంగారరసమువలె (శృంగారరస మెఱ్ఱనిదని కవిసమయము), కుతుకం = వేడుకను, దోగ్ధి=కలుగఁజేయుచున్నాఁడు.

తా. తల్లీ, బ్రహ్మవిష్ణురుద్రమహేశ్వరులు నలువురు నీమంచమునకు నాలుగుకోళ్లై నిన్ను సేవించుచున్నారు. శివుఁడు తెల్లనికాంతి యనుమిషతో నిన్నావరించి నీకుఁ గప్పుడుబట్టయై నీయెఱ్ఱనిమేనికాంతులచే తానును ఎఱ్ఱనై మూర్తీభవించిన శృంగారమువలె నున్నాఁడు.

అరాళా కేశేషు ప్రకృతిసరళా మందహసితే
శిరీషాభా చిత్తే దృషదుపలశోభా కుచతటే,
భృశం తన్వీ మధ్యే పృథురురసిజారోహవిషయే
జగత్త్రాతుం శమ్భోర్జయతి కరుణా కాచిదరుణా. 93

టీ. హేభగవతి=ఓదేవీ, కేశేషు = తలవెండ్రుకలయందు, అరాళా=వంకరయైనదియు, మన్దహసితే=చిఱునగవునందు, ప్రకృతిసరళా - ప్రకృతి=నైజముచేతనే, సరళా=సుకుమారమైనదియు, చిత్తే=మనస్సున, శిరీషాభా = దిరిసెనపూవువలె మృదువైనదియు, కుచతటే=స్తనప్రాంతమున, దృషదుపలశోభా=సన్నెకంటివంటిదియు, మధ్యే=నడుమునందు, భృశం = మిక్కిలి;

తన్వీ=కృశించినదియు, ఉరసిజారోహ విషయే=కుచదేశమునను, పిఱుందుల యందును, పృథుః=మిగులగొప్పదియు, అరుణా=ఎడతెల్ల ఎఱ్ఱనైన, కాచిత్=అనిర్వాచ్యరూపముగల, శమ్భోః=సదాశివునియొక్క, కరుణా = దయ (కరుణారూపశక్తి), జగత్=లోకమును, త్రాతుం=కాపాడుకొఱకై, విజయతే=అన్నిటికి మిన్నయై వెలయుచున్నవి.

తా. తల్లీ, కేశములయందు వంకరయై నవ్వునందు సుకుమారమై మనము మృదులమై స్తనప్రాంతమున కఠినమై నడుమున కృశించినదై, స్తనముల యందును పిఱుందులయందును మిగుల గొప్పదై యెఱ్ఱనైన శివునికరుణారూపమైన యొక యనిర్వాచ్యమహిమగలశక్తి వెలయుచున్నది.

కళఙ్కః కస్తూరీ రజనికరబిమ్బం జలమయం
కళాభిః కర్పూరై ర్మరకతకరణ్డం నిబిడితమ్,
అత స్త్వద్భోగేన ప్రతిదినమిదం రిక్తకుహరం
విధిర్భూయోభూయో నిబిడయతి నూనం తవ కృతే. 94

టీ. హేంభగవతి=ఓదేవీ, కళఙ్కః = చిహ్నము, కస్తూరీ = మృగమదము, రజనికరబిమ్బం=చంద్రబింబము, జలమయం = ఉదకస్వరూపమై, కళాభిః=కిరణములనే, కర్పూరైః=కప్పురములతోడ, నిబిడితం=నిండింపఁబడిన, మరకతకరణ్డం=మరకత (మొసలినోటినుండిపుట్టిన) మణులతోఁ జేయఁబడినపెట్టె, అతః=ఇందువలన, ప్రతిదినం=అనుదినము, త్వద్భోగేన=నీవు వాడుకొనుటచేత, రిక్తకుహరం-రిక్త=వట్టిపోయిన, కుహరం=అంతరము గలిగిన, ఇదం ఈపెట్టియును, విధిః=బ్రహ్మ, భూయోభూయః=మాటిమాటికి, తవకృతే=నీకొఱకయి, నిబిడయతి=పూరించుచుండును, నూనం=నిజము.

తా. తల్లీ, ఈయగపడునది కళంకముగాదు కస్తూరి. ఇది చంద్రుని బింబముగాదు ఉదకము, ఈతెల్లనివి కిరణములుగావు కర్పూరసమూహము చే నింపఁబడినపెట్టె. దీనియందలివస్తువులను నీవు దినదినము వాడుకొందువు గనుకనే బ్రహ్మ యెప్పుడును దీనిని మరల ఈ వస్తువులచే నింపుచుండును.

పురారాతేరన్తఃపురమసి తతస్త్వచ్చరణయో
స్సపర్యామర్యాదా తరళకరణానామసులభా,
తథా హ్యేతే నీతాశ్శతమఖముఖాస్సిద్ధిమతులాం
తవ ద్వారోపాన్తస్థితిభిరణిమాద్యాభిరమరాః. 95

టీ. హేభగవతి = ఓయంబా, త్వం=నీవు, పురారాతేః = శివునకు, అన్తఃపురం=అంతఃపురము (పట్టపుదేవివి), అసి=అయితివి. తతః = అందువలన, త్వచ్చరణయోః=నీపాదములయొక్క, సపర్యామర్యాదా=పూజావిధి, తరళకరణానామ్=చపలచిత్తులకు, అసులభా = సులభముగా దొరకునది కాదు, తథాహి=అదియట్లేగదా, ఏతే=ఈ, శతమఖముఖాః= ఇంద్రుడు లోనగు అమరాః=దేవతలు, తవ = నీయొక్క, ద్వారోపాన్తస్థితిభిః -ద్వార=వాకిలియొక్క, ఉపాంత=చెంతను, స్థితిభిః = ఉనికిగల, అణిమాద్యాభిః=అణిమాదిసిద్ధులచేతనే, అతులామ్=తులలేని, సిద్ధిమ్=మనోరథసిద్ధిని, నీతాః=పొందింపఁబడిరి.

తా. తల్లీ, నీవు శివునిపట్టపురాణివిగనుక నీపాదసేవ కొంచెముతో దొరకునదికాదు. అందువల్లనే యింద్రాదిదేవతలు నీవాకిట కావలియున్న యణిమాదిసిద్ధులచేతనే తృప్తినొందుచున్నారు. చంచలచిత్తులు గనుక సిద్ధులతోనే తృప్తినొంది శాశ్వతమగు పరమపదమును గోరరు.

కళత్రం వైధాత్రం కతికతి భజన్తే న కవయః
శ్రియో దేవ్యాః కోవా న భవతి పతిః కైరపి ధనైః,
మహాదేవం హిత్వా తవ సతి సతీనామచరమే
కుచాభ్యామాసఙ్గః కురవకతరోరప్యసులభః. 96

టీ. హేసతి=ఓపార్వతీ, వైధాత్రమ్=బ్రహ్మసంబంధమైన, కళత్రం=భార్యయగు సరస్వతిని, కతికతి = ఎందఱెందరు, కవయః = కవులు, నభజన్తే=సేవించరు (సేవింతురు), కోవా=ఏపురుషుఁడైనను, కైరపి = కొన్నియగు, ధనైః = ధనములచేత, శ్రియః దేవ్యాః=లక్ష్మీదేవికి, పతిః=అధిపతి,

నభవతి=కాఁడు (అగును). పతీనామ్=పతివ్రతలగుయువతులలో, అచరమే=మొదటిదానవగు ఓపార్వతీ, మహాదేవమ్=ఈశ్వరుని, హిత్వా=విడచి, తవ=నీయొక్క, కుచాభ్యాం=స్తనములచేతనైన, ఆసఙ్గః=సంపర్కము(కౌఁగిలింత), కురవకతరోరపి=అచేతనమగు గోరింటచెట్టునకును, అసులభః=సులభముకాదు. (స్త్రీలకుచములతోడికౌఁగిలింత గోరింటకు దోహదము).

తా. పార్వతీ, సరస్వతీప్రసాదముగల కవులందఱును సరస్వతీపతులే, కొంచెముధనముగలవాఁడెల్ల లక్ష్మీపతియే, ఓపతివ్రతాతిలకమా, నీకథమాత్ర మట్లుగాదు. నీకుచసంగ మొకయీశ్వరునకుఁదక్క దోహదమను పేర నచేతన మగుగోరింటకుఁగూడ దొరకుట యరిది.

గిరామాహుర్దేవీం ద్రుహిణగృహిణీమాగమవిదో
హరేః పత్నీం పద్మాం హరసహచరీమద్రితనయామ్,
తురీయా కాపి త్వం దురధిగమనిస్సీమమహిమా
మహామాయా విశ్వం భ్రమయసి పరబ్రహ్మమహిషి. 97

టీ. హేపరబ్రహ్మమహిషి=పరమాత్మయగుసదాశివునిరాణి యగుతల్లీ, ఆగమవిదః=వేదములఁదెలిసిన సర్వజ్ఞులు, త్వాం=నిన్ను, ద్రుహిణగృహిణీం=బ్రహ్మభార్యయగు, గిరాందేవీం=సరస్వతినిగా, ఆహుః=చెప్పుదురు. త్వామేవ=నిన్నే, హరేః=విష్ణువుయొక్క, పత్నీం=ప్రియురాలగు, పద్మాం=లక్ష్మినిగా, ఆహుః=చెప్పుదురు. త్వామేవ=నిన్నే, హరసహచరీం=రుద్రభార్యయగు, అద్రితనయాం=పార్వతినిగా, ఆహుః=చెప్పుదురు. త్వం=నీవు, తురీయా=ఈముగ్గురుగాక నాలవదానవై, కాపి=చెప్పవలవికానిదానవై, దురధిగమనిస్సీమమహిమా-దురధిగమ=పొందరాని, నిస్సీమ= (దేశకాలవస్తువుల) అవధిలేని, మహిమా=సామర్థ్యముగల, మహామాయా=గొప్పమాయ(మూలప్రకృతి)వై, విశ్వం=సర్వప్రపంచమును, భ్రమయసి=మోహింపఁజేయుచున్నదానవు. సాదాఖ్యాచంద్రకళయను పేరుగల శ్రీవిద్యయగునిన్నే పలువురు పలువిధముల నూహ సేయుదురు.

తా. ఆగమవిదులు నిన్నే సరస్వతి లక్ష్మి పార్వతి యనిచెప్పెదరు. తాము ప్పూరికంటె వేఱైన పరబ్రహ్మరూపుఁడగు సదాశివుని దేవివగు చంద్రకళయని వాడఁబడు శ్రీవిద్యయగు నీవు మహామాయవై ఊహింపనలవికాని దేశకాల వస్తువులచే పరిచ్ఛేదింపరాని మహిమగలదానవై వెలయుదువు. తెలిసినవారలు ఒకనిన్నే యిన్నిపేరులతో వాడుదురుగాని నీవెప్పుడును ఒక్కదానవే.

కదా కాలే మాతః కథయ కలితాలక్తకరసం
పిబేయం విద్యార్థీ తవ చరణనిర్ణేజనజలమ్,
ప్రకృత్యా మూకానామపిచ కవితాకారణతయా
కదా ధత్తే వాణీముఖకమలతాంబూలరసతామ్. 98

టీ. హేమాతః=ఓయమ్మా, విద్యార్థీ = బ్రహ్మజ్ఞానమునభిలషించు నేను, కలితాలక్తకరసం-కలిత=కలుపఁబడిన, అలక్తకరసం=లత్తుకద్రవముగల, తవ= నీయొక్క, చరణనిర్ణేజనజలం=కాళ్లుగడిగిన నీటిని, కదాకాలే=ఎప్పుడు, పిబేయం=త్రాగుదును. (తత్=అది,) ప్రకృత్యా=స్వభావముననే, మూకానామపి చ=పలుకుటకువినుటకుఁదెలియనివారికిఁగూడ, కవితాకారణతయా=కవనమున కు హేతువగుటచేత, వాణీముఖకమలతాంబూలరసతాం - వాణీ = సరస్వతి యొక్క, ముఖకమల=మోముదమ్మియందలి, తాంబూల=తమ్ములముయొక్క, రసతాం=సారస్యమును, కదా=ఎప్పుడు, ధత్తే=స్వీకరించునో.

తా. తల్లీ, బ్రహ్మజ్ఞానము గోరుచున్న నేను లత్తుకచే నెఱ్ఱనైననీపా దోదకమును ఎప్పుడు గ్రోలుదునో, కవనహేతువు గనుక అది సరస్వతీ దేవి యొక్క తాంబూలరసముయొక్క సొంపుగల దెప్పు డగునో.

అవ. మొదలిడిన స్తోత్రమును ముగించుచు షట్కమలభేద సిద్ధాంతమును జెప్పుచున్నారు:—

సరస్వత్యా లక్ష్మ్యా విధిహరిసపత్నో విహరతే
రతేః పాతివ్రత్యం శిథిలయతి రమ్యేణ వపుషా,

చిరం జీవన్నేవ క్షపితపశుపాశవ్యతికరః
పరానన్దాభిఖ్యం రసయతి రసం త్వద్భజనవాన్. 99

టీ. హేభగవతి=ఓపార్వతీ, త్వద్భజనవాన్=నీసేవగలవాఁడు,సరస్వత్యా=సరస్వతి(చదువు) చేతను,లక్ష్మ్యా=లక్ష్మీ(సంపద)చేతను, విధిహరిసపత్నః=బ్రహ్మకును విష్ణువునకును శత్రువుగా, విహరతే=క్రీడించును, (స్వాధీనము చేసికొనినలక్ష్మీసరస్వతులు గలవాఁడు గనుక వారిభర్తకు కోపము) రమ్యేణ=చూడసొగసైన, వపుషా=శరీరముతోడ,రతేః=రతీదేవియొక్క, పాతివ్రత్యం (మఱియొకపురుషునిబొందఁగూడదను) నియమమును, శిథిలయతి=నశింపఁజేయుచున్నాఁడు. చిరం=తడవుగా, జీవన్నేవ=బ్రదికియుండినవాఁడై, క్షపితపశుపాశవ్యతికరః- క్షపిత=విదళింపఁబడిన, పశుపాశ=జీవావిద్యలయొక్క, వ్యతికరః=సంబంధముగలవాఁడై (సదాశివస్వరూపము చేనున్నవాఁడై), పరానందాభిఖ్యం=బ్రహ్మానందమనఁబడు, రసం=సుఖమును, రసయతి=ఆస్వాదించుచున్నాఁడు. ఇట్లు సాదాఖ్యకళ నుపాసించువారికి ఐహికాముష్మికములు రెండును గలవని భావము.

తా. తల్లీ, ఇట్లు నిన్ను (సమయాఖ్యచంద్రకళ) నుపాసించినవాఁడు, లక్ష్మీసరస్వతులకుచోటై బ్రహ్మకు విష్ణువునకు విద్వేషి యగును. జీవావిద్యాసంబంధమును బాపికొని ఎప్పుడును బ్రదికియుండి, పరానందరసమును గ్రోలును.

ప్రదీపజ్వాలాభిర్దివసకరనీరాజనవిధి
స్సుధాసూతేశ్చన్ద్రోపలజలలవైరర్ఘ్యరచనా,
స్వకీయైరమ్భోభిస్సలిలనిధిసౌహిత్యకరణం
త్వదీయాభిర్వాగ్భిస్తవ జనని వాచాం స్తుతిరియమ్. 100

టీ. హేజనని = ఓయంబా, త్వదీయాభిః = నీసంబంధములైన, వాగ్భిః = వాక్కులచేత, తవ = నీయొక్క, వాచాం = వాక్కులయొక్క, ఇయం = ఈ, స్తుతిః = స్తోత్రము, ప్రదీపజ్వాలాభిః = దివిటీలవెలుతురు

చేత, దివసకరనీరాజనవిధిః - దివసకర = సూర్యునికి, నీరాజనవిధిః = ఆరతెత్తుట, సుధాసూతేః = (అమృతవర్షకిరణములుగల) చంద్రునకు, చన్ద్రోపలజలలవైః=చంద్రకాంతపుఱాలయందూరినయుదకములచేత, అర్ఘ్యరచనా= అర్ఘ్యమిచ్చుట, స్వకీయైః=తనవగు, అమ్భోభిః =ఉదకములచేత, సలిలనిధిసౌహిత్యకరణం=సముద్రుని తృప్తునిఁజేయుట.

తా. ఎల్లలోకములకు తల్లియగునోయంబా! నీవాక్కులచే నిన్ను బొగడుట కాగడితో సూర్యుని వెలిగింపఁజేయుటవంటిది. చంద్రకాంతపుఱాలలో నూరినసీళ్లతో చంద్రున కర్ఘ్యమెత్తుటవంటిది, తనయుదకములచేతనే సముద్రుని తృప్తిపఱచుటవంటిది. స్తోత్రము, స్తోత, స్తోత్రము చేయఁదగినది అన్నియు నీవేయని తాత్పర్యము.

సౌందర్యలహరి

స మా ప్త ము.

చెన్నపురి: 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము — 1929.

సంస్కృత గ్రంథములు.

పురాణములు.

		ప్రతి 1-కి రూ.	అ.
అధ్యాత్మరామాయణము, మూలము	...	1	0
అధ్యాత్మరామాయణము, ఆంధ్రటీకాతాత్పర్యసహితము		8	0
కార్తీకమాహాత్మ్యము, ఆంధ్రతాత్పర్యసహితము	...	0	12
కాశీమాహాత్మ్యము, తెనుఁగువచనము	...	0	8
గయామహాత్మ్యము, తెనుఁగువచనము	...	0	6
జగన్నాథమాహాత్మ్యము, తెనుఁగువచనము	...	0	2
ధనుర్మాసమాహాత్మ్యము, ఆంధ్రతాత్పర్యసహితము	...	0	2
బాలరామాయణము, సటీక	...	0	2
బాలరామాయణము, మూలము, పెద్దచ్చు	...	0	1
శ్రీమహాభారతము, గచ్ఛద్వ్యాఖ్యానసహితము, ఆదిపంచకము		8	0
డిటో యుద్ధసంచకము	...	8	0
డిటో శాంతిసప్తకము	...	8	0
శ్రీమద్భాగవతము, శ్రీధరీయవ్యాఖ్యానసహితము	...	10	0
పద్మపురాణాంతర్గతమాఘపురాణము, ఆంధ్రతాత్పర్యసహితము, చక్కనికూర్పు	...	2	0
ప్రతిపదాంధ్రటీకాతాత్పర్యవిశేషార్థసహిత శ్రీమద్రామాయణము, షట్కాండలు, 15 వాల్యములు	...	70	0
డిటో అరణ్యకాండము	...	10	0
డిటో కిష్కింధాకాండము	...	10	0
డిటో సుందరకాండము	అచ్చగుచున్నది.		
డిటో యుద్ధకాండము	...	20	0
శ్రీమద్రామాయణము, మూలము, సాధారణప్రతి	...	3	8
డిటో రెండువాల్యములు, దళసరికాగితములు	...	6	0
డిటో సుందరకాండము, చిన్నసైజు	...	1	0
డిటో ఉత్తరకాండము, మేలుప్రతి	...	1	4

	ప్రతి 1-కి రూ.	అ.
శ్రీమద్రామాయణము, వ్యాఖ్యానచతుష్టయవిశిష్టము 2 సంపుటములు, చిన్నసైజున చక్కగముద్రితము. ...	15	0
శ్రీమద్రామాయణము, ఉత్తరకాండసహా, ఆంధ్రతాత్పర్యసహితము, 7 వాల్యములు ...	17	0
,, బాలకాండము, ఆంధ్రతాత్పర్యసహితము	2	0
,, అయోధ్యాకాండము ,, ...	3	0
,, ఆరణ్యకాండము ,, ...	2	0
,, కిష్కింధాకాండము ,, ...	2	8
,, సుందరకాండము ,, ...	2	0
,, యుద్ధకాండము ,, ...	4	0
,, ఉత్తరకాండము ,, ...	2	8

వైదికగ్రంథములు.

అమావాస్యాతర్పణము ...	0	1
ఆపస్తంబగృహ్యసూత్రములు ...	0	3
ఆబ్దికమంత్రములు (యజుర్వేదము) ఘూలము ...	0	6
ఆంధ్రద్రావిడసంధ్యావందనము ...	0	2
ఋగ్వేదదేవతార్చన, బ్రహ్మయజ్ఞము, సస్వరము ...	0	2
ఋగ్వేదపూర్వప్రయోగాదర్శము, మేలుప్రతి ...	2	0
ఋగ్వేదవివాహప్రయోగము, సటీక ...	1	8
ఋగ్వేదఆశ్వలాయనసూత్రములు ...	0	8
ఋగ్వేదశ్రాద్ధప్రయోగము, ఆశ్వలాయనము, చిన్నసైజు...	0	4
ఋగ్వేదసంధ్యావందనము, సటీక, చిన్నసైజు ...	0	2
ఋగ్వేదసంధ్యావందనభాష్యమ్ ...	1	8
తిథిమంత్రములు, (ఆరాధ్యులది) ...	0	2
తైత్తిరీయస్మార్తబ్రాహ్మణనిత్యకర్మాష్టకము ...	2	8
,, కాలికోబైండు ...	3	0
దేవతార్చన, చిన్నసైజు ...	0	1
పంచసూక్తములు, సస్వరము ...	0	2
పంచోపనిషత్తులు, తై[illegible], సస్వరము ...	0	[illegible]

పంచోపనిషత్తులు, తైత్తిరీయము, బ్రహ్మమేధసహితము ... 0
పితృతర్పణము, చిన్నసైజు ... 0
బ్రహ్మయజ్ఞము, సస్వరము ... 0
మహాన్యాసము, చిన్నసైజు ... 0
మంత్రప్రశ్నములు, మూలము ... 0
,, సస్వరము ... 0
మంత్రపుష్పము, సటీక ... 0
తైత్తిరీయఆరణ్యకోపనిషత్తులు, పితృమేధము మంత్రపన్నములు సహా, సస్వరము ... 3
యజ్ఞోపవీతధారణవిధి ... 0
యజుర్వేదసంధ్యావందనము, మూలము, సస్వరము ... 0
,, పురుషసూక్తము, శ్రీసూక్తము, ఆంధ్రటీకా తాత్పర్యసహితము, చిన్నసైజు ... 0
యాజుషపూర్వప్రయోగచంద్రిక సస్వరము—అనేకవిషయములఁ జేర్చి యాంధ్రమహాజనసంప్రదాయానుసారముగఁ బరిష్కరించి ముద్రించియున్నాము. మేలుప్రతి ... 2
రుద్రము, నమకము, చమకము, సస్వరము చిన్నసైజు ... 0
శ్రీవైష్ణవాహ్నికము ... 0
శ్రీవైష్ణవశ్రాద్ధప్రయోగము ... 0
వ్రతచూడామణి, 360 వ్రతములు మంచికాగితములపై చక్కఁగ ముద్రితము ... 2
వ్రతరత్నాకరము, ప్రథమభాగము ... 0
వ్రతరత్నాకరము, ద్వితీయభాగము ... 1
వైశ్యసంధ్యావందనము ... 0
శాతాతపసంహితా ... 0
సూర్యనమస్కారము, చిన్నసైజు ... 0

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
292, ఎస్ప్లనేడ్, చెన్నపురి.